
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైకోర్టు అదనపు అడ్వకేట్ జనరల్‌గా తేరా రజినీకాంత్ రెడ్డి -ఉత్తర్వులు జారీ 2లో

మాజీలైన మంత్రులు, ఎమ్మెల్యేలకు గన్‌మన్ల తొలగింపు 7లో

epaper.vaartha.com WWW.VAARTHA.COM
నిజామాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA,ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-12-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 315 పేజీలు : 10+4 వెల : 6.50


# విద్యుత్ శాఖ ప్రక్షాళన


అలీ ముర్తుజా రిజ్వీ


సందీప్‌కుమార్ ఝూ


ముషారఫ్ అలీ ఫరూఖీ,


కర్నాటి వరుణ్‌రెడ్డి

## కీలక అధికారుల్లో మార్పులు
## ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండిగా రిజ్వీ

### ఇక విద్యుత్ వ్యవస్థ పనితీరుపై దృష్టి
### గత ప్రభుత్వ సబ్సిడీ బకాయిలే రూ.55 వేల కోట్లుగా గుర్తింపు
### శాఖ పనితీరుపై రేవంత్ సర్కార్ అసంతృప్తి

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థల పనితీరు పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్న రేవంతరెడ్డి సర్కార్ దాన్ని ప్రక్షాళన చేసేందుకు నడుంకట్టింది. ఈ శాఖలో వాస్తవాలను వెల్లడించకుండా చాలా కాలంగా దాచి పెడుతున్నారని బాధ్యతలు చేపట్టగానే సీఎం రేవంత్‌రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో భేటీ అయి పవర్ ప్రజెంటేషన్ కోరారు. విధి నిర్వహణలో కీలక అధికారుల వ్యవహారశైలిని తప్పుపట్టారు. అంతేకాకుండా శాఖ పనితీరు, బకాయిలు తదితర వాటిపై శ్వేతపత్రం విడుదలకు నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రధాన బాధ్యతలు నిర్వర్తించే కీలక అధికారుల బదిలీల నుండి ప్రక్షాళన ప్రారంభించింది. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖలో కీలకమైన ట్రాన్స్‌కో, జెన్కో సంస్థల సిఎండితో పాటు, ఇంధన శాఖ కార్యదర్శిగా సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వికి బాధ్యతలు అప్పగించింది. అలాగే ట్రాన్స్‌కో జెఎండిగా సందీప్‌కుమార్ ఝూ, ఎస్పీడీసీఎల్ సిఎండిగా ముషారఫ్ అలీ ఫరూఖీ, ఎన్పీడీసీఎల్ సిఎండిగా కర్నాటి వరుణ్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. కాగా తెలంగాణ విద్యుత్ బోర్డులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, లెక్కలన్నీ తప్పుడు తడకలుగా ఉన్నాయని కొత్త సర్కార్ నిర్ధారణకు వచ్చింది. పొంత లేని, గజిబిజి లెక్కలతో గత ప్రభుత్వ హయంలో వాస్తవాలను విద్యుత్ శాఖ అధికారులు కప్పిపుచ్చారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దాదాపు రూ.85 వేల ≫2

# సమాజ రుగ్మతలకు అసెంబ్లీతో చికిత్స


స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సిఎం రేవంత్

### గొప్ప వ్యక్తి తెలంగాణ స్పీకర్‌గా వచ్చారు..
### అట్టడుగు నుంచి ఉన్నత స్థానానికి చేరిన గడ్డం ప్రసాద్ కుమార్
### ఆయన ఏకగ్రీవంలో సహకరించిన బిఆర్ఎస్, ఎంఐఎం, సిపిఐ నేతలకు ధన్యవాదాలు
### ఈ మంచి సంప్రదాయం చిరకాలం కొనసాగాలి: సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** వికరాబాద్‌కు నైజాం కాలం నుంచి ఒక విశిష్టత ఉంది ఇక్కడి గుట్టపై ఏలాంటి రుగ్మతల నివారణకు చికిత్స చేసినా సత్ఫలితాలు వస్తాయి, అందుకే వికరాబాద్‌కు చెందినగ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను స్పీకర్‌గా ఎన్నుకున్నాం ఆయన ద్వారా సమాజంలోని రుగ్మతలకు శాసనసభలో పరిష్కారం చేసుకుందాం అని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం గడ్డం ప్రసాద్‌కుమార్ స్పీకర్‌గా ఎన్నికైన అనంతరం సహకరించిన పార్టీలకు ధన్యవాదాలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ 2008లో ఎంపిటిసి, ఎంపిపిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ఇప్పటికి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఒక పర్యాయం మంత్రిగా పనిచేసి వికరాబాద్ అభివృద్ధిలో గడ్డం ≫2


గురువారం హైదరాబాద్‌లో మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

# 'మహాలక్ష్మి' నిధులపై భట్టి తొలి సంతకం

### రాజీవ్ ఆరోగ్యశ్రీ నిధులపై రెండో సంతకం
### సమ్మక్క, సారలక్క జాతరకు రూ.75కోట్లు
### మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన భట్టి విక్రమార్క

**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ మంత్రిత్వశాఖల బాధ్యతలను తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రకటించిన మహాలక్ష్మి గ్యారెంటీ పథకానికి సంబంధించి మహిళలకు కల్పిస్తున్న ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణ సబ్సిడీ రూ.374 కోట్లను ≫2

# ఎంసిఆర్ హెచ్‌ఆర్‌డిలో సిఎం క్యాంపు కార్యాలయం

### పాత అసెంబ్లీ భవనంలోనే కౌన్సిల్ సమావేశాలు
### ప్రజా భవన్‌లో మరో మంత్రికి కూడా చోటు: మీడియాతో సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్14:** మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం(ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డి)లోని ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ అవసరాల కోసం వినియోగించుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజాభవన్‌లో ఉన్న ఆఫీసు కార్యాలయాన్ని కూడా వినియోగించుకుంటామన్నారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో ఉన్న ఖాళీ స్థలంలో సిఎం క్యాంపు ఆఫీసు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కొత్తఎలాంటి భవనాలు నిర్మించబోమని స్పష్టం చేశారు. అసెంబ్లీ భవనాలను సమర్థంగా ≫2

# రాజేంద్రనగర్‌లో కొత్త హైకోర్టు

### జనవరిలో నూతన భవనానికి శంకుస్థాపన

**హైదరాబాద్, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** గడచిన రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న హైకోర్టు నూతన భవన నిర్మాణం సమస్య కొలిక్కివచ్చింది. వచ్చే జనవరిలో రాజేంద్రనగర్‌లో విశాలమైన ప్రాంగణంలో నూతన హైకోర్టు భవనానికి శంకుస్థాపన జరగనుంది. 100 ఎకరాల్లో హైకోర్టు క్యాంపస్ ఏర్పాటుకు నిర్ణయం జరిగింది. గురువారం ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధేతో సిఎం ఎ రేవంత్ రెడ్డి భేటి అయ్యారు. ఈ సందర్భంగా హైకోర్టు భవనంతో పాటు జిల్లా కోర్టుల సముదాయాలు,స్థితిగతులు, వసతులు ఇతర సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రస్తుత హైకోర్టు శిథిలావస్థకు చేరుకున్నందున నూతన భవనం నిర్మాణం ఆవశ్యకతపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ప్రస్తుత ≫2

# నేడు సభలో గవర్నర్ ప్రసంగం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్14:** శుక్రవారం జరగబోయే గవర్నర్ తమిళిసై ప్రసంగానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గురువారం అసెంబ్లీలోని కమిటీహాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో కేబినెట్ సభ్యులు ఆమోదం తెలిపారు. శుక్రవారం ఉదయం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగం చేయనున్నారు. అయితే గవర్నర్ ప్రసంగంలో ఉండాల్సిన అంశాలపై కేబినెట్ భేటీలో చర్చించి నిర్ణయం తీసుకున్నారని సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలి ప్రసంగం కావడంతో ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వాలనే దానిపైనే ఈ చర్చ జరిగింది. ఈ చర్చ సుమారు గంటన్నర పాటు జరిగినట్లు తెలుస్తోంది. అయితే గవర్నర్ ప్రసంగంలో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం పరిస్థితి ఎలా ఉంది. అసలు ఎలాంటి పరిస్థితులు ఉన్నాయి అనేది ఉండనున్నట్లు తెలుస్తోంది. కాగా రానున్న రోజుల్లో తెలంగాణ ఉండబోతుందనే అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలు,కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఉన్నాయి. అయితే వీటిలో ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలు చేశారు. ఇవి కాగా మిగిలిన నాలుగు గ్యారంటీలను ఎలా అమలు చేయాలో మంత్రివర్గంలో చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశం అనంతరం శుక్రవారం గవర్నర్ చేసే ప్రసంగాన్ని మంత్రివర్గం తీర్మానం చేసింది. ఇంకా మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాలపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# పలువురు ఐఎఎస్‌ల బదిలీలు

### వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్
### హెచ్ఎండిఎ జాయింట్ కమిషనర్‌గా ఆమ్రపాలి


శైలజా రామయ్యర్


ఆమ్రపాలి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్14:** తెలంగాణ ప్రభుత్వం పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ట్రాన్స్‌కో,జెన్‌కో సహా వివిధ శాఖలకు పలువురు అధికారులను బదిలీ చేసింది. పలువురికి అదనపు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా కేంద్ర సర్వీసుల్లో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలిని రాష్ట్ర సర్వీసులకు తీసుకువచ్చారు. ఆమెకు అత్యంత కీలకమైన హెచ్ఎండిఏ కమీషనర్ పదవిని ప్రభుత్వం అప్పగించింది. మూసీ అభివృద్ధి సంస్థ ఇన్‌చార్జి ఎండీగానూ ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబద్ మెట్రో పొలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిసనర్‌గా ఆమ్రపాలి నియామకం ప్రస్తుతం ఆసక్తిగా మారింది. ఇప్పటి వరకు టూరిజం శాఖలో ముఖ్యకార్యదర్శిగా ఉన్న శైలజా రామయ్యర్ వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శిగా, కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి వరకు వైద్య ఆరోగ్య శాఖ, కమిషనర్‌గా ఉన్న సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ విద్యుత్ శాఖ కార్యదర్శిగా, ట్రాన్స్‌కో అండ్ జెన్‌కో చైర్మన్ ఎండీగా బదిలీ చేశారు. అలాగే ట్రాన్స్‌కో జాయింట్ ఎండీగా సందీప్‌కుమార్ ఝూ, డిప్యూటీ సిఎం భట్టీ విక్రమార్క ఓఎస్‌డీతో పాటు ఆర్థిక శాఖ జాయింట్ సెక్రటరీగా ఐఏఎస్ కృష్ణ భాస్కర్ నియమించారు. ఎస్పీడిసిఎల్ చైర్మన్ అండ్ ఎండీగా ముషారఫ్‌అలీ, టిఎస్ ఎన్పీడిఏసీఎల్ చైర్మన్ ఎండీగా వరుణ్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అగ్రికల్చర్ డైరెక్టర్‌గా బి. గోపిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



# భద్రతా వైఫల్యంపై దద్దరిల్లిన పార్లమెంటు

### 15 మంది సభ్యుల సస్పెన్షన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** సభా కార్యనరకమాలకు విఘాతం కలిగిస్తున్నారన్న అభియోగాలపై లోక్‌సభలో 14 మంది ప్రతిపక్ష ఎంపిలనున సస్పెండ్‌చేసారు. భద్రతాలోపాలు తలెత్తిన మరుసటిరోజే విపక్ష ఎంపిలు సస్పెన్షన్‌కు గురికావడం గమనార్హం. 15 మంది ఎంపిల్లో తొమ్మిది మందికాంగ్రెస్‌నుంచి ఇద్దరు సిపిఎం, ఒకరు సిపిఐ మరో ఇద్దరు డిఎంకె పార్టీకి చెందినవారు. కాంగ్రెస్ ఎంపిలు మాణికం ఠాగూర్, ఎండి జావేద్, వికె శ్రీకందన్, బెన్ని మెహనన్, డిఎంకె ఎంపిలు కణిమోజి, ఎస్ఆర్ పార్తీబన్, సిపిఎం ఎంపిలు పిఆర్ నటరాజన్, ఎస్ వెంకటేశన్, సిపిఐ ఎంపి కె సుబ్బరాయన్ వంటి వారు మొత్తంసస్పెండ్ అయినవారిలో ఉన్నారు. అంతకుముందు పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి ప్రహ్లాద్‌జోషి ఐదుగురు కాంగ్రెస్ ఎంపిలనుసస్పెండ్‌చేయాలన్న తీర్మానాన్ని ప్రతిపాదించారు. వారిలో టిఎన్‌పార్తిపన్, హిబి ఈడెన్, జోతిమణి, రమ్య హరిదాస్, దీన్ కురియకోస్‌లను సమావేశం ముగిసేంతవరకూ ససెనపండ్‌చేయాలని ప్రతిపాదించారు. బిమెహతాబ్ చైర్మన్‌స్థానంలో ఉన్నారు. తదనంతరం లోక్‌సభ గురువారం11గంటలకు వాయిదావేసారు. ముందురోజుజరిగిన భద్రతా వైఫల్యంపై పార్లమెంటుభయ సభల సమావేశాల్లో వాడివేడి విమర్శలు వెల్లువెత్తాయి. ≫2

### అలజడి వెనుక మాస్టర్‌మైండ్ అతడే
### నిందితులకు 7రోజుల పోలీస్ కస్టడి

5లో




# సమాజ రుగ్మతలకు అసెంబ్లీతో చికిత్స

≫ ప్రసాద్‌కుమార్ చెరగని ముద్ర వేశారని అన్నారు. కాంగ్రెస్ నాయకుడు జయపాల్‌రెడ్డి కేంద్రమంత్రిగా వున్నప్పుడు ప్రసాద్ ఆయన సహకారంతో వికారాబాద్‌ను శాటిలెట్‌టౌన్ షిప్‌గా అభివృద్ధి చేయడానికి 2,280 కోట్ల రూపాయలు మంజూరు చేయించుకున్నారని చరిత్రను గుర్తుచేశారు. మర్రిచెన్నారెడ్డి వంటి ప్రముఖులు వచ్చిన ప్రాంతం నుంచి ఆయన వచ్చారని ఆయన ఎప్పుడు ప్రజలతోనే వున్నారని అన్నారు. అప్పాజంక్షన్ నుంచి వయా మన్నెగూడెం వికారాబాద్ రోడ్ వెడల్పు కార్యక్రమం ఆయన వల్లేజరిగిందని



స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కెటిఆర్. చిత్రంలో సిఎం రేవంత్

రేవంత్ తెలిపారు. అత్యంత కింది స్థాయి నుంచి అనేక కష్టనష్టాలుఓర్చుకొని ఆయన ఎదిగినారు. ప్రసాద్‌కు చిన్నతనంలోనే తండ్రి చనిపోతే ఎనిమిది మంది సోదరిమణుల బాధ్యతను కూడా స్వీకరించి కుటుంబ గౌరవాన్ని నిలిపేందుకు కృషి చేసిన గొప్ప వ్యక్తి అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఉమ్మడికుటుంబం వలే సభనుకూడా నడిపించి ఆయన కుటుంబంకు ఏలాంటి గౌరవ్రపదమైన స్థానం ఆపాదించారో అదే రీతిలో తెలంగాణ శాసనసభకు గౌరవం తెస్తారని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తంచేశారు.స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ది, నాది సొంత జిల్లా వికారాబాద్ అని రేవంత్ సభకు తెలిపారు. అతి సమాన్య కుటుంబం నుంచి స్పీకర్ వచ్చారు.స్పీకర్ ఎన్నిక విషయంలో సానుకూలంగా సహకరించిన బిఆర్ఎస్, ఎంఐఎం, సిపిఐ నేతలకు ధన్యవాదాలు. సభ తొలి రోజే మంచి సాంప్రదాయానికి నాంది పలికిందని సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లోనూ ఇదే సాంప్రదాయం కొనసాగించాలని ఆయన కోరారు. సభలో చర్చ జరిగి సమస్యలు పరిష్కారం కావాలని కోరుకుంటున్నాను.సమాజంలోని రుగ్మతలకు గడ్డం ప్రసాద్ పరిష్కారంచూపుతారు అనిఆయన ఆశాభావం వక్తంచేశారు.సభలో సభ్యుల హక్కులు కాపాడుతారని నమ్మకం ఉంది.

**ప్రజాస్వామ్యస్ఫూర్తికి వన్నెతెచ్చిన స్పీకర్ ఏకగ్రీవ ఎన్నిక:డిప్యూటీ సిఎం భట్టి**

స్పీకర్‌గా ప్రసాద్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక ప్రజాసామ్యస్ఫూర్తికి వన్నె తెచ్చిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రజల సమస్యలు తీర్చేలా సలహాలు సూచనలు ఇస్తూ సజావుగా సభలో లోతైన చర్చ జరిపేందుకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. గడ్డం ప్రసాద్ మంత్రిగా చేనేత కార్మికుల రుణాలు మాఫీచేసివారి సమస్యల పరిష్కారంకు కృషిచేశారని ఆయన గుర్తుచేశారు. ఎస్సీ కమీషన్ సభ్యులుగా, చైర్మన్‌గా పనిచేసి వారి సమస్యలపరిష్కరించడంతో పాటు సంక్షేమపథకాల రూపకల్పనకు కూడా ఆయన కృషిచేశారని అన్నారు.స్థానిక సంస్థల నుంచి ప్రజాప్రతినిధిగా అంచలంచెలుగా ఎదిగిన ప్రసాద్‌కుమర్‌కు వెనుకబడినతరగతుల పేదలసమస్యల పట్ల పూర్తిగా అవగాహన వుండటంతో వాటిపై సమగ్ర చర్చకు అవకాశంఇస్తారని భట్టి అన్నారు. గడ్డం ప్రసాద్‌తో కలిసి అనేక పర్యాయాలు కలిసి పనిచేశానని అన్నారు. స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గర్విస్తున్నాను. ప్రతిపక్షాలు ఇందుకు సహకరించడం హర్షణీయం వారికి ధన్యవాదాలు అని అన్నారు.

**శాసనసభకు దశ-దిశ చూపాలి: మంత్రి శ్రీధర్‌బాబు**

తెలంగాణ శాసనసభ స్పీకర్ ప్రసాద్ విద్యార్థిదశ నుంచి కాంగ్రెస్ అనుబంధ సంఘం ఎన్ఎస్‌యుఐతో పనిచేస్తూ యూత్‌కాంగ్రెస్, కాంగ్రెస్ నాయకుడిగా ఎంపిటిసి, ఎంపిపి నుంచి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా మంత్రిగా అంచెలంచెలుగా ఎదిగారని అసెంబ్లీకి ఇప్పుడు దశదిశ చూపాల్సి న బాధ్యత చేపడుతున్నారని తెలంగాణ శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు.

అణగారిన ప్రజలు చేతి వృత్తులపై ఆయనకు అపారమైన గౌరవం వుందని ఆయన చేనేత మంత్రిగా వున్నప్పుడు విమానాశ్రయాలలో, రైల్వేస్టేషన్,బస్టాండ్ వంటి ప్రాంతాల్లో చేనేత ఉత్పత్తుల ప్రోత్సాహంకు స్టాల్స్ ఏర్పాటు చేశారని తెలిపారు. మంత్రి దామోదరరాజనర్సింహ నాయకత్వంలో రూపొందించిన ఎస్సీసబ్‌ప్లాన్ లో గడ్డం ప్రసాద్‌కుమార్ కీలక పాత్రనుపోషించారని శ్రీధర్‌బాబు చెప్పారు.

బిఆర్ఎస్, ఎంఐఎం, బిజెపి మేం కోరగానే పోటీకి ఎవరిని నిలుపలేదని ఇది చాలా మంచి సాంప్రదాయం అని శాసనసభ వ్యవహారాల మంత్రి కొనియాడారు. స్పీకర్ కూడా శాసనసభ సభ్యుల హక్కులను పరిరక్షించాలని అన్నారు. స్పీకర్ పదవి అంటే నాకు ఎంతో మమకారం అని మా తండ్రిగారు శ్రీపాదరావు కూడా ఇదే శాసనసభలో అక్కడే కూర్చొని దాని ఔన్నత్యాన్ని పెంచారని శ్రీధర్‌బాబు గుర్తుచేసుకున్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించి రాబోయే తరాలకు ఆదర్శనీయంగా మూడో శాసనసభ వుండాలని ఆయన ఆశాభావంవ్యక్తం చేశారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ జీవితం స్ఫూర్తిదాయకం: మాజీ మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, డిసెంబర్14,ప్రభాతవార్త:** ఎంపిటిసి నుంచి అసెంబ్లీ స్పీకర్‌గా అంచెలంచెలుగా ఎదిగిన గడ్డం ప్రసాద్ కుమార్ రాజకీయ ప్రస్థానం అందరికి స్ఫూర్తిదాయకం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేశారని ఆయన గుర్తుచేసుకున్నారు. 2012నుంచి14 వరకు చేనేత జౌళిశాఖ మంత్రిగా ఉన్న సమయంలో సిరిసిల్లకు వచ్చి అక్కడి కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేశారని తెలిపారు.మాజీ స్పీకర్ మధుసూధనచారీ, పోచారం శ్రీనివాసరెడద్ది, నెలకొల్పిన సాంప్రదాయాలను కాపాడినవిలువలు ఆయన పరిరక్షణ చేయాలని సూచించారు. స్పీకర్ ఎంపికకు మద్దతు ఇవ్వాలని శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు అడగగానే సంపూర్ణ మద్దతు ఇవ్వడానికి బిఆర్ఎస్ అధ్యక్షులు కెసిఆర్ నిర్ణయించారని చెప్పారు. సామాన్య ప్రజల సమస్యలు చర్చకు వచ్చేలా చేయాలని కెటిఆర్ కోరారు. స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించే మీకు శుభాకాంక్షలు ప్రతి శాసనసభ్యుడి గొంతు వినిపించే అవకాశం కల్పించాలని కోరారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:14/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 127243
2nd Prize Rs.7000/- 06056
3rd Prize Rs.3500/-
10019 42792 64191 64626 65173
71661 82624 87419 89709 99723
4th Prize Rs.200/-
0238 0639 0689 2744 3124 4068 7573
7726 8659 9502
5th Prize Rs.100/-
2427 2500 3554 4746 4899 7807 8471
8510 8749 9773
6th Prize Rs.50/-
0060 1523 3659 4689 5958 7666 9360
0102 1726 3757 4714 5968 7832 9453
0223 2078 3867 4822 6049 7942 9488
0330 2105 3926 4852 6278 7979 9614
0428 2196 4082 4859 6467 8038 9759
0569 2337 4100 4891 6497 8419 9844
0790 2477 4194 4897 6574 8525 9852
0945 2669 4289 5104 6592 8567 9867
0998 2711 4334 5294 6987 8661 9923
1251 3023 4345 5476 7020 8903 9927
1281 3249 4346 5480 7112 9017
1283 3282 4363 5709 7499 9027
1290 3301 4379 5736 7535 9034
1338 3326 4486 5823 7542 9035
1366 3578 4629 5941 7652 9139

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 331826
2nd Prize Rs.7000/- 91752
3rd Prize Rs.3500/-
03151 12149 28309 30119 61114
65380 77429 80952 83183 87267
4th Prize Rs.200/-
2744 3574 4120 6042 6989 7395 8056
8100 8581 8780
5th Prize Rs.100/-
0716 1818 3253 3643 3676 4522 4808
7705 8318 9446
6th Prize Rs.50/-
0162 1486 2965 3991 4974 6159 8062
0205 1498 3083 4104 5189 6405 8334
0279 1507 3186 4206 5206 6451 8475
0377 1647 3281 4210 5230 6509 8770
0451 1796 3401 4322 5344 6663 8917
0548 1821 3454 4373 5440 6689 8929
0647 1917 3478 4419 5601 6752 9217
0678 1958 3484 4455 5669 6806 9395
0729 1960 3635 4502 5774 6924 9518
0922 2093 3660 4584 5824 7565 9569
1054 2255 3670 4620 5852 7569
1232 2472 3681 4732 5894 7719
1316 2776 3691 4760 6065 7799
1336 2792 3710 4805 6118 8010
1445 2933 3869 4964 6153 8041

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:14/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 984699
2nd Prize Rs.7000/- 24362
3rd Prize Rs.3500/-
05637 09589 26563 27670 29193
35052 52910 87636 94043 94580
4th Prize Rs.200/-
0857 2108 2222 4912 5695 6341 6746
8270 9108 9812
5th Prize Rs.100/-
1383 3202 5507 6753 6866 7235 8425
8695 9090 9438
6th Prize Rs.50/-
0074 1200 3193 4607 6057 7635 9234
0087 1791 3308 4665 6155 7755 9325
0160 2118 3403 4746 6226 7838 9386
0232 2148 3429 4793 6435 8101 9444
0281 2197 3634 4830 6452 8323 9468
0349 2247 3699 4902 6509 8357 9590
0398 2282 3715 4993 6636 8464 9593
0446 2412 3724 5344 6776 8556 9848
0470 2643 3838 5423 6794 8918 9852
0480 2653 3842 5468 6795 8956 9865
0573 2725 3936 5596 6816 8960
0632 2749 3950 5611 6871 9060
0726 2831 3973 5734 6963 9077
0807 2986 4204 5800 7096 9115
0956 3056 4463 5803 7455 9206

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 265994
2nd Prize Rs.7000/- 76307
3rd Prize Rs.3500/-
07318 11025 18456 48877 51193
52357 57277 59614 80091 89283
4th Prize Rs.200/-
1078 1439 1737 4279 4918 7198 8138
8731 9297 9534
5th Prize Rs.100/-
0390 0888 1496 2355 3457 5475 5529
6762 7288 9386
6th Prize Rs.50/-
0053 1977 2907 4380 6330 7193 8737
0068 2027 2967 4456 6385 7307 8933
0188 2159 3000 4771 6449 7696 8993
0272 2309 3108 5196 6484 7740 9142
0411 2406 3260 5326 6509 7742 9150
0461 2439 3270 5344 6523 7915 9235
0515 2456 3367 5381 6525 7982 9441
0776 2457 3417 5445 6530 8038 9606
0872 2538 3456 5669 6606 8074 9624
1269 2582 3466 5784 6647 8298 9931
1449 2586 3894 5801 6674 8388
1481 2689 3895 5805 6864 8443
1550 2773 3980 5887 6881 8497
1564 2858 4097 6210 6933 8554
1644 2886 4300 6266 7106 8639

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:14/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 457153
2nd Prize Rs.7000/- 70614
3rd Prize Rs.3500/-
03296 08347 12556 15374 24229
49357 59648 72012 72565 87560
4th Prize Rs.200/-
0174 1502 2002 6731 7484 7547 8127
8167 8376 8436
5th Prize Rs.100/-
1006 1521 2479 3506 3827 5080 6866
7241 8905 9436
6th Prize Rs.50/-
0065 1471 3349 4731 6061 6996 8205
0472 1725 3361 4849 6178 7154 8248
0514 1867 3461 5141 6260 7215 8396
0516 1868 3645 5280 6388 7229 8697
0538 1903 3695 5311 6403 7288 8931
0720 2016 3748 5385 6457 7493 9220
0730 2216 3857 5413 6497 7518 9540
0737 2297 3885 5418 6567 7556 9686
0794 2428 4048 5448 6772 7604 9872
1056 2516 4283 5516 6841 7610 9896
1061 2520 4284 5767 6863 7704
1093 2711 4428 5869 6900 7865
1209 2835 4461 5877 6906 7891
1384 3099 4515 5949 6977 8122
1455 3178 4617 6050 6987 8136

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 742159
2nd Prize Rs.7000/- 24339
3rd Prize Rs.3500/-
07718 18993 30550 36480 65121
69750 73555 81503 81946 83323
4th Prize Rs.200/-
0136 0196 0336 3031 3976 4710 5166
6653 7406 9577
5th Prize Rs.100/-
1220 1487 1726 3883 4366 5306 5730
8342 8345 9643
6th Prize Rs.50/-
0132 1214 2079 3734 5458 6700 7861
0195 1306 2094 3933 5556 6738 7890
0450 1314 2368 3954 5691 6814 8721
0496 1357 2665 4075 5708 6821 9040
0521 1362 2737 4440 5813 6907 9068
0737 1394 2798 4492 5859 7017 9106
0803 1545 3265 4579 5940 7141 9167
0871 1573 3283 4756 6083 7186 9751
0910 1737 3298 4935 6119 7211 9888
1001 1744 3386 4940 6244 7401 9990
1019 1803 3458 5032 6361 7574
1036 1843 3522 5138 6455 7583
1118 1917 3721 5197 6510 7592
1173 1980 3729 5259 6599 7722
1177 2060 3733 5419 6609 7788

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:14/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 598225
2nd Prize Rs.7000/- 15646
3rd Prize Rs.3500/-
42850 58124 64568 71901 72855
77237 86475 94669 95153 97137
4th Prize Rs.200/-
1024 1118 1217 2006 2780 3325 4816
8932 9146 9440
5th Prize Rs.100/-
1207 1505 2831 4445 6005 6829 7175
8876 9064 9358
6th Prize Rs.50/-
0068 1447 3783 4486 6494 8056 8809
0091 1611 3870 4626 6516 8154 8867
0232 1976 3906 4766 6522 8197 8905
0317 2044 4018 5189 6689 8210 9025
0499 2252 4107 5204 6714 8277 9057
0567 2294 4185 5299 7034 8297 9560
0595 2306 4199 5316 7166 8345 9661
0634 2433 4202 5577 7363 8366 9664
0636 2551 4204 5780 7425 8380 9695
0752 2673 4256 5806 7511 8415 9777
0788 2786 4260 5807 7656 8428
0953 2832 4284 6015 7674 8479
0981 2973 4293 6049 7857 8513
1021 3006 4369 6339 7950 8567
1360 3489 4475 6351 8014 8600

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 697249
2nd Prize Rs.7000/- 78933
3rd Prize Rs.3500/-
05145 15663 24591 31324 35374
41596 45495 57500 67435 70866
4th Prize Rs.200/-
0074 0311 2966 3559 5815 6055 7031
9063 9307 9546
5th Prize Rs.100/-
0055 0681 2462 2508 4411 4592 6434
6883 7531 9599
6th Prize Rs.50/-
0047 2034 3399 5549 6495 7684 9031
0177 2229 3627 5689 6553 7718 9112
0253 2251 3749 5834 6608 7750 9118
0440 2356 3917 5862 6681 7973 9211
0446 2397 4347 5893 6702 8036 9268
0549 2464 4511 5902 6759 8056 9373
0619 2605 4532 5965 6806 8115 9382
0668 2819 4677 5995 6916 8139 9486
0744 2938 4682 6025 7180 8361 9758
0782 2973 4736 6029 7324 8507 9848
0895 3058 4753 6073 7399 8526
1021 3177 4897 6229 7408 8670
1516 3185 4981 6257 7409 8703
1771 3325 5005 6259 7535 8720
1810 3389 5167 6261 7538 8789

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:14/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 877865
2nd Prize Rs.7000/- 74204
3rd Prize Rs.3500/-
12573 16194 16293 22499 33648
41083 49500 76287 79169 85300
4th Prize Rs.200/-
0031 1118 2560 4415 4637 6037 6229
8418 9227 9535
5th Prize Rs.100/-
0629 1296 1710 2052 3001 3393 6418
7923 8345 9705
6th Prize Rs.50/-
0149 1201 3241 4708 6144 7971 9101
0203 1275 3281 4741 6250 8000 9153
0232 1315 3395 4844 6347 8216 9283
0273 1527 3437 4860 6365 8248 9446
0571 1671 3456 4938 6429 8377 9738
0621 1780 3630 5171 6568 8408 9741
0645 1921 3928 5254 6600 8415 9759
0683 2070 4028 5257 6818 8416 9800
0737 2158 4106 5350 6994 8434 9908
0746 2521 4107 5545 7047 8469 9942
0769 2608 4217 5568 7059 8596
0811 2675 4337 5615 7188 8841
0817 2688 4376 5678 7257 8856
0925 2791 4581 5681 7760 8885
1062 2940 4674 5875 7900 9085

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 168987
2nd Prize Rs.7000/- 53953
3rd Prize Rs.3500/-
04228 15157 15181 39484 42062
55565 62293 78568 82284 83883
4th Prize Rs.200/-
1568 2808 4615 4851 5152 5596 6605
7759 9637 9839
5th Prize Rs.100/-
0209 1609 2014 2822 2897 3965 4411
4662 9231 9802
6th Prize Rs.50/-
0269 1306 2433 4853 5842 7403 9146
0310 1335 2626 4855 6206 7544 9311
0448 1407 2640 4879 6225 7570 9321
0527 1427 2641 4886 6237 7589 9403
0533 1449 2645 4935 6238 7855 9523
0644 1629 2874 4946 6276 7858 9636
0673 1828 3209 5135 6277 8177 9831
0692 1833 3324 5246 6284 8243 9845
0702 1872 3465 5459 6485 8500 9889
0795 1934 3565 5481 6628 8509 9902
0833 1936 4011 5486 6640 8589
0912 2023 4209 5617 6847 8771
1071 2041 4500 5690 6931 8839
1153 2135 4704 5818 6933 8952
1180 2187 4720 5827 7357 8960

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:14/12/23

SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 843146
2nd Prize Rs.7000/- 65491
3rd Prize Rs.3500/-
19489 21533 32207 32832 43979
54810 76231 76634 87109 98492
4th Prize Rs.200/-
1398 2402 2904 5209 6101 6144 6845
7797 8432 9316
5th Prize Rs.100/-
0364 0955 1219 1222 1441 3344 3739
4407 4532 9262
6th Prize Rs.50/-
0054 1664 3296 4421 6216 7432 8876
0305 1699 3330 4551 6358 7462 8972
0625 1821 3480 5109 6476 7657 9023
0719 1870 3490 5156 6532 7699 9034
1088 1894 3540 5241 6576 7789 9261
1142 2016 3541 5354 6635 7968 9280
1148 2203 3555 5413 6660 8251 9556
1199 2209 3673 5439 6707 8252 9618
1293 2291 3680 5476 6715 8309 9715
1302 2371 3706 5485 6852 8610 9985
1445 2507 3727 5680 6932 8632
1527 2642 3865 6045 7325 8694
1554 3096 4128 6048 7334 8747
1585 3104 4198 6139 7338 8754
1614 3285 4368 6171 7423 8799

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 929932
2nd Prize Rs.7000/- 75609
3rd Prize Rs.3500/-
18433 29393 31529 42477 53233
64722 75921 86303 86757 97621
4th Prize Rs.200/-
2092 2559 2819 3052 4625 4975 6276
6752 8931 9546
5th Prize Rs.100/-
0435 0790 1213 1749 2577 3975 4996
7361 7493 8350
6th Prize Rs.50/-
0292 1589 3418 5243 6799 7997 9164
0586 1824 3478 5345 6933 8040 9176
0761 2058 3678 5482 7023 8079 9303
0786 2164 3703 5772 7210 8170 9569
0906 2415 3788 5784 7391 8212 9618
0967 2535 3987 5850 7420 8332 9640
1114 2643 4005 5858 7438 8376 9783
1162 2699 4009 6108 7618 8387 9868
1176 2848 4177 6251 7728 8389 9908
1214 2862 4197 6330 7746 8452 9926
1409 2900 4237 6332 7747 8588
1507 2947 4252 6501 7790 8602
1539 3054 4608 6601 7794 8932
1546 3105 5049 6685 7804 8982
1569 3412 5171 6784 7979 9040

## 'మహాలక్ష్మి' నిధులపై భట్టి తొలి సంతకం

≫ ఆర్‌టిసికి విడుదల చేస్తూ తొలి సంతకం చేశారు. గురువారం సచివాలయంలోని రెండవ అంతస్తులో ఆర్థిక శాఖ కార్యాలయంలో భట్టి విక్రమార్క ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖ బాధ్యతలను స్వీకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే అసెంబ్లీ ప్రాంగణంలో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. అదేవిధంగా ప్రతి పేద కుటుంబం కార్పోరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు పొందేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని పది లక్షకు పెంచారు. అయితే ఈరెండింటిక సంబంధించి మహాలక్ష్మికి సంబందించి రూ.374కోట్లు, వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి రూ.298కోట్లు విడుదలకు సంబంధించి రెండో సంతకం చేశారు. అదేవిధంగా విద్యుత్ శాఖ వివిధ వర్గాలకు అందిస్తున్న సబ్సిడీలకు రూ.996కోట్లు విడుదల చేస్తూ సంతకం చేశారు. ఆసియాఖండంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సమ్మక్క, సారలమ్మ జాతర నిర్వహణ ఏర్పాటుగానూ రూపాయలకు రూ.75కోట్లకు మంజూరు చేస్తూ మరో సంతకం చేశారు. భట్టి విక్రమార్క చేసిన తొలి సంతకాల వల్ల మహాలక్ష్మి పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, విద్యుత్ సబ్సిడీలు లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

రాష్ట్ర సచివాలయానికి కుటుంబ సభ్యులతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చేరుకున్నారు. ఉదయం 8.21గంటలకు తన చాంబర్‌లో వేద పండితుల మంత్రోచ్ఛనాలు, ఆశీర్వచనాలు, ప్రత్యేక పూజల నిర్వహించిన అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, విద్యుత్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునిల్ వర్మ, ఆర్థిక శాఖ కార్యదర్శులు శ్రీదేవి, కృష్ణ భాస్కర్, హరితలు ఉన్నారు. ఎమ్మెల్యేలు రాందాస్‌నాయక్, అద్దూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్, సంజీవరెడ్డి, ఐలయ్య, డా.రాగమయి, మల్‌రెడ్డి రంగారెడ్డి, నాగరాజు, మాజీ మంత్రి షబ్బీర్ అలీలు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు మల్లు నందిని, కుమారులు సూర్యవిక్రమాదిత్య, సహేంద్ర విక్రమాదిత్యలు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ప్రక్షాళన

≫ కోట్ల అప్పులు ఉన్నా దాన్ని బయటకు రానీయకుండా దాచిపెట్టారని సీఎం దృష్టికి వచ్చింది. ఇంత పెద్ద మొత్తంలో అప్పులు ఎందుకు చేయాల్సి వచ్చిందని, తెచ్చిన నిధులను వేటికి వినియోగించారనేదానిపై సమగ్ర వివరాలను సమర్పించాల్సిందిగా రేవంత్‌రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో గృహ, పారిశ్రామిక తదితర అవసరాలకు వినియోగించే కరెంట్‌కు పది రెట్లు చార్జీలు పెంచారు. ఈ సొమ్ము అంతా ఎక్కడికిపోయింది, డిస్కంలకు చెల్లించకుండా వేల కోట్ల రూపాయల అప్పులు చూపడం వెనుక ఆంతర్యం ఏమిటనేదానిపైనే ప్రధానంగా కొత్త ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. అదేవిధంగా ప్రభుత్వ శాఖల నుండి రావాల్సిన బకాయిల విషయంలో కూడా అధికారులు పట్టించుకోలేదనే భావన కొత్త ప్రభుత్వంలో ఉంది. విద్యుత్ శాఖకు వివిధ విభాగాల నుండి రూ.28,861 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. 2014 జూన్ నుండి ఈ ఏడాది అక్టోబరు వరకూ రావాల్సిన బకాయిల్లో అత్యధికంగా కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి రూ.14,172 కోట్లు రావాల్సి ఉంది. అలాగే మిషన్ భగీరథ రూ.3,559 కోట్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ రూ.3,932 కోట్లు, పంచాయితీరాజ్ రూ.3,993 కోట్లు, మున్సిపల్ రూ.1,183 కోట్లు బకాయిలు ఉన్నాయి. కాగా విద్యుత్ చార్జీలను పెంచుతుండగా, మరోపక్క అదనపు చార్జీలు, సెస్, లోడ్‌కు సంబంధించి అదనపు సొమ్ము వసూళ్ల పేరుతో కోట్ల రూపాయల రెవెన్యూ వస్తున్నా డిస్కంలు నష్టాల ఊబిలో కూరుకుపోవడంపై అనుమానాలు ఉన్నాయి. 2023-24లో కరెంట్ బిల్లుల ద్వారా రూ.43,221 కోట్ల ఆదాయం వస్తుందని, అయితే రూ.54,060 కోట్ల ఆదాయం అవసరమవుతుందని అంచనా వేశాయి. ఇక ఖర్చుకు సంబంధించి డిస్కంలకు రూ.43,525 కోట్లు అవుతుందని లెక్కకట్టాయి. మొత్తంగా రెండు పంపిణీ సంస్థలు రూ.10,535 కోట్ల లోటులో ఉంటాయని తేల్చాయి. కాగా సబ్సిడీ కింద రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.10,535 కోట్లు వస్తాయని అంచనా. ఈ విధంగా 2014 నాటికి డిస్కంలకు ప్రభుత్వం నుండి రూ.1,200 కోట్లు రావాల్సి ఉండగా, ఇప్పుడవి 55 వేల కోట్లకు పైగా పేరుకుపోయాయి. అయితే ఒక్క ఏడాదికి బకాయిలు చూపిస్తున్నా, మొత్తంగా పాత బకాయిలు ఎంత అనే వివరాలను మాత్రం పేర్కొనకపోవడంతో కొత్త ప్రభుత్వానికి మరింత అనుమానాలు ఏర్పడ్డాయి. ఇక వ్యవసాయ ఉచిత విద్యుత్ నిమిత్తం ఏటా రూ.12 వేల కోట్ల సబ్సిడీ కింద ప్రభుత్వం చెల్లిస్తోంది. ఇదే సమయంలో రాష్ట్రంలో 6 లక్ష వ్యవసాయ విద్యుత్ బోర్లకు ఎంత కరెంట్ ఖర్చువుతుందనేదానిపై కచ్చితమైన లెక్కల సమాచారం లేకపోవడం గమనార్హం. డిస్కంలు ఇప్పటి వరకూ వ్యవసాయ విద్యుత్‌పై స్పష్టమైన, కచ్చితమైన వివరాలను మాత్రం వెల్లడించడం లేదు. ఈ అంచనాల ఆధారంగానే మొత్తం విద్యుత్‌లో అంటే వ్యవసాయ, వ్యవసాయేతర, పరిశ్రమలు, గృహ అవసరాలు అన్నింటినీ పరిగణలోకి తీసుకుని ఇందులో సగటున 36 శాతం మేర వ్యవసాయానికి ఇస్తున్నట్లు లెక్కకడుతున్నాయి. ఆమేరకు ప్రభుత్వం నుండి సబ్సిడీలు పొందుతున్నాయి. వాస్తవంగా వ్యవసాయానికి ఎంత కరెంట్ ఖర్చవుతుందో కచ్చితమైన లెక్కలు ఉన్నట్లయితే ఆ మేరకు సబ్సిడీ కింద ప్రభుత్వం నుండి నిర్థిష్ట మొత్తాన్ని వసూలు చేయాల్సి ఉంటుంది. కానీ ఇది జరగడం లేదు. వీటన్నింటికి చెక్ పేట్టేందుకు గాను విద్యుత్ శాఖలో ప్రక్షాళన చేపట్టింది.



న్యూఢిల్లీలో గురువారం సమావేశమైన విపక్షపార్టీల ఎంపీలు ఖర్గే తదితరులు

# ఎంసిఆర్ హెచ్‌ఆర్‌డిలో సిఎం క్యాంపు కార్యాలయం

≫ వినియోగించుకుంటామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సాగుకు 12.. 14 గంటలకు మించి విద్యుత్ ఇవ్వలేదని చెప్పారు. శ్వేతపత్రం సహా అన్ని అంశాలపై అందరితో చర్చించి సమయం వచ్చినప్పుడు విడుదల చేస్తామని తెలిపారు. రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్టుకు మెట్రో ఉపయోగకరంగా ఉండదని, మరో రూట్‌లో మెట్రో ప్లాన్ చేస్తామని సిఎం వెల్లడించారు. శుక్రవారం బిఏసీ సమావేశం ఉంటుందని. శాసనసభ సమావేశాల అజెండాపై నిర్ణయం తీసుకుంటామన్నారు. గవర్నర్ ప్రసంగానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని సిఎం వెల్లడించారు. పాత అసెంబ్లీ భవనంలోనే కౌన్సిల్ సమావేశాలు జరుగుతాయన్నారు. ఇప్పుడు ఉన్న అసెంబ్లీ భవనంలోనే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ఉండబోతుందన్నారు.

ప్రజా భవన్ ఇంకో బిల్డింగ్ ఉందని, అది ఇంకో మంత్రికి ఇస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మరో మంత్రి సీతక్కకు ప్రజా భవన్‌లో మరో భవనాన్ని కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎంసీఆర్ హెచ్‌ఆర్డీలోని ఖాళీ స్థలాన్ని అవసరాం కోసం వినియోగించుకుంటామన్నారు. ప్రజా భవన్‌లో ఉన్న ఆఫీస్ కార్యాలయాన్ని ఉపయోగించుకుంటామని, కొత్తగా ఎలాంటి భవనాలు నిర్మించబోమని స్పష్టం చేశారు. సెక్యూరిటీలో కాన్వయ్ కార్ల సంఖ్యను తగ్గించాలని అధికారులను ఆదేశించానని, కాన్వాయ్ కార్ల రంగులు మార్చడం లేదని, అద్దాలకు బ్లాక్ షీట్స్ ఉండేలా చూడాలని చెప్పానని తెలిపారు. ఎవరిపైన వ్యక్తిగత కక్ష్య పూరితమైన చర్యలు ఉండవని, గత ప్రభుత్వంలో ఆర్థిక అంశాలకు సంబంధించి అక్రమాలు చోటు చేసుకుంటే చర్యలు తప్పకుండా ఉంటాయన్నారు. దుబారా తగ్గించే యత్నాలు చేస్తున్నామని, ఎక్కడ అనవసరపు నిర్మాణాలు చేయబోమన్నారు.

# రాజేంద్రనగర్‌లో కొత్త హైకోర్టు

≫ భవనం మార్చడం వల్ల జరిగే ఇబ్బందులు ఇతర సమస్యలపై సిజే, సిఎం చర్చించారు. కొత్త ప్రాంగణం ఉంటే బాగుంటుందని సిఎంకు సిజే చెప్పగా వెంటనే సిఎం రేవంత్ రెడ్డి అంగీకరించారు. వెంటనే..., దాదాపు 100 ఎకరాల ప్రభుత్వ స్థలం హైదరాబాద్ చుట్టుప్రక్కల ఎక్కడైనా అందుబాటులో ఉన్న విషయం గూర్చి అధికారులను అడగ్గా .., రాజేంద్రనగర్ పరిధిలో భూమి ఉన్న విషయాన్ని అధికారులు సిఎం దృష్టికి తెచ్చారు. ఇక్కడ కోర్టు నిర్మాణంపై కొంత సేపు చర్చ జరిగింది. ఆ స్థలంలో హైకోర్టు నిర్మాణానికి సిజే కూడా అంగీకారం తెలపడంతో రాజేంద్రనగర్‌లో హైకోర్టు భవనం నిర్మించాలనే నిర్ణయాన్ని సిజే, సిఎం కలిసి తీసుకున్నారు.

హైకోర్టు భవన సముదాయానికి ఎన్ని నిధులు అవసరమవుతాయో ప్రణాళిక రూపొందించాలని రహదారులు ,భవనాల శాఖాధికారులను రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు ఆదేశించారు. వీలైనంత త్వరలో నివేదిక సమర్పించాలని కోరారు. శంకుస్థాపనపై మరోమారు భేటి కావాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న హైకోర్టు భవనం శిథిలావస్థకు చేరుకున్నదని, దాన్ని కూడా పరిరక్షించాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. ప్రస్తుత హైకోర్టు భవనాన్ని హెరిటేజ్ భవనంగా మార్చాలని కూడా నిర్ణయించారు. ఆ భవనంలో సిటి కోర్టులు లేదా ఇతర కోర్టులు ఏర్పాటుపై సిజే నిర్ణయం తీసుకుంటారు. ఈ సమీక్ష సమావేశంలో సిఎస్ శాంతికుమారి, సిఎం ముఖ్య కార్యదర్శి వి శేషాద్రి, రెవెన్యూ సెక్రెటరీ నవీన్ మిట్టల్ , న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-12-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
తదియ రా.10.30, పూర్వాషాఢ ఉ.8.10,
వ.మ.3.35-5.04, దు.ఉ.8.42-9.26,
2) మ.12.24-1.09
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ పలుకుబడి ప్రజాసంబంధాలు లాభిస్తాయి. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**వృషభం :** నూతన పెట్టుబడులకు నేడు మీకు తగిన సహాయం అందుతుంది. కీళ్ళ నొప్పులుబాధిస్తాయి.

**మిథునం :** వృత్తి పరంగా మీరు అనుసరించే రహస్య వ్యూహం విజయవంతమవు తుంది.

**కర్కాటకం :** విదేశీ వస్తువులు అమితంగా ఆకర్షిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు అనుకూలం.

**సింహం :** పారిశ్రామిక పెట్టుబడులపై దృష్టిని సారిస్తారు. గోప్యంగా వ్యవహరిస్తారు.

**కన్య :** సంతానాన్ని క్రమశిక్షణలో ఉంచడానికి తగు ప్రయత్నాలను సాగిస్తారు. అధికంగా శ్రమిస్తారు.

**తుల :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో అధిక శ్రమ వత్తిడి కలిగి ఉంటారు. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

**వృశ్చికం :** వ్యాపార విస్తరణ కార్యక్రమాలపై దృష్టిని సారిస్తారు. వాహన యోగ సూచన.

**ధనుస్సు :** జీవిత భాగస్వామితో సంప్రదింపులు జరిపేటప్పుడు సంయమనం పాటించండి.

**మకరం :** స్థిరాస్తికి సంబంధించిన వివాదాలలో స్పష్టత ఏర్పడుతుంది. అహంభావ ధోరణిని కనబరుస్తారు.

**కుంభం :** వివాదాలలోకి మిమ్మల్ని లాగే ప్రయత్నాలు మీ శత్రువర్గం చేయడం జరుగుతుంది.

**మీనం :** తొందరపాటు తనం వల్ల ఒక సందర్భంలో తాత్కాలికంగా ఇబ్బందిపడతారు. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## హైకోర్టు అదనపు అడ్వకేట్ జనరల్‌గా తేరా రజినీకాంత్ రెడ్డి

-ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, డిసెంబర్14, ప్రభాతవార్త:** తెలంగాణ హైకోర్టు అదనపు అడ్వకేట్ జనరల్‌గా న్యాయవాది తేరా రజినీకాంత్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి ఆర్ తిరుపతి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోని వచ్చిన 8 రోజుల్లో న్యాయశాఖలో జరిగిన తొలి నియామకం ఇది. అడ్వకేట్ జనరల్ నియామకం కూడా ఒకట్రెండు రోజుల్లో జరిగే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. సీనియర్ న్యాయవాది, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎజిగా పని చేసిన దేశాయ్ ప్రకాష్ రెడ్డిని నియమించే అవకాశాలున్నాయని సమాచారం. అడ్వకేట్ జనరల్‌గా ఉండేందుకు ప్రకాష్ రెడ్డి అంగీకరిస్తే ఆయననే ఎజిగా నియమించే అవకాశం ఉంది.

## భద్రతా వైఫల్యంపై దద్దరిల్లిన పార్లమెంటు

≫ సంద ర్శకుల గ్యాలరీనుంచి ఇద్దరు ఆగంతకులు సభలోకి దూకి గ్యాస్ క్యాన్‌లను విసిరి గం దరగోళం సృష్టించారు. ఆ సమయంలో ప్రధాని పార్లమెంటులో లేరు. బిజెపి రెండు రాష్ట్రాలముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. ఈసంఘటనపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తంచేసాయి.బిజెపి ఎంపిప్రతాప్‌సింహ వైఖరిపై దర్యాప్తు జరిపించాలని, సందర్శకుల పాస్‌లను ఆయన కార్యాలయంనుంచే చొరబాటుదారులకు జారీ అయ్యాయని, సింహ కార్యాలయంనుంచి విజ్ఞప్తి వచ్చినందువల్లనే పాస్‌లు ఇచ్చారని ఆరోపించారు. పాతపార్లమెటు భవనంపై ఉగ్రదాడిజరిగిన 22 ఏళ్లు కావడం సరిగ్గా ఇదేరోజున పార్లమెంటుపై లష్కరే తాయిబా, జైషేముహ్మద్‌లు ఉగ్రదాడికి పూను కోవడం జరిగాయి.ఆరోజు దాడిలో తొమ్మిది మంది చనిపోయారు. వారిలో ఎనిమిది మంది సెక్యూరిటీ సిబ్బందే ఉన్నారు. మళ్లీ తిరిగి అదేరోజు లోక్‌సభలోకి ఆగంతకులు ప్రవేశించడంకూడా పలు అనుమానాలకు తావిచ్చింది.

**రాజ్యసభ టిఎంసి ఎంపి డెరెక్ సస్పెన్షన్**

రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్‌ను శీతాకాల సమావేశాలు ముగిసేంత వరకూ సస్పెండ్‌చేస్తున్నట్లు సభా పతి జగదీప్‌ధన్‌కడ్‌ప్రకటించారు. సభాకార్యక్రమాలకు విఘాతం కలిగించారని, సభా సాంప్రదాయాలు ఉల్లంఘించినందుకుగాను ఆయన్ను సస్పెండ్‌చేస్తున్నట్లు ప్రకటించారు. ఛైర్మన్ మార్గదర్శకాలు కూడా పాటించడంలేదని సభా నాయకుడు పియూష్‌గోయల్ ఆయన్ను సస్పెండ్‌చేయాలని ప్రతిపాదనను తెచ్చారు. మూజువాణి ఓటుతో ఆమోదించిన ఛైరమన్ ఒబ్రెయిన్‌ను శీతకాలసమావేశాలు ముగిసేంత వరకూ ససెనపండ్‌చేస్తున్నట్లు ప్రకటించారు. దీనితో పార్లమెంటు ఆవరణలో ఒబ్రెయిన్ ప్లకార్డు చేతబట్టి మౌన ప్రదర్శన చేసారు.

# కోటి విలువైన గంజాయి స్వాధీనం

## అక్రమంగా యుపికి తరలిస్తున్న ముఠా, వాహనాల తనిఖీల్లో పట్టుకున్న పోలీసులు



గురువారం మీడియా సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

**హైదరాబాద్ (నేరేడ్‌మెట్), డిసెంబర్14 ప్రభాతవార్త:** అక్రమంగా భారీ మొత్తంలో గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను ఎల్బీనగర్ ఎస్వోటీ పోలీసులు అరెస్టు చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు పేర్కొన్నారు. గురువారం నేరెడ్‌మెట్ వాయుపురిలోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన నిందితుల వివరాలను వెల్లడించారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన వికాస్, అబ్రర్, అమీరుద్దీన్‌లు రాజమండ్రి నుండి హైదరాబాద్ మీదుగా ఉత్తర్‌ప్రదేశ్‌కు గంజాయిని తరలిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎల్బీనగర్ ఎస్వోటీ పోలీసులు అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా అక్రమంగా గంజాయిని తరలించడమే కాకుండా వారి వాహనం ముందు మరో వాహనం ఎస్కాట్‌గా పెట్టుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని సుమారు 360 కిలోల గంజాయితోపాటు ఒక కారు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సమా వేశంలో డీసిపి, ఏసిపి, సీఐ, ఎస్సైలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# స్పీకర్ సమక్షంలో బిజెపి సభ్యుల ప్రమాణం

**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** అసెంబ్లీలో కొత్తగా ఎన్నికైన బిజెపి ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం స్పీకర్ గడ్డం ప్రసాద్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. అసెంబ్లీ తొలి రోజు ప్రొటెం స్పీకర్ అక్బరుద్దిన్ ఓవైసి అందరి ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించారు. కానీ బిజెపి ఎమ్మెల్యేలు అందుకు అంగీకరించలేదు. సీనియర్‌లు ఉండగా, అక్బరుద్దిన్‌తో ఎలా చేయిస్తారంటూ వారు ప్రమాణ స్వీకారం చేయకుండా బహిష్కరించారు. గురువారం కొత్తగా నియమితులైన గడ్డం ప్రసాద్ సమక్షంలో బిజెపి ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్‌శంకర్, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి, సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్‌బాబు, ముథోల్ ఎమ్మెల్యే రాంరావ్ పవార్ పాటిల్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డిలతో స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు తమ కుటుంబ సభ్యులతో హాజరయ్యారు.

**హిందీలో ప్రమాణస్వీకారం:** బిజెపికి సంబందించిన ఎనిమిది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారు. అందులో ఇద్దరు ఎమ్మెల్యేలు హిందీలో ప్రమాణ స్వీకారం చేశారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, ముథోల్ ఎమ్మెల్యే పవార్‌రావు పాటిల్ హిందీలో ప్రమాణ స్వీకారం చేశారు.

# శంషాబాద్‌లో 181 ఎకరాలు భూములు హెచ్‌ఎండిఏవే

## భూ ఆక్రమణదారుల పిటిషన్ డిస్మిస్ చేసిన హైకోర్టు

**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** తప్పుడు భూరికార్డు సృష్టించి ప్రభుత్వ భూములను ఆక్రమించిన అక్రమార్కుల తీరును రాష్ట్ర హైకోర్టు తప్పుపట్టి వారి రిట్ పిటిషన్‌ను డిస్‌మిస్ చేసింది. ఆ భూములు హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీకి చెందుతాయని గురువారం తీర్పు ఇచ్చింది. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హెచ్‌ఎండిఏకు ఉన్న 181 ఎకరాల భూముల్లో దాదాపు 50 ఎకరాల భూమిని కబ్జా చేసేందేకు గత కొన్ని రోజులుగా కొందరు ప్రయత్నించారు. సంబంధంలేని సర్వేనెంబర్లును చూపి హెచ్‌ఎండిఏ ఆధీనంలో ఉన్న భూముల్లో పొజిషన్‌కోసం ప్రయత్నించారు. రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌ఎండిఏ మెట్రో పాలిటిన్ కమిషనర్, హెచ్‌ఎండిఏ ఎస్టేట్, లీగల్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉన్నతాధికారులు భూరికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, న్యాయపరమైన అంశాలను పరిగణలోకి తీసుకుని గత యేడాది కాలంలో హైకోర్టులో తమ వాదనలు వినిపిస్తున్నారు. వాద ప్రతివాదనల అనంతరం హైకోర్టు డివిజనల్ బెంచ్ నవంబరు 18వ తేదిన తీర్పురిజర్వే ఫర్ ఆర్డర్స్‌లో పెట్టింది. తుది తీర్పును గురువారం హైకోర్టు వెల్లడిస్తూ అక్రమదారుల రిట్ పిటిషన్ డిస్మస్ చేస్తున్నట్లు వెల్లడించారు. శంషాబాద్‌లోని 181ఎకరాల భూములను హెచ్‌ఎం డిఏ 1990 సంవత్సరంలో అనాటి అవసరాల నిమిత్తం ట్రక్ టెర్మినల్ పార్కు ఏర్పాటు కోసం లాండ్ ఎక్విజైషన్ కింద హెచ్‌ఎండిఏ తీసుకుంది. శంషాబాద్‌లోని ఈ భూములపై హెచ్‌ఎండిఏకు సర్వహక్కులు ఉన్నాయి. ఇక్కడి భూముల్లోని దా దాపు 20 ఎకరాల్లో హెచ్‌ఎండిఏ నర్సరీ పని చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హెచ్‌ఎం డిఏకు సంబంధించిన 181 ఎకరాల్లో రెండు ఎకరాల భూమిని ఆ పరిసరాల ప్రజల సౌకర్యార్థం వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌కు కేటాయించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మున్సిపాలిటీలను ఏర్పాటు చేసిన నేపథ్యంలో శంషాబాద్ మున్సిపల్ ఆఫీసు నిర్మాణం కోసం హెచ్‌ఎండిఏకు సంబంధించి ఈ భూముల నుంచి 30 గంటల భూమిని కేటాయించడం జరిగింది.




# బిగ్ సి 21వ వార్షికోత్సవం సందర్భంగా ఆఫర్లు: సిఎండి బాలుచౌదరి

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో నెంబర్ వన్ మొబైల్ రిటైల్ చైన్ బిగ్ సి తన 21వ వార్షికోత్సవం సందర్భంగా సంచలన ఆఫర్లను ప్రకటించింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో ఆ సంస్థ సిఎండి ఎం బాలుచౌదరి వాటి వివరాలను వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా స్మార్ట్ ఫోన్ కొనుగోలుపై హెల్త్ కేర్ సౌకర్యాలను ఉచితంగా అందిస్తామన్నారు. ఇప్పటి వరకూ మొబైల్ ఫోన్ల కొనుగోలుపై పలు బహుమతులు మాత్రమే అందించామని, కానీ ఆరోగ్య సంరక్షకు సంబంధించిన ప్రయోజనాలు అందించి వినూత్నమైన, సంచలనాత్మక ఆఫర్ల అందిస్తున్న ఘనత తమకే దక్కిందని చెప్పారు. స్మార్ట్ ఫోన్ కొనుగోలు చేస్తే 1,10,000 రూపాయల విలువైన హెల్త్ కేర్ ప్రయోజనాలు ఉచితంగా లభిస్తాయని తెలిపారు. ఈ ఆఫర్‌లో ఏడాది పాటు అపరిమిత టెలి ఫోనిక్ డాక్టర్ కన్సల్టేషన్, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్, మందులపై 20 శాతం వరకూ డిస్కౌంట్, 5 వేల వరకూ అంబులెన్స్ సదుపాయం ఉచితంగా లభిస్తాయి. అలాగే స్మార్ట్ ఫోన్ కొనుగోలుపై 75 వేల రూపాయల విలువైన పేటియం బెనిఫిట్స్ ఉచితంగా లభిస్తాయన్నారు. ఈ కూపన్ల ద్వారా ఎంటర్టైన్మెంట్, డైనింగ్, ట్రావెలింగ్, వినియోగ వస్తువులు, వెల్‌నెస్, షాపింగ్‌కు సంబంధించిన ప్రయోజనాలు పొందవచ్చని పేర్కొన్నారు. అంతేకాక స్మార్ట్ ఫోన్ల కొనుగోలుపై 21 రూపాయలకే 4,999 రూపాయల విలువ గల ఫైర్‌బోల్ట్ స్మార్ట్ వాచ్ లేదా 2,999 రూపాయల విలువగల రెడ్‌మి బడ్స్ వంటి ఆకర్షణీయమైన ఆఫర్లు ఇస్తున్నామని చెప్పారు. ఈ మూడు ఆఫర్లలో ఒక దాన్ని వినియోగించుకుని ఉచిత ప్రయోజనాలు పొందచ్చన్నారు.

తమ స్టోర్లలో స్మార్ట్ ఫోన్ కొనుగోలు చేసినట్లయితే ఈ హెల్త్ కేర్ ప్రయోజనాలు, పేటిఎం బెనిఫిట్స్‌తో పాటు ప్రతీ మొబైల్, స్మార్ట్ టివీ, ల్యాప్‌టాప్ కొనుగోలుపై ఖచ్చితమైన బహుమతి, 10 శాతం వరకూ క్యాష్ బ్యాక్, ఎటియం కార్డుపై వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండా మొబైల్, స్మార్ట్ టీవీ, ల్యాప్‌టాప్ కొనుగోలు చేసే సదుపాయం, బ్రాండెడ్ యాక్సిలరీస్‌పై 51 శాతం వరకూ డిస్కౌంట్, 9,999 రూపాయల విలువైన ఫైర్ బోల్ట్ స్మార్ట్ వాచ్ జోడీ ఆఫర్ కేవలం 1,949 రూపాయలుకు మాత్రమే లభిస్తాయని తెలిపారు.



గురువారం బాధ్యతలు స్వీకరిస్తున్న మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, పొంగలేటి

# ఆరుగురు మంత్రులు బాధ్యతల స్వీకరణ

## వివిధ పథకాలకు ఆర్థిక శాఖ నుండి నిధుల విడుదల

## ప్రాధాన్యతా దస్త్రాలపై మంత్రుల తొలి సంతకాలు

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** సచివాలయంలో పలువురు మంత్రులు బాధ్యతలు చేపట్టారు. తమకు కేటాయించిన చాంబర్లలో గురువారం ఉదయం ఆశీర్వచనాల మధ్య బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పలు శాఖలకు సంబంధించిన నిధులు విడుదల చేశారు. ఆయా మంత్రులు వివిధ అంశాలకు సంబంధించిన దస్త్రాలపై తొలి సంతకాలు చేశారు. మంత్రుల బాధ్యత స్వీకరణ నేపథ్యంలో సచివాలయంలో సందడి వాతావరణం నెలకొంది. పోలీసుల బందోబస్తు నడుమ మంత్రులను అధికారులను సచివాలయంలోకి ఆహ్వానించారు. ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రిగా బాధ్యతలను నిర్వర్తించడం ప్రారంభించారు. ముందుగా ప్రజా భవన్‌లో గృహ ప్రవేశం చేసిన భట్టి విక్రమార్క దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి పూజలు, హోమం చేశారు. అనంతరం ఆర్థిక శాఖ నుండి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణానికి సంబంధించి సబ్సిడీని విడుదల చేశారు. దీంతో పాటు వివిధ శాఖలకు నిధులు మంజూరు చేస్తూ తొలి సంతకాలు చేశారు. ఆర్థిక శాఖ నుండి ఉచిత బస్సు ప్రయాణం నిమిత్తం ఆర్టీసీ సంస్థకు 374 కోట్ల రూపాయలు, విద్యుత్ సబ్సిడీ కింద 996 కోట్ల రూపాయలు, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకానికి 298 కోట్ల రూపాయలు, సమక్క, సారక్క జాతర ఏర్పాట్లకు సంబంధించి 75 కోట్ల రూపాయల చొప్పున నిధులు విడుదల చేశారు. అలాగే సచివాలయంలో ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రిగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బాధ్యతలు చేపట్టారు. ఇక పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 33 జిల్లాల సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారులకు అధునాతన కెమెరాలు సమకూర్చే దస్త్రాలపై తొలి సంతకం చేశారు. భువనగిరిజిల్లా రాయగిరి స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణంకోసం 10ఎకరాల భూమిని కేటాయిస్తూ సంతకం చేశారు. అదేవిధంగా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉత్తమ్ కుమార్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇక దనసరి అనసూయ పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

# మార్చి 1 నుంచి ఇంటర్ పరీక్షలు!

## అనుమతి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన ఇంటర్ బోర్డు

## రెండు, మూడు రోజుల్లో ప్రకటించే అవకాశం

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను మార్చి 1 నుంచి ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఇంటర్ బోర్డు ప్రభుత్వానికి సమర్పించినట్టు తెలిసింది. ప్రభుత్వం ఆమోదం తెలపగానే తేదిలను ప్రకటించే అవకాశం ఉంది. అయితే మార్చిలో ఇంటర్ వార్షిక పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఫిబ్రవరిలోనే ఇంటర్మీడియట్ విద్యార్థుల ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రతిసారి కంటే సుమారు 15 రోజుల ముందుగానే నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను మార్చి 1న ప్రారంభించి మార్చి 15 వరకు కొనసాగించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఈ ఏడాది ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించి 20 మార్కులు ప్రాక్టికల్స్‌కి.. 80మార్కులు రాత పరీక్షకు కొనసాగించాలని ఇప్పటికే ఇంటర్ బోర్డు ప్రకటించింది. అయితే అది ఈ ఏడాది నుంచే కొనసాగిస్తారా? లేకపోతే వచ్చే ఏడాది నుంచి కొనసాగిస్తారా? అనేది సందిగ్ధంలో ఉంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో కాంగ్రెస్ అధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో కొత్త ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగిస్తుందా? లేదా? అని చూడాలి. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి గురువారం తేదిలను ప్రకటించింది. మార్చి 1 నుంచి ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది. రెండు రాష్ట్రాల్లోనూ ఇంటర్మీడియట్‌కు ఒకటే సిలబస్ ఉన్నందున వేరు వేరు తేదిల్లో ఇంటర్ పరీక్షలను నిర్వహిస్తే పేపర్ లీకేజీలంటూ ప్రచారం కావడంతోపాటు.. వేరే రాష్ట్రం విద్యార్థులకు అది లబ్ధి జరిగే అవకాశం ఉంటుందని అభిప్రాయం ఉన్న నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లోనూ ఒకేసారి పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు ప్రభుత్వానికి పంపిన మార్చి 1 నుంచి 15 వరకు తేదిలనే ఫైనల్ చేసే అవకాశం ఉంటుందని అధికా రులు భావిస్తున్నారు. ఇంటర్‌లో సుమారు 9.50 లక్షలమంది పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుంది.

# ప్రాధాన్యత క్రమంలోనే ప్రాజెక్టులకు నిధులు

## ఉమ్మడినల్లగొండ నీటిపారుదల ప్రాజెక్టులపై ఉపముఖ్యమంత్రి భట్టి సమీక్ష

## మంత్రులు తుమ్మల, పొంగులేటి కొమటిరెడ్డి, ఉత్తమ్‌లు హాజరు

## గత ప్రభుత్వ ప్రాజెక్టులకు ప్రాధన్యత ఇవ్వాలన్న గుత్తాసుఖేందర్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** తెలంగాణలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించిన జలయజ్ఞం నిరంతరంగాకొనసాగుతోందని ప్రాజెక్టుల ప్రాధాన్యతను బట్టి నీధులను విడుదల చేస్తామని గత ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులైనా వాటిని పూర్తి చేస్తామని ఉపముఖ్యమంత్రి ఆర్థికశాఖ మంత్రి భట్టీవిక్రమార్క అన్నారు. తెలంగాణ ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఛాంబర్ లో ఉమ్మడి నల్లగొండ, ఖమ్మంజిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో ,నీటిపారుదలశాఖ తెలంగాణలోనిసాగు నీటి ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం గురువారం జరిపారు. శాసనమండలి చైర్మన్ గుత్తాసుఖేందర్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా సస్యశ్యామలం కావాలంటే గత ప్రభుత్వం మొదలు పెట్టిన ప్రాజెక్టులను తర్వగా పూర్తిచేయాలని ఆయన కోరారు. డిండి, ఉదయ సముద్రం, బ్రాహ్మణవెళ్ళాంల ఎస్ఎల్‌బిసి టన్నెల్ నక్కలగండి, రిజర్వాయర్లను పిలాయిపల్లి కాలువా, ధర్మారెడ్డి కాలువ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేయడానికి తగిన నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఇప్పటి వరకు గత ప్రభుత్వం ఖర్చుచేసిన నిధుల వివరాలు కూడా సుఖేందర్‌రెడ్డి ఆర్థిక మంత్రి భట్టీ విక్రమార్కకు అందించారు. ప్రాజెక్టులు పూర్తి అయితే సాగునీటి తాగునీటి సమస్య ఉండదని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో తెలంగాణ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మలనాగేశ్వరరావు, కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, జైవీర్‌రెడ్డి, ఉత్తమ్‌పద్మాతి మందుల శామ్యూల్, బీర్లఐలయ్య,వేముల వీరేశం,కుంభంఅనిల్, బాలునాయక్, తదితులు పాల్గొన్నారు.

# మా నాయన ఆశయం సాధించేందుకే ఎమ్మెల్యేగా పోటి చేసి గెలిచా

## రాజకీయాల్లో అభిమానించే నేత వైఎస్

## కామారెడ్డి శాసనసభ్యుడు వెంకటరమణారెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 14 , ప్రభాతవార్త :** మా నాయన కాటిపల్లి పెద్దరాజిరెడ్డి ఆశయాన్ని సాధించేందుకే ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచానని కామారెడ్డి శాసనసభ్యుడు, జెయింట్ కిల్లర్, బిజెపికి చెందిన కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీ లాబీలలో విలేఖరులతో చిట్ చాట్ చేశారు. 20 ఏండ్ల క్రితం మా నాయన (బాపు) నేను రాజకీయాలను గూర్చి మాట్లాడుతుండగా , తనకు ఎమ్మెల్యే కావాలన్న ఆసక్తి ఉన్నట్టు చెప్పారని, ఆయన సాధించలేకపోయారని అప్పటి నుంచి బాపు ఆశయాన్ని సాధించాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని, చివరకు అనుకున్న లక్ష్యాన్ని సాధించానని ఆనందంగా చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందునుంచి ఎమ్మెల్యేగా గెలుస్తాననే నమ్మకం ఉండేదని, మాజీ సిఎం కేసిఆర్ నామినేషన్ వేయడంతో గెలుపు సులువయిందని, అందుకే మొదటగా ఆయనకే థాంక్స్ చెప్పానని తెలిపారు. రాజకీయాల్లో తాను అభిమానించే నేత దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అని వెల్లడించారు. తాను రైతునని, అందుకే పంచెకట్టుతో ఉండడం సంతోషాన్నిస్తుందన్నారు.

# అందరూ సంతోషంగా ఉండాలి

## అనంతపురం డిఐజి అమ్మిరెడ్డి

**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు అనంతపురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమలకు చేరుకుని సాంప్రదాయ దుస్తులు ధరిం చి వెంకన్న ఆశీస్సులందుకున్నారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్స్‌పరీక్ష ప్రాథమిక కీ విడుదల

## 22 వరకు అభ్యంతరాలను నమోదు చేయాలి

## పరీక్షలకు 27,482 మంది హాజరు: ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకి సంబంధించిన ప్రాథమిక కీని విడుదల చేశారు. ఇందుకు సంబంధించిన పరీక్ష గత ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగింది. ప్రాథమిక కీపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 22 వరకు నమోదు చేయాలని ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో స్కాలర్‌షిప్ పరీక్షకు 28,704 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 27,482 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 142 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# 2024 ఫిబ్రవరిలో సహస్రపురుషవేదస్వస్తి చతుర్వేద పారాయణం

**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో ధర్మప్రచారంలో భాగంగా నాలుగువేదా సారాన్ని ప్రజలకు అందించేందుకు 2024 ఫిబ్రవరిలో సహస్రపురుష వేదస్వస్తి చతుర్వేద పారాయణం నిర్వహిస్తున్నట్లు టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లుచేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, రిజిస్ట్రార్ రాధేశ్యామ్, సిఎఒ శేషశైలేంద్ర, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, హెచ్‌డిపిపి కార్యదర్శి సోమయాజులు,టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి చతుర్వేద పారాయణం నిర్వహణపై సమీక్షించారు. లోకక్షేమం కోసం ప్రజలందరికీ శాంతిసౌభాగ్యాలు, ఆరోగ్యం, అభ్యుదయం కలగాలని ఆకాంక్షిస్తూ ఈ పారాయణ కార్యక్రమం నిర్వహిస్తామని, టిటిడి పరిపాలన భవనం మైదానంలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పండితులను ఆహ్వానించాలని సూచించారు. మూడురోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.



# కేంద్రంలో డిప్యూటేషన్‌కు దరఖాస్తు చేయ లేదు

## అవన్నీ అవాస్తవాలే: ఖండించిన ఐఏఎస్ అధికారిణి స్మితాసబర్వాల్

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** కేంద్రంలోకి డిప్యూటేషన్‌పై వెళ్లేందుకు తాను దరఖాస్తు చేయలేదని సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితాసబర్వాల్ స్పష్టం చేశారు. అవన్నీ అవాస్తవాలే అని ఖండించారు. ప్రస్తుతం తాను ఉన్న తెలంగాణ కేడర్‌కు చెందిన ఐఏఎస్‌గానే విధులను నిర్వహిస్తానని స్పష్టం చేశారు. తాను డిప్యూటేషన్‌పై వెళ్లేందుకు కేంద్రానికి అప్లై చేసుకున్నట్లు మీడియాలో వచ్చిన వార్తలకు స్పందించిన స్మితా సబర్వాల్ గురువారం ఎక్స్ (ట్విట్టర్)లో దీన్ని



ఖండిస్తూ ట్వీట్ చేశారు. తాను డిప్యూటేషన్‌పై వెళుతున్నట్లు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదన్నారు. తెలంగాణ సర్కార్ ఏ బాధ్యత ఇచ్చినా సమర్థవంతంగా చేస్తానని తేల్చి చెప్పారు. తెలంగాణ ప్రయాణంలో భాగమైనందున గర్విస్తున్నానని స్మితాసబ ర్వాల్ వెల్లడించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన దనసరి అనసూయను సిత్మాసభర్వాల్ కలిశారు. అనసూయ మంత్రి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సచివాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా ఆమెను కలిసి సన్మానించారు. కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హయంలో కీలకంగా వ్యవహరించిన స్మితాసభర్వాల్ తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శిగా కాళేశ్వరం పనులతో పాటు, మిషన్ భగీరథ పనులను పర్యవేక్షించారు. రేవంతరెడ్డి సీఎం అయ్యాక ఇప్పటి వరకూ ఆమె ఎవర్నీ కలువలేదు. దీంతో స్మితాసబర్వాల్ కేంద్ర సర్వీసుల్లోకి వెళుతున్నారని ప్రచారం జరిగింది.

# వెంకన్న దర్శనంలో రేవంత్‌రెడ్డి యువసైన్యం

**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాప్రజలు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటైందని, తెలంగాణారాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు రేవంత్‌రెడ్డి యువసైన్యం తెలిపారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు, ప్రభుత్వం ఏర్పాటుకు రేయింబవళ్ళు అహర్నిశలు పనిచేసి, ప్రజల్లో కాంగ్రెస్ ఆదరణ పెరిగేలా కృషి చేశామని రేవంతన్న యువసైన్యం రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ, సభ్యులు రాంబాబునాయుడు, ఉపేంద్రవర్మ, మల్లేశ్ తదితరులు తెలిపారు. తెలంగాణారాష్ట్రంలో అన్ని వర్గాలకు సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించి దేశంలోనే నంబర్ వన్ ముఖ్యమంత్రిగా పేరుప్రఖ్యాతులు గడించాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలిపారు.

# నేటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు జీరో టికెట్లు

## ఆర్టీసీ ఎండీ సజ్జన్నార్

**హైదరాబాద్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** తెలంగాణలో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే దిశగా శుక్రవారం నుంచి జీరో టికెట్లను జారీ చేయనున్నట్లు టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ వెల్లడించారు. ప్రతీ ప్రయాణికురాలు విధిగా ఈ టికెట్‌ను తీసుకుని సంస్థకు సహకరించాలని కోరారు. మహిళలకు జీరో టికెట్ల జారీపై సజ్జన్నార్ గురువారం క్షేత్ర స్థాయి అధికారులతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్ ప్రయాణానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఎలాంటి పిర్యాదులు రాకుండా ప్రశాంతంగా ఈ పథకం అమలవుతోందనీ, దీనిని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు సంస్థ సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసిందన్నారు. మెషిన్ల ద్వారా శుక్రవారం నుంచి జీరో టికెట్లను సంస్థ జారీ చేస్తుందనీ, మహిళా ప్రయాణికులు తమ వెంట ఆధార్, ఓటరు తదితర గుర్తింపు కార్డులను చూపించఇ కండక్టర్ నుంచి విధిగా జీరో టికెట్లను తీసుకోవాలన్నారు. ఆర్థిక భారాన్ని తగ్గించేదుకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ పథకాన్ని మహిళలు, బాలికలు, విద్యార్థినులు, థర్డ్ జెండర్లు వినియోగించుకోవాలని సూచించారు. మహిళా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసిందనీ, ఉచిత ప్రయాణ సౌకర్యం సమర్థవంతంగా అమలయ్యేందుకు ప్రతీ ఒక్కరూ సంస్థకు సహకరించాలన్నారు. అతి తక్కువ సమయంలో జీరో టికెట్ కోసం సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసి అందుబాటులోకి తీసుకొని వచ్చిన టీఎస్‌ఆర్టీసీ అధికారులను ఈ సందర్భంగా సజ్జన్నార్ అభినందించారు.

# మీడియా ప్రతినిధులకు రైల్వే రాయితీ పాసుల సంగతేంటి?

## లోక్‌సభలో ఎంపీ నామా అసంతృప్తి

**హైదరాబాద్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు సంబంధించి నిలుపుదల చేసిన రైల్వే పాసులను తక్షణమే పునరుద్ధరించి తగిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ లోక్‌సభా పక్షనేత నామా నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన లోక్‌సభలో మాట్లాడుతూ రాయితీపై జర్నలిస్టులకు రైల్వే పాసులు ఇవ్వకుంటే అందుకు గల కారణాలను చెప్పాలని కేంద్రాన్ని ప్రశ్నించారు. అదే విధంగా తక్కువ ఆదాయం కలిగిన వారి కోసం నెలవారీ ఇజ్జత్ సీజన్ టికెట్లు, పాస్‌ల పథకం అమలులో ఉందా లేదా చెప్పాలని డిమాండ్ చేశారు. దీనికి కేంద్ర రైల్వే సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానమిస్తూ భారతీయ రైల్వే ఎల్లప్పుడూ సమాజంలోని అన్ని వర్గాల వారికి సరైన సేవలందించడమే కాకుండా వారికి వివిధ పథకాల కింద రూ.59837 కోట్ల సబ్సిడీని అందించిదని వెల్లడించారు. వివిధ కేటగిరీల కింద దివ్యాంగులు, రోగులు, విద్యార్థులకు రాయితీలు ఇస్తున్నామని వెల్లడించారు. అయితే, కేంద్ర మంత్రి జర్నలిస్టులకు రాయితీ రైల్వే పాసుల గురించి మాట్లాడకపోవడం పట్ల నామా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

వార్త

ఒక్క శత్రువు కూడా లేనివాడికి
ఒక్క మిత్రుడు కూడా ఉండడు.

-ఆల్ఫ్రెడ్ టెనిసన్

# తిరోగమిస్తున్న సహకారవ్యవస్థ!

రైతులు,కార్మికులు తదితర వర్గాలను వడ్డీ వ్యాపారుల దళారుల కబంధహస్తాల నుండి కాపాడి అవసరం మేరకు ఆర్థికసహాయం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతో ఏనాడో ప్రారంభించిన సహకార వ్యవస్థ రానురాను పతనావస్థకు చేరుకుంటుండడం ఆందోళన కలిగించే అంశం.ఒకనాడు రైతులకు కార్మికులకు, ఇతర వర్గాలకు కల్పతరువుగా ఉన్న సహకార రంగం మితిమీరిన రాజకీయ జోక్యంతో క్షీణదశ ప్రారంభమైందని చెప్పొచ్చు. ఎప్పటికప్పుడు సహకార రంగాన్ని మరింత పటిష్టం చేసి అన్ని వర్గాలకు ఆ సేవ విస్తరింప చేస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నారో అంతకు రెట్టింపుస్థాయిలో ఆ వ్యవస్థ దిగజారిపోతున్నది. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సహకార సంఘాలు నష్టాల ఊబిలో మునిగితేలుతున్నాయి. కొన్ని మూతపడ్డాయి. ఇదే పరిస్థితి కొనసాగితే అసలు సహకార వ్యవస్థ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని అనేక మంది సహకార ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఒకపక్క ప్రైవేట్ వడ్డీని కట్టడిచేసి మరొకపక్క సహకార వ్యవస్థ నుంచి రుణాలు పొందే అవకాశం రైతులకు దక్కకపోవడంతో వారి బాధలు వర్ణనాతీతంగా మారిపోతున్నాయి. ఇక కౌలు రైతుల గూర్చి పాలకులు ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా ఆచరణకు వచ్చేసరికి ఏమాత్రం ప్రయోజనకరంగా లేకుండాపోతున్నది. ఆత్మాహత్యలు చేసుకుంటున్న రైతుల్లో అధికశాతం కౌలు రైతులు అనే విషయం పాలకులకు స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో అడుగులు వేసి వారిని ఆ కష్టాల ఊబి నుండి బయట పడేసేందుకు ఎలాంటి ప్రయత్నాలు జరగడం లేదని చెప్పొచ్చు. మొన్న తెలంగాణ రాష్ట్రానికి జరిగిన ఎన్నికల్లో కౌలు రైతులకు కూడా రైతుబంధులాంటి సహాయం అందించి ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించింది. దీంతో లక్షలాది మంది కౌలు రైతుల్లో ఆశలు రేకెత్తుతున్నాయి. వీటన్నింటికంటే మించి సహకార రంగాన్ని ప్రతిష్టం చేయాల్సిన అవసరం ఉంది. వాస్తవంగా పూర్వీకుల నుంచి గ్రామీణ రంగంలో రైతులను ఆదుకునేందుకు అప్పులు అందించే వ్యవస్థ ఏదో ఒక రూపంలో కొనసాగుతుండేది. ఆ గ్రామంలో అవసరాలను బట్టి రైతులకు రుణసహాయం అందించేవారు. దిగజారిపోతున్న మానవ విలువలతోపాటు ఆ వ్యవస్థ కూడా లాభాపేక్ష ధ్యేయంగా మారి అధికవడ్డీలు, అపరాధ వడ్డీలంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతుల అవసరాలను ఆసరాగా తీసుకొని 'నాగు'లంటూ పంట కాలానికి బస్తాకు బస్తాకు రెట్టింపు వసూలు చేసే విధానం కూడా చోటుచేసుకున్నది. ఈ నాగులు, అపరాధ వడ్డీలు చెల్లించలేక ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయి. దీని నుంచే వెట్టిచాకిరి కూడా ఆవిర్భవించింది. అప్పులతో సతమతమవుతున్న గ్రామీణ పరిస్థితులను అర్థం చేసు కున్న భారత్‌లోని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం 1904లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. 1911 మార్చి17వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో జిల్లాస్థాయి సహ కార సంఘం ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్యదేవర కాళేశ్వరరావు, భోగరాజు పట్టాభిసీతారామయ్య వంటి పెద్దలు కలిసి విజయవాడలో కో ఆపరేటివ్ బ్యాంకును స్థాపించారు. అందులో నుంచి విడిపోయిన పట్టాభి సీతా రామయ్య ఇతర భూములను తనఖా పెట్టుకొని దీర్ఘకాల రుణాలు ఇచ్చే భూ తనఖా బ్యాంకులను భారతదేశంలో మొట్టమొదటి సారిగా కృష్ణాజిల్లా గుడ్లవెల్లూరులో 1925 అక్టోబరు 31వ తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణ రంగంలో రుణవసతులు కల్పించడంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకార చట్టం అమలులోకి వచ్చింది. రైతుల కష్టాన్ని వడ్డీ, చక్రవడ్డీ రూపంలో దోచుకుంటున్న కొందరు వ్యాపారులకు, పెత్తందారులకు అది ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసాదంగా పరిణమించింది. మొత్తం మీద గ్రామీణ రంగంలో సహకార పరపతి వ్యవస్థ ప్రవేశించడంతో అప్పులు, వడ్డీలు, అపరాధ వడ్డీల బాధలు తగ్గిపోయాయని రైతులు ఆనందించారు. రాష్ట్రంలో సహకార వ్యవస్థ అంచలంచెలుగా ఎదిగి వేలాది కోట్ల రూపాయలు అప్పులు ఇచ్చే స్థాయికి చేరుకున్నది. తెలంగాణ రాష్ట్రంలోని ముల్కనూరు, అంకాపూర్ తదితర సొసైటీలు రాష్ట్రంలోనేకాక దేశంలోనే గుర్తింపు పొందాయి. మనదేశంలోనేకాక ఇతర దేశాల నుంచి కూడా ముల్కనూరు సొసైటీకి అధ్యయనం కోసం ఎంతోమంది విదేశీప్రతినిధులు వచ్చివెళ్లేవారు. అవేకాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ ఎన్నో సొసైటీలు రైతులకు సేవలు అందించి ఆదర్శంగా నిలిచాయి. కానీ గత రెండుమూడు దశాబ్దాలుగా సహకార వ్యవస్థ తిరోగమనంవైపు పయనిస్తున్నదేమోననిపిస్తున్నది. రాజకీయ జోక్యం పెరగడం, అవినీతి, దళారుల చేతివాటంతో అనేక సంఘాలు, సహకార రంగంలో నడుస్తున్న బ్యాంకులు నష్టాల ఊబిలో చిక్కుకుపోయాయి. ఆదాయవ్యయాలతో సంబంధం లేకుండా ఇష్టానుసారంగా ఉద్యోగులను నియమించడం, అక్రమాలను అదుపు చేయలేకపోవడంతో పరిస్థితి చేయిదాటిపోయిందనే చెప్పొచ్చు. రైతుల పేరుతోనే వారికి తెలియకుండా వారి భూములపై అప్పులు తీసుకొని భోంచేసిన పెద్దలు కూడా లేకపోలేదు. చివరకు సహకార వ్యవస్థ నష్టాల కడలిలో మునిగితేలుతుందనే చెప్పొచ్చు. ఎంతోపవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ వ్యవస్థకు తూట్లు పొడవకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులోంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.



స్వామి వివేకానంద

స్నేహితుడైనప్పటికీ అవినీతి పరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు.



చాణక్యుడు

## ప్రజావాక్కు



### ఆర్థిక అసమానతలు తొలిగేదెలా?

గ్రామ స్వరాజ్యమని,సర్వమానవ సమానత్వమని సంవత్సరాలుగా వింటూనే ఉన్నాం. పేదరికం అడుక్కునే స్థాయినుండి ఆందోళనలు చేసేస్థాయికి చేరుకున్నా సమాజంలో సమతుల్యమనేది కరవై ప్రపంచం నలుమూలల విస్తరించిపోయింది.ఒక నిరక్షరాస్యుడైన నిరుపేద, అక్షరాస్యుడైన నిరుద్యోగి,ఆరుగాలం శ్రమించే అన్నదాత, తక్కువ జీతంతో బతికే సామాన్యుడు వీరంతా సమాజంలో గౌరవంగా బతకాలంటే పాలకులు మాత్రమే ఈ పరిస్థితిని చక్కదిద్దగలరు. తుఫానులాంటి విపత్తులు ఏర్పడినప్పుడు ఈనాటికి పునరావాసాల్లో ఆహారం కోసం అర్రులు చాస్తున్నస్థితి ఆర్థిక అసమానతలను మన కళ్లకు కడుతోంది. ఎందరో ధనవంతులుగాను, మరెందరో కనీసం తిండికిలేని వారుగాను ఉండడం వాతావరణ సమతుల్యానికి మించిన విపత్తు అక్టోబరు 12, 2023, నాన్ గవర్నమెంట్ యూరోపియన్ ఆర్గనైజేషన్ 'గ్లోబల్ హంగర్ ఇండెక్స్'2023 ప్రకారంఆకలి ప్రమాదకరస్థాయిలో ఉన్న 40 దేశాల సరసన భారతదేశం కూడా చేరడం అభివృద్ధి గణాంకాలకు అంతుచిక్కని విషయం.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### గెలుపోటములు

**పాలకులు** ఎంత మంచివారయినా ప్రజలకు ఉపయోగపడే పనులు ఎన్ని చేసినా ఓడటం అనేది సహజం. ఓడిన వారు మరోసారి గెలవటమూ సహజమే. కొన్ని రాష్ట్రాల్లో ప్రతి ఐదు సంవత్సరాలకి ఇలాజరుగుతూ ఉంది.అధికార మార్పిడి అనివార్యమవుతుంది. 2018లో ఐదురాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో కనీసం ఒక్క రాష్ట్రంలోనైనా గెలవలేకపోయిన బిజెపి 2023లో అవే ఐదు రాష్ట్రాల్లో మూడింట్లో గెలిచి అధికారంలోకి రాగలిగింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### జాగ్రత్తలు తీసుకోవాలి

**బ్లూమ్‌బర్గ్** సంస్థ ప్రతి నలుగురు వయోజనుల్లో ఒకరు అధిక బరువు లేదా స్థూలకాయంతో బాధపడుతున్నారని వెల్లడించడం చాలా ఆందోళన కలిగించే విషయం. ఇకనైనా భారత్ సత్వరమే మేల్కొని పీచు, మాంసకృత్తులతో సమతుల్యమైన ఆహారం తీసుకుంటూ శారీరకశ్రమకి ప్రాధాన్యం ఇస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### పెరిగిన భారత ఖ్యాతి

నిజంగానే భారత ఖ్యాతి ఇనుమడిస్తుంది. మొన్నటికి మొన్న జి20లో ఇంటర్నేషనల్ జీవ ఇంధన కూటమితోపాటు ఇంటర్నేషనల్‌సోలార్ అలయెన్స్‌తోపాటు ఇప్పుడు నవంబర్ 30నుండి డిసెంబరు 12వరకు జరిగిన కాప్28లో భారత్‌సహా తొమ్మిది దేశాలు సమూహంగా ఇంటర్నేషనల్ రీవర్ సిటీస్ అల యన్స్ ఫామ్ కావడం గొప్ప విషయం. దానికి ఇన్స్టిట్యూట్ ఫర్ అర్బన్ సిటీస్ సెక్రటరీగా పని చేయడం కూడా గొప్ప విషయం. ఇందులో ఆస్ట్రేలియా, డెన్మార్క్, నెదర్లాండ్, భూటాన్,జపాన్ లాంటి దేశాలు ఉండడం గొప్పపరిమాణం.ఈఅలయెన్స్ ఫార్మేషన్‌కి ఇన్స్పిరేషన్‌గా 'క్లీన్‌గంగ మిషన్' మిషన్ నిలవడం గమనించదగ్గ విషయం. ప్రపంచమంతా అట్లాంటిక్ వదిలి పసిఫిక్ మీదపడిన నేపథ్యంలో ప్రపంచ రాజకీయాలే ఇండో పసిఫిక్‌గా మారిననేపథ్యంలోభారత్‌మరింత ముందుకుఅడుగు వేస్తున్నది.

-భారత అవినాష్, జనగామ

### ఇదో వైకుంఠపాళి ఆట

**ఎన్నికలలో** గెలిచిన వారు పొంగిపోరాదు. ఓడిన వారు కుంగిపోరాదు.గెలిచేవరకు పోరాడుతూనే ఉండాలి. వైకుంఠపాళి ఆటలో నిచ్చెన ఎక్కి పైకి వెళ్లిన వారు పాముని నోట్లో పడి కిందికి జారిపోతుంటారు. మళ్లీ నిచ్చెన ఎక్కి పైకి వెళుతుంటారు. ఎన్నికలలో గెలుపు ఓటములు కూడా అంతే. రాజకీయ నాయకులు వీటిని లైట్‌గా తీసుకోవాలి. గెలుచుట, ఓడుట కొరకే, ఓడుట గెలుచుట కొరకే అని తెలుసుకోవాలి.

-మిథునం, హైదరాబాద్

### ట్రాఫిక్ స్నిగల్ ఏర్పాటు చేయాలి

**హన్మకొండ** జిల్లా గోపాల్‌పూర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జంక్షన్‌లో నాలుగు బాటల మధ్య ట్రాఫిక్ స్నిగల్ లేకపోవడం చేత నిత్యం అనేక ప్రమాదాలు జరిగి అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ రోడ్డుగుండా వేలాది స్కూల్ బస్సులు నడుస్తాయి.ఎవరు ఎలా వస్తారో తెలియదు. ఎటుపోతారో తెలియదు.విపరీతమైన వేగంతో రావడం అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి అనేక మంది క్షతగాత్రులు అవుతూ ఉన్నారు. పోలీసు ట్రాఫిక్ శాఖ స్పందించి తక్షణమే ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి. కనుక అధికారులు వెంటనే స్పదించి ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలుకాపాడాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, హన్మకొండ జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నవజాత శిశువుపై అక్కసు వెలిబుచ్చడమా!

***పదేళ్ల క్రితం భౌగోళిక తెలం గాణగా ఆవిర్భవించిన మన తెలంగాణ నిరుద్యోగుల, రైతుల ఆత్మహత్యలకు తావులేని తెలంగాణగా, ఈ రాష్ట్ర ప్రజలం దరికీ ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్య, వైద్యంతోపాటు స్థాపనా సదుపాయాలను సమకూర్చే ప్రజాస్వామిక తెలంగాణగా, మహిళల హక్కులు, మానవహక్కులకు స్వర్గధామంగా మారాలని ప్రజలు కలలు గంటున్న మాట వచ్చి నిజం. అయితే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఏర్పడిన ఈ ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వంగా నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల కలలను ఏ మేరకు నెరవేరుస్తుందో రాబోయే ఐదేళ్ల కాలమే తేల్చిచెప్పాల్సి ఉంది.***



డాక్టర్ నీలం సంపత్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ముచ్చటగామూడోసారి ఎంతో ఉద్విగ్న భరితమైన వాతావరణంలో జరిగిన ఎన్నికల్లో అందరూ ఊహించిన విధంగానేపదేళ్ల కిందట ఆ రాష్ట్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కానుకగా అందించిన కాంగ్రెస్ పార్టీకే తెలంగాణ ప్రజలు పాలనా పగ్గాలను అందించి ఆశీర్వదించారు. ఎవరో ఇవ్వడమేమిటి మేమే చావు నోట్లోకి వెళ్లి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి సాధించుకున్నామని పదే పదే చెప్పే ఉద్యమ పార్టీని గతంలో రెండుసార్లు గెలిపించినా ఈసారి ఆ మంత్రం పారలేదు. తెలంగాణ ప్రజలు చాలా స్పష్టమైన తీర్పుతో ఉద్యమ పార్టీకి మూడోసారి రాష్ట్రపాలనా పగ్గాలు ఇవ్వడానికి నిరాకరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలిచ్చిన తీర్పుని బారాస శిరోధార్యంగా భావించక తప్పదు. 119 శాసన సభ స్థానాలు కలిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభలో రాజ్యాంగ నియమాలననుసరించి అధికారం కైవసం చేసుకోవడానికి ఏ రాజకీయ పార్టీకైనాగెలవడానికి అవసరమైన స్థానాలు 60కాగా ఆ మ్యాజిక్ ఫిగర్‌ను దాటి కాంగ్రెస్ పార్టీ 64స్థానాల్లో గెలవడంతోపాటు తన మిత్రపక్షమైన సిపిఐతో కలిపి 65మంది శాసన సభ్యులను కలిగివున్న నేపథ్యంలో ఆపార్టీ లెజస్లేచర్ పార్టీ నాయకుడైన రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం కొలువుతీరి ఓ రోజైనా గడవకముందే చైతన్యవంతులైన తెలంగాణ రాష్ట్ర ప్రజల తీర్పుని అవహేళన చేస్తూ నిన్నటి వరకు తొమ్మిదేళ్లపాటు అధికారంలో తులతూగి మళ్లీ ఈ దఫా కూడా గెలిచిన శాసన సభ్యుడొకరు తాను గతంలో శాసన సభ్యుడిగా,మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన వైనాన్ని సైతం మర్చిపోయి నిన్నటికి నిన్న తెలంగాణ ప్రజలెన్నుకున్న ఈ ప్రజాప్రభుత్వం ఆరునెలలు సైతం కొనసాగదని అక్కసు వెళ్లగక్కడాన్ని పరోక్షంగా ఈ ప్రజా ప్రభుత్వాన్ని ఫిరాయింపుల ద్వారా కూలదోస్తామనే సంకేతాలనిస్తున్నట్లుగానే ప్రజలు భావిస్తున్నారు. ఈచర్య అనైతికమే కాదు రాజ్యాంగ విలువలను సమాధి చేసే దుశ్చర్యగా అభివర్ణించక తప్పదు. మరోవైపు జాతీయ పార్టీకి చెందిన మరో శాసన సభ్యుడు సైతం మరో అడుగు ముందుకేసి 65 మంది శాసన సభ్యులతో కొనసాగుతున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది తిరగకుండానే ఫిరాయింపులతో కూల్చివేయబడి దాని స్థానంలో కేవలం 8మంది శాసనసభ్యులతో కూడిన తమ పార్టీ తప్పక అధికారంలోకి వస్తుందని ఢంకా బజాయించడం. దానికి కేంద్ర మంత్రిగా పనిచేసిన మరో నాయకుడు వంత పాడడం ఈనాడు దేశరాజకీయాల్లో వివిధ రాష్ట్రాలలో అలాంటి తంతుకు తెరదీస్తూ వస్తున్న సదరు రాజకీయపార్టీ స్వభావాన్ని తెలంగాణ ప్రజలు సులభంగానే అర్థం చేసుకుంటారని చెప్పక తప్పదు. అధికారం శాశ్వతం కాదు. అధికారాన్ని కోల్పోయినవారు అసహనానికిగురై రాజ్యాంగ విలువలను అగౌరవపరచరాదు.నిజానికి బలమైన ప్రతిపక్షమే ప్రజాస్వామ్య వ్యవస్థను పరిపుష్టి చేస్తోంది. ఈ నేపథ్యంలో 54మంది శాసన సభ్యులతో కూడిన ఈవిపక్షపార్టీల సమూహం పూర్తి నిబద్ధతతో ప్రజలపక్షాన నిలిచి నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఐదేళ్లకాలం పాటు తమ బాధ్యతను విజయవం



తంగా నెరవేర్చేక్రమంలో ప్రభుత్వంతో రాజ్యాంగ బద్ధంగా పోరాడుతూ ప్రజల మనస్సులను గెలవాలి. అంతేకాని కోట్ల రూపాయల పెట్టుబడితో హార్స్ ట్రేడింగ్ ద్వారా ఫిరాయింపులతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినపాలక పార్టీని నిట్టనిలువున చీల్చడం ద్వారా ప్రభుత్వాన్ని కూలదోస్తామనే సంకేతాలివ్వడం అంత్యంత దురదృష్టకరం. ఈ అవినీతికర పరిణామాలు ప్రజాతీర్పుని అవహేళన చేసేవే.కాబట్టిప్రజలు ఈ తరహా అప్రజాస్వామిక చర్యలను తప్పక తిప్పి కొడతారనే సత్యాన్ని గుర్తుంచుకోవాలి. మరోవైపు శాసనసభచే రూపొందించబడే అనేక అభివృద్ధి పథకాలను అమలు పరిచే క్రమంలో కార్యనిర్వాహకవ్యవస్థకు వెన్నముకలాంటి బ్యూరోక్రసీలో ముఖ్య విభాగాలైన జిల్లా పాలన రెవెన్యూ, పోలీసు శాఖలు ఆయా శాఖలకు చెందిన ప్రామాణిక మార్గదర్శకాలను త్రికరణశుద్ధిగా అమలు చేయడం ద్వారా పాలనను కొనసాగించాలే తప్ప అధికారంలో వున్న వారి అడుగులకు మడుగులొత్తరాదనేది ప్రజాభీష్టంగా గుర్తుంచుకోవాల్సిందే. రాబోయేకాలంలో ఐదారు లక్షల కోట్ల రూపాయలపైచిలుకు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమంకోసం. అభివృద్ధి కోసం అవసరమైన ప్రణాళికలను రచించబోయే క్రమంలో తెలంగాణ భౌగోళిక పరిస్థితులపై, సామాజిక, ఆర్థిక సమస్యలపై లోతైన అవగాహన కలిగిన తెలంగాణ విద్యావంతుల, బుద్ధిజీవుల,ఉద్యమకారుల, విషయ నిపుణుల సలహాలను,సూచనలను స్వీకరించాలి. మధ్యతరగతి, నిరుపేద వర్గాల ప్రజలపై పెనుభారం పడనివ్వని పన్నుల విధానాన్ని రూపొందించాలి. వనరుల సేకరణలో ప్రజారోగ్యాన్ని విషవలయంలోకి తోస్తున్న అబ్కారీశాఖపై ఆధారపడకుండా ఇతర అనేక మార్గాల ద్వారా అధిమొత్తంలో రాబడులను సేకరించుకోవాలి. వీటితోపాటు ప్రభుత్వం తన ఆదాయ, వ్యయాలకు సంబంధించి పూర్తి పారదర్శకతను పాటించాలి. ఉచితాల పెనుభారంతో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.పత్రికలూ, ప్రసార సాధనాలు రాజకీయ విశ్లేషకులు,వ్యాసకర్తలు సైతం వారికిష్టమైన రాజకీయపార్టీల,నాయకుల ప్రయోజనాల కోసం కాకుండా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధే కేంద్ర బిందువుగా తమ వృత్తి వ్యాసంగాన్ని కొనసాగించాలి. ఎన్నికల సమరంలో గెలిచి అధికారాన్ని హస్తగతం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలతో పాటు ఇతర ఎన్నికల హామీలను పూర్తిచేయడానికి వందశాతం చిత్తశుద్ధితో కృషి చేయాల్సిందే. ఉద్యోగాల కల్పన ద్వారా నిరుద్యోగ యువతను ఉత్పాదక శక్తిగా మార్చాలి. సమగ్ర వ్యవసాయ విధానాన్ని రూపొందించడం ద్వారా వ్యవసాయాన్ని ఓ అత్యంత లాభదాయకమైన ఉత్పత్తి రంగంగా మార్చి రైతులు, రైతు కూలీల సంక్షేమానికి పెద్ద పీటవేయాలి. మరీ ముఖ్యంగా ప్రభుత్వ పాలనా విధానాలను అవసరమైన ప్రతీసారీ ప్రశ్నించే ప్రజాస్వామ్య గొంతుకులకు స్వేచ్ఛను కల్పించాల్సిన బాధ్యత నిస్సందేహంగా ప్రభుత్వానిదే.తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం విద్వేషాగ్నిని రగిలించడం ద్వారా ఆ నెగళ్లలో చలికాచుకోవాలని ప్రయత్నిస్తున్న మతతత్వ రాజకీయ పార్టీపట్ల అప్రమత్తంగా వుండాలి. ఈ నేపథ్యంలో ఆరు దశాబ్దాల తెలంగాణ బిడ్డల నెరవేరని కలగా మిగిలిన నీళ్లు,నిధులు, నియమకాల సాధన కోసం మొక్కవోని దీక్షతో ముందుకు సాగిలి.పదేళ్ల క్రితం భౌగోళిక తెలంగాణగా ఆవిర్భవించిన మన తెలంగాణ నిరుద్యోగుల,రైతుల ఆత్మహత్యలకు తావులేని తెలంగాణగా, ఈ రాష్ట్ర ప్రజలందరికీ ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్య, వైద్యంతోపాటు స్థాపనా సదుపాయాలను సమకూర్చే ప్రజాస్వామిక తెలంగాణగా, మహిళల హక్కులు, మానవహక్కులకు స్వర్గధామంగా మారాలని ప్రజలు కలలు గంటున్న మాట పచ్చి నిజం. అయితే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఏర్పడిన ఈ ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వంగా నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల కలలను ఏ మేరకు నెరవేరుస్తుందో రాబోయే ఐదేళ్ల కాలమే తేల్చిచెప్పాల్సి ఉంది.

# పోషకాహార లోపాన్ని అధిగమించలేమా?

దుంగ జయరాం

ఒక దేశం అభివృద్ధి ఆ దేశంలో ఉండే మానవ వనరులపై ఆధారపడి ఉంటుంది. అక్కడ ఉండే ప్రజలు ఆరోగ్య స్థాయి ఆ దేశం అభివృద్ధిని నిర్ణయించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. మంచి పోషకాహారం తీసుకున్న ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు.అయితే అందరూ సరైన పోషకాహారాన్ని అన్ని సమయాలలో తీసుకోలేరు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. పోషకాహారం ప్రాముఖ్యత గురించి పౌరులకు అవగాహన కల్పించడానికి ఆరోగ్యకరమైన, స్థిరమైన జీవనశైలిని అనుసరించేలా వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన శారీరక ఆరోగ్యానికి పిండి పదార్థాలు, మాంసకృతులు,కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు మొదలైనవి అత్యంత అవశ్యకం. ఇవి మానవుని శరీరంలో అవసరమైనంత స్థాయిలో లేకపోవడాన్ని పోషకాహార లోపం అనిచెప్పొచ్చు. పోషకాహార లోపం అనేది శరీరంలో అవసరమైన పోషకాల లోపాన్ని సూచిస్తుంది. అయితే అధిక పోషకాహారం అధిక పోషకాలను సూచిస్తుంది. పోషకాహార లోపంప లేదా అధిక పోషణ అనేది పెద్దలతో పోల్చితే పిల్లల్లోనే అధికంగా ఉంటుంది. పిల్లల్లో వయస్సుకు తగిన ఎత్తు లేకపోవడం,ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం, వయస్సుకు తగ్గ బరువు లేకపోవడం అనేవి పోషకాహార లోపాన్ని తెలియచేస్తాయి.ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 720 మిలియన్ల నుండి 811మిలియన్ల మంది ప్రజలు ఆకలితో బాధపడుతున్నారు.2019లో కంటే వీరు దాదాపు 161 మిలియన్లు ఎక్కువ.అలాగే 2020లో 2.4 బిలియన్ల మంది ప్రజలు అంటే ప్రపంచ జనాభాలో 30శాతం కంటే ఎక్కువ మంది, మధ్యస్థంగా లేదా తీవ్రంగా ఆహార, అసురక్షితంగా ఉన్నారు. తగిన ఆహారాన్ని సక్రమంగా పొందడంలేదు. ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలు ఉన్నప్పటికీ 2022లో ఐదు సంవత్సరాల తక్కువ వయసు ఉన్న 45 మిలియన్ల మంది పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేరని అంచనా వేయబడింది. 148 మిలియన్ల మంది వయస్సుకు తగ్గ ఎత్తులేరు.37మిలియన్ల మంది అధిక బరువు కలిగి ఉన్నారు.2030 నాటికి ఆకలి లేని ప్రపంచాన్ని సృష్టించడం అనే లక్ష్యాన్ని సాధనలో ఇవన్నీ అడ్డంకిగా నిలుస్తున్నాయి. ఇక మనదేశం పరిస్థితి చూస్తే ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపం ఉన్న పిల్లల్లో మూడింట ఒకవంతు మంది భారతీయులే ఉండటంతో, ప్రపంచంలోనే పిల్లల పోషకాహార లోపం ఉన్నవారిలో భారతదేశం ఒకటి. భారత ప్రభుత్వ జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే5 ప్రకారం ఐదేళ్లలోపు పిల్లల్లో ముప్పైఆరుశాతం మంది వయస్సుకు తగ్గ ఎత్తు, 19శాతం మంది ఎత్తుకు తగ్గ బరువు, 32 శాతం మంది వయస్సుకు తగ్గబరువు లేరని తెలిపింది. మూడుశాతం మంది అధిక బరువు కలిగి ఉన్నారు.చదువులేని తల్లులకు పుట్టిన పిల్లలు, అత్యల్ప సంపదలో ఉన్నపిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఐదు సంవత్సరాల పిల్లల్లో రక్తహీనత గలవారు 67శాతం మంది ఉన్నారు. ఈ సంఖ్య ఎన్.ఎఫ్.హెచ్.యస్ నాలుగులో 59శాతం ఉంది. 50సంవత్సరాల కంటే తక్కువ ఉన్న పురుషులలో25శాతం మంది, స్త్రీలలో 57శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. 50యేళ్లలోపు స్త్రీలలో 19 శాతం, పురుషులలో 16శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు.అయితే 24 శాతం స్త్రీలు, 23శాతం పురుషులు ఉబకాయానికి గురువుతున్నారు.అలాగే 1.38 బిలియన్ల జనాభాలో దాదాపు 40శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. మహారాష్ట్ర తర్వాత బీహార్, గుజరాత్‌లలో దేశంలోని పిల్లల్లో పోషకాహార లోపం అత్యంత దారుణంగా ఉంది. మిజోరం,సిక్కిం, మణిపూర్ వంటి అత్యల్ప పోషకాహారలోపం ఉన్న రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందిన దేశాల కంటే పోషకాహార లోపం రేట్లు చాలా ఎక్కువగా ఉన్నాయి. కారణాలలో అత్యంత ప్రధానమైనది పేదరికం.వీరిలో కొనుగోలు శక్తి తక్కువగా ఉండటం వలన సంతులిత ఆహారాన్ని తీసుకోలేకపోతున్నారు.ఒకరి సంపాదనపైనే ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తారు. ఇక కొంతమందిలో పోషకాహారం మీద తగిన చైతన్యం లేదు. అలాగే మలేరియా, అతిసారం వంటి అంటువ్యాధులు పోషకాహార లోపానికి కారణమవుతున్నాయి. గర్భంతో ఉన్నవారికి ఎక్కువ మోతాదులో పోషకాలు అవసరం.కాని వారికి సరైన అవగాహన లేక పోషకాహార లోపానికి గురవుతున్నారు. కొన్ని కుటుంబాలలో బాలురులతో పోల్చితే బాలికలు తక్కువ ఆహారాన్నితీసుకోవడం కూడా ఒక కారణం. ఇంకా అనాథ పిల్లలు, ఎవరూ లేని వృద్ధులు మొదలైనవారు ఎక్కువ శాతంలో పోషకాహారలోపానికి గురువుతున్నారు.ఇంకా గిరిజనులు, సామాజికంగా వెనుకబడినవారు. మురికివాడల్లో నివాసం ఉన్నవారు. సంచార జాతుల వారు మొదలైన వారికి తగినంత ఆర్థికపరిపుష్టి లేక సమతుల్య ఆహారాన్ని పొందలేకపోతున్నారు.ఇంకో కోణంలోచూస్తే ఎగువ మధ్యతరగతి,ఎగువ తరగతి ప్రజలలో కూడా పోషకాహార లోపం ఉంటుంది. తగినంత సంపాదన ఉన్నాకూడా వారి ఆహారపు అలవాట్లు వలన అంటే పాలిష్ చేసిన బియ్యం వాడడం, పిజ్జాలు, బర్గర్లు తినడం, పనిఒత్తిడి వలన తగిన సమయంలో ఆహారాన్ని తీసుకోలేకపోవడం మొదలైనవి కారణాలుగా చెప్పొచ్చు. దేశంలో ఈ లోపాన్ని తరిమికొట్టడానికి కేంద్ర ప్రభుత్వం చాలా పథకాలు అమలు చేస్తుంది. పోషకాహారలోపం, రక్తహీనతను తగ్గించడానికి కేంద్రం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను అమలు చేస్తుంది.

# దా'రుణ'యాప్‌లతో జీవితాలు బలి!

మోటె చిరంజీవి

రోజురోజుకు రుణయాప్‌ల అరాచకాలు పెరిగిపోతున్నాయి. తద్వారా ఎంతో మంది బాధితులు ఈ రుణ యాప్‌ల మోసాలకు బలవుతున్నారు. అధిక వడ్డీలను వసూలు చేస్తున్న ఈ అక్రమ యాప్‌ల బారినపడి అనేక మంది తమ ప్రాణాలను తీసుకోవడమే కాకుండా తీవ్రఅప్పుల పాలవుతున్నారు. గడచిన ఐదేళ్లలో రుణ(లోన్)యాప్‌ల వ్యాపారం రెట్టింపు కావడంతో వాటి నిర్వాహకుల వేధింపులు కూడా పెరిగాయి. అప్పు తీసుకున్న వారి ఫోన్ నెంబర్లు, వారి ఛాయాచిత్రాలు, వారు ఎక్కడున్నారన్న సమాచారం, వారికి సంబంధించిన వీడియోలతోపాటు, తదితర వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి,వారి నెంబర్లకు పంపించి, బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. చట్టవిరుద్ధ రుణ యాప్‌లు, అధికవడ్డీ రేట్లు వసూలు చేయడం, డబ్బు రికవరీ చేయడానికి బెదిరింపులకు పాల్పడడం వంటి అంశాలపై నిత్యం వివిధ మాధ్యమాల్లో చూస్తున్నాం. ఈ రుణ యాప్‌లు చాలా ప్రమాదకరం. రుణయాప్ ద్వారా లోన్ ఇచ్చేముందు మనకు సంబంధించిన అన్ని వివరాలు తీసుకుంటారు. వీటికి ఎలాంటి అనుమతులు ఉండవు. ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకొని, క్షణాల్లో రుణాలు అందిస్తూనే అధిక వడ్డీలు వసూలు చేస్తున్నాయి. రుణాలు చెల్లించడంలో విఫలమైన వారిపై బెదిరింపులకు పాల్పడుతూ వారి ప్రాణాలను సైతం బలి తీసుకుంటున్నాయి.ఇలా వ్యక్తిగత సమాచారం సేకరించడం, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమే కాక భద్రతకు ప్రమాదకరమని కేంద్రం హెచ్చరిస్తున్నప్పటికీ రుణయాప్‌ల దందాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఇచ్చిన నివేదిక ప్రకారం 600కుపైగా ఫేక్ రుణయాప్‌లు అందుబాటులో ఉన్నాయని, రుణాల కోసం ఏదైనా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే ముందు యాప్ పేరు, దాని రేటింగ్, యాప్‌స్టోర్‌లో సమీక్షలు, ఇతర వివరాలను పరిశీలించాలి. భారతీయ రిజర్వుబ్యాంకు నుంచి అనుమతి పొందిన బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్ బిఎఫ్‌సి)లతో ఒప్పందం కుదుర్చుకున్న యాప్‌లు రుణాలు ఇవ్వాలి. కానీ ఇక్కడ మూతపడిన ఎన్బిఎఫ్సీలతో పొత్తు పెట్టుకుని ఆన్‌లైన్ రుణాల పేరిట అడ్డగోలుగా దందాలు చేస్తున్నాయి. బీద,మధ్యతరగతి



కుటుంబాలు.చిరు వ్యాపా రులు, యువతకు ఎలాంటి హామీ లేకుండా తక్కువ అప్పు లు ఇచ్చి,అధిక వడ్డీని వసూలు చేస్తున్నాయి.వడ్డీలు కట్టలేని పరిస్థితి ఉన్నప్పుడు వారు వారి అమూల్యమైనటువంటి ప్రాణాలను తీసుకుంటున్నారు. కానరాని లోకాలకు వెళ్తు న్నారు. రుణయాపుల నిర్వాహకుల వేధింపులతో 2021లో దేశవ్యాప్తంగా 68 మంది ఆత్మహత్య చేసుకుంటే తెలంగాణలో ఈ రుణ యాపుల వేధింపులతో ఐదుగురు ఆత్మహత్య చేసుకున్నారు. ఒక్క యేడాదిలోనే 2500 ఫిర్యాదులు పోలీసు స్టేషన్‌లో నమోదు కాగా ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు విచారణ చేపట్టి వీటి వెనుక కీలకపాత్ర పోషిస్తున్న చైనా జాతీయులను కూడా అరెస్టు చేసినట్లు ప్రకటించారు. పెట్టుబడుల పేరిట మోసాలకు పాల్పడుతూ రూ.903 కోట్లు కొట్టేసి అడ్డదారిలో చైనాకు పంపిన ఇద్దరిని పట్టుకున్న ఉదాంతం హైదరాబాద్‌లో వెలుగుచూసింది. ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో రుణయాప్‌ల కార్యకలాపాలు పది శాతం ఉండగా, భారత్‌లో 45శాతం,చైనాలో 28శాతం,ఫిలిప్పీన్స్, మలేషియా, థాయిలాండ్‌లో పదిశాతం ఉన్నాయి. యూట్యూబ్ వీడియోల లింకుల ద్వారా ప్లేస్టోర్‌ల ద్వారా, ఈయాప్‌లు పంపించి కొన్ని కోట్లు కొల్లగొట్టిన వారు ఉన్నారు. వారిలో అధికశాతం చైనా దేశానికి చెందినవారు. ఆన్‌లైన్ మోసాలు రుణయాప్‌ల ద్వారా సంపాదించిన డబ్బులను దొంగ పత్రాలతో ఏర్పాటుచేసిన కంపెనీల ద్వారా విదేశాలకు తరలించి, అక్కడి నుంచి చైనాకు తరలిస్తున్నారు.రుణయాపుల ద్వారా అప్పుల తీసుకున్న వారు మీ ఇంట్లో కుటుంబ సభ్యులు గాని,తల్లిదండ్రులకు గాని,భార్యబిడ్డలకు గాని తెలియచేయాలి. ఒత్తిళ్లకు తలొగ్గి అఘాయిత్యాలు చోటుచేసుకోకుండా, రుణయాప్‌ల వారు ఒత్తిడి తెస్తే పోలీసు వారిని, సైబర్ క్రైమ్ వారిని, సంప్రదించి ఫిర్యాదు చేయాలి. రుణయాప్‌ల ద్వారా అప్పులు తీసుకోవడం మాని, ఆర్బిఐ నిబంధనల ప్రకారం పనిచేసే సంస్థలవద్ద మాత్రమే అప్పు తీసుకోవాలి. ఇంత సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఈ కాలంలో జాతీయ సైబర్ నేరాల ఫోరెన్సిక్ సేవలు, సైబర్ క్రైమ్ పోలీసులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఆన్‌లైన్ మోసాలను నియంత్రించడంలో పాత్రవహిస్తున్నారు.ప్రాణం ఉంటే అప్పుఈరోజు కాకపోతే రేపు కూడా తీర్చవచ్చు. కానీ ఆత్మస్థైర్యాన్ని కోల్పోయి, అఘాయిత్యాలు చేసుకోకుండా, మనోస్థైరంతో ఉండి మీ కుటుంబానికి బాసటగా నిలవండి.

# పోలండ్ ప్రధానిగా డొనాల్డ్ టస్క్ ప్రమాణం



**వార్సా, డిసెంబరు 14:** ఎనిమిదేళ్ల కన్సర్వేటివ్‌ల పాలన తర్వాత తొలిసారిగా పోలండ్‌లో కొత్తప్రధాన మంత్రి డొనాల్డ్ టస్క్ ఆయన కేబినెట్ బుధవారం బాధ్యతలు స్వీకరించింది. అధ్యక్షుడు వీరందరిచేత ప్రమాణస్వీకారం చేయించారు. యూరోపియన్ యూనియన్ సానుకూల ప్రభుత్వంగా వచ్చిన డొనాల్డ్ టస్క్ ప్రభుత్వం ఇకపై పోలండ్ ఆర్థిక వృద్ధికి బాటలు వేస్తుందని పేరొనకంటున్నారు. తొమ్మిదేళ్లపాటు ప్రతిపక్షంలో కొనసాగిన టస్క్ ఇపుడు అధికార పగ్గాలుచేపట్టారు. ఈ సందర్భంగా అమెరికా విదేశాంగమంత్రి ఆంటోని బ్లింకెన్, జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్ వంటి యూరోపియన్ నేతలందరూ టస్క్‌ను అభినందించారు.

యూరోపియన్ యూనియన్‌లో మరోసారి పోలండ్ కీలక కేంద్రం కాగలదని పోలండ్ ఇకపై యూరోపియన్ యూనియన్‌తోపాటు పోలండ్ జర్మన్ సంబంధాలను కూడా మరింత మెరుగుపరుస్తుందని షోల్జ్ ఆశాభావం వ్యక్తంచేసారు. గత అక్టోబరు 15వ తేదీ జరిగిన ఎన్నికల్లో కొన్ని చిన్న పార్టీలు ఒకగ్రూపుగా ఏర్పడి వేరువేరు టికెట్లపై పోటీచేసి గెలిచినా టస్క్ నాయకత్వానికి మద్దతు పలికారు. దేశంలో అడుగంటిపోయిన న్యాయం, చట్టాలను మళ్లీ పునరుద్ధరించి ప్రజాస్వామ్య వ్యవస్థను కట్టుదిట్టంచేస్తామని వీరంతా పేర్కొన్నారు. ముందు రోజే టస్క్ ప్రభుత్వం విశ్వాస తీర్మానం ఆమోదం పొందింది. ఉక్రెయిన్‌కు మద్దతు ఉంటుందని, ఇతర మిత్రదేశాలతో మన సంబంధాలు మరింత ధృఢం అవుతాయని టస్క్ ఈసందర్భంగా పేర్కొన్నారు. కన్సర్వేటివ్‌ప్రభుత్వ సన్నిహితుడే అయిన దేశ అధ్యక్షుడు ఆంద్రెజ్ దుడా కేబినెట్ మొత్తంచేత ప్రమాణం చేయించారు. ఇప్పటికే ప్రభుత్వ ఏర్పాటు ఆలశ్యమయిందని చెప్పారు. యూరోపియన్ దేశాలతోసత్సంబంధాలుకొనసాగిస్తామని, అలాగేదేశంలో ప్రస్తుతం సమస్యాత్మకంగా మారిన వలసల ప్రవాహాన్ని అరికడతామని చెప్పారు. మధ్య ప్రాచ్యదేశాల నుంచి యూరోపియన్ యూనియన్‌లోకి బెలారస్, పోలండ్ తూర్పువైపు సరిహద్దునుంచి అక్రమంగా చొరబడుతున్న సంగతి తెలిసిందే. యూరోపియన్ మిత్రులు జర్మనీ, ఉక్రెయిన్‌లతోపాటు ఇతర అన్ని దేశాలతోను సత్సంబంధాలుంటాయని అన్నారు. టస్క్ కేబినెట్‌లో మాజీ విదేశాంగ మంత్రి రెడెక్ సికోర్‌స్కీ మళ్లీ అదే మంత్రిపదవికి వస్తున్నారు. న్యాయ శాఖకు అదమ్ బోద్నార్‌ణు ఎంపికచేసారు. రక్షణమంత్రిగా వ్లావిస్లా కోసినియాక్ కామిష్‌ను నియమించారు.

నాటోలో పోలండ్ సభ్యత్వంక ఒనసాగిపుతోపాటు యూరోపియన్ యూనియన్‌తో సత్సంబంధాలను నెలకొల్పడంలో కోసినియాక్ విశేష కృషిచేసారు. సాంస్కృతిక మంత్రిగా బార్లోమిజ్ సీంకీవిక్జ్ నియమితులయ్యారు. మాజీ అంతర్గత వ్యవహారాల మంత్రిగా కూడా పనిచేసారు. నోబెల్ సాహిత్య బహుమతి గ్రహీత క్వవో వాడిస్ రచయిు హెన్రీ సీంకివిక్జ్‌మనుమడే ప్రస్తుత సాంస్కృతిక మంత్రి. రాజకీయ నియంత్రణనుంచి మీడియాకు స్వేచ్ఛను కల్పించడమే తన మొదటి బాధ్యతగా పనిచేస్తానని ఆయన వెల్లడించాడు.



## లోక్‌సభ కేసు నిందితులకు
# ఏడురోజుల పోలీస్ కస్టడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** లోక్‌సభలోకి ప్రవేశించడం, పార్లమెంటు బయట నిరసన ప్రదర్శనలు నిర్వహించిన మొత్తం నలుగురు నిందితులను ఏడురోజులపాటు పోలీస్ కస్టడీకి అనుమతించారు. భద్రతా లోపాలను ఎత్తిచూపించిన ఈఘటనతో మొత్తం పోలీస్ విభాగం అప్రమత్తం అయింది. నిందితులందరినీ ఏడురోజులపాటు పోలీస్ కస్టడీకి కోరుతూ పోలీసులు దాఖలుచేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి అనుమతించారు. సాగర్‌శరనమ, డి.మనోరంజన్‌లను లోక్‌సభలో అదుపులోకి తీసుకోగా, నీలమ్ దేవి,అమోల్ షిండేలను పార్లమెంటు బయట అరెస్టుచేసారు. వీరిని మరింత సమగ్రంగా విచారణచేసేందుకు ఏడురోజులపాటు కస్టడీకి ఇవ్వాలని కోరారు. నలుగురినీ చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టంతోపాటు ఐపిసిలోని వివిధ సెక్షన్ల కింద అరెస్టుచేసారు. ప్రత్యేక న్యాయమూర్తి హార్‌దీప్‌కౌర్ ఎదుట నిందితులను హాజరుపరిచారు. పోలీసులు 15రోజులు కస్టడీ కోరగా న్యాయమూర్తి కేవలం వారం రోజులపాటు మాత్రమే కస్టడీకి ఆదేశించారు. నిందితులు పొగ గొట్టాలను వారి షూలలో నిక్షిప్తంచేసుకుని వచ్చారని, రెండుజతల షూలను లక్నోలో కొనుగోలు చేసి ఇక్కడకు తెచ్చారని పోలీసులు కోర్టులో నివేదిక ఇచ్చారు. పొగ గొట్టాలను ముంబయిలో కొనుగోలు చేసారని, నిందితులు కొన్ని కరపత్రాలనుకూడా తమ వెంట తెచ్చారని పోలీసులు న్యాయమూర్తికి నివేదించారు. కోర్టులో పోలీసులు తమ వాదనను వినిపిస్తూ వీరంతా కలిసి ఒక భారీ సంఘటనకు పాల్పడాలన్న ఉద్దేశ్యంతోనే లోక్‌సభలోకిప్రవేశించారని, సందర్శకుల పాస్‌లు ఇద్దరికే ఉన్నందున వారుమాత్రమే లోపలికి వచ్చారని, మిగిలిన ఇద్దరు బయటనే నిరసన తెలిపారని, వీరి అసలు ఉద్దేశ్యం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే వీరికి ఏదైనా ఉగ్రసంస్థతో లింకులు ఉన్నాయా అన్న కోణం నుంచి కూడా దర్యాప్తుచేయాల్సి ఉందని వివరించారు. పార్లమెంటుకు వచ్చేముందు వారి సన్నిహితుడు విశాల్ ఇంట్లోనే బసచేసారని, ఆతడిని కూడా గురుగ్రామ్‌లో అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ సంఘటనకు మాస్టరమైండ్ లలిత్‌ఝా ప్రస్తుతం పరారీలో ఉన్నారన్నారు.

# ఓబ్రియెన్‌పై సస్పెన్షన్ వేటు

**న్యూఢిల్లీ,డిసెంబరు14:** నిన్న లోక్‌సభలో జరిగిన ఘటనపై చర్చ జరగాలని విపక్షాలు పట్టుబట్టడంతో రాజ్యసభ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. దీనిలో భాగంగా తృణమూల్ ఎంపీపై ఈ సెషన్ మొత్తానికి వేటు పడింది. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరిక్ ఓబ్రియెన్ పై రాజ్యసభలో సస్పెన్షన్ వేటు పడింది. గురువారం నుంచి ఈ శీతాలకాలం సేషన్ ముగిసేవరకు ఆయన్ను సస్పెండ్ చేస్తున్నట్లు ఎగువ సభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు.

రాజ్యసభ నిబంధనలు ఉల్లంఘించడం, వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేయడం, క్రమశిక్షణా రాహిత నయంగా వ్యవహారించడం, ఛైర్మన్‌తో వాదనకు దిగడం వంటి ప్రవర్తనే వేటుకు కారణమని జగదీప్ ధన్‌ఖడ్ పేర్కొన్నారు. నిన్న మధ్యాహ్నం ఇద్దరు వ్యక్తులు విజిటర్స్ గ్యాలరీ నుంచి లోక్‌సభలోకి దూకడంతో సభలో తీవ్ర అలజడి చెలరేగింది. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీనిపై చర్చ జరగాలి గువారం సభలో ఓబ్రియెన్ డిమాండ్ చేశారు. ఇది సభలో గందరగోళానికి దారితీసింది. దీనిపై ధన్‌ఖడ్ ఆగ్రహానికి గురయ్యారు. 'డెరెక్ వెంటనే సభ నుంచి బయటకు వెళ్లిపోవాలి. సభ నిబంధనలను గౌరవించనని ఆయన చెప్పారు. ఇది తీవ్రమైన ఉల్లంఘన, ఇది సిగ్గుచేట్లు అని ఎంపీపై సస్పెన్షన్ వేటు వేస్తూ ఛైర్మన్ ప్రకటించారు.



## షాహీ ఈద్గాలో సర్వేకు
# అలహాబాద్ హైకోర్టు ఆదేశాలు

**అలహాబాద్,డిసెంబరు 14:** శ్రీకృష్ణ జన్మభూమి కేసులో అత్యంత కీలకమైన పరిణామం చోటు చేసుకుంది.మధురలోని షాషీ ఈద్గా కాంప్లెక్స్‌లో సర్వే నిర్వహించేందుకు అలహాబాద్ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హిందూ పక్షం 'శ్రీ కృష్ణ విరాజ్‌మాన్' తరఫున దాఖలైన పిటిషన్ పరిశీలించి కమిషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం కీలకమైన ఆదేశాలను జారీ చేసింది. ముగ్గురు న్యాయవాదాలను కమిషనర్లుగా నియమిస్తూ కోర్టునిర్ణయించింది. వివాదస్పద మసీద్ కాంప్లెక్స్‌లో సర్వే చేపట్టాలంటూ అలహాబాద్ హైకోర్టు సింగిల్ బెంచ్ జస్టిస్ మయాంక్ కుమార్ జెన్ ఆదేశాలు జారీ చేశారు. 'శ్రీకృష్ణ విరాజ్ మాన్' తరఫున దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపి ఈ ఆదేశాలు ఇచ్చారు. ఈ కేసుకు సంబంధించి మధుర డిస్టిక్ కోర్టు నుంచి బదిలీ అయిన మొత్తం 18 పిటిషన్లను హైకోర్టు పరిశీలించింది. మధుర డిస్ట్రిక్ట్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న పిటిషన్లు అన్నింటినీ అందించాలని హైకోర్టు కోరింది. షాహీ ఈద్గా మజీద్ కాంప్లెక్స్‌లో అడ్వకేట్ కమిషనర్‌తో సర్వే చేయించాలంటూ తాము దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు అనుమతించినందని హిందూ పక్షం తరఫున వాదనలు వినిపించిన విష్ణు శంకర్ జైన్ చెప్పారు. సర్వేలో అనుసరించాల్సిన పద్ధతులను ఈ నె 18న ఖరారు చేయనున్నట్లు వెల్లడించారు. ఇదిలా వుండగా.. తీర్పు రానుండడం చాలామంచి విషయమని, సర్వే చాలా కీలకమవుతుందని అయోధ్యలోని శ్రీరామ్ జన్మభూమి ఆలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ గురువారం ఉదయం వ్యాఖ్యానించారు. సర్వేలో వాస్తవాలు బయటపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# లోక్‌సభ ఘటనలో ఎనిమిది మంది సస్పెన్షన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** భద్రతా వైఫల్యం వల్లనే ముందురోజు లోక్‌సభలోకి ఇద్దరు ఆగంతకులు ప్రవేశించి పొగ గొట్టాలను వదిలారన్న అభియోగాలపై లోక్‌సభ సచివాలయం ఎనిమిది మంది సిబ్బందిని సస్పెండ్‌చేసింది. 2001లో జరిగిన ఉగ్రదాడి సరిగ్గా 22 ఏళ్ల తర్వాత అదేరోజున లోక్‌సభలో ఈసంఘటన జరగడం తీవ్ర ఆందోళనకు దారితీసిన సంగతి తెలిసిందే. సస్పెండ్ అయిన వారిలో రాంపాల్, అరవింద్, వీర్‌దాస్, గణేశ్, అనిల్, పరదీప్, విమిత్ నరేందేలు ఉన్నారు. ఢిల్లీ పోలీసులు మొత్తంగా ఆరుగురు నిందితులపై కేసునమోదుచేసింది. వీరిలో ఐదుగురిని ఇప్పటికే అదుపులోకి తీసుకుంది.

నలుగురిని కోర్టుకు హాజరుపరచగా వారిని ఏడురోజుల పోలీస్ కస్టడీకి అనుమతించారు. నిందితులందరిపైనా చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద, ఐపిసి వివిధ సెక్షన్లకింద కేసులునమోదుచేసారు. లోక్‌సభలోకి ఆగంతకుల చొరబాటు సంఘటనతో గురువారం నుంచి కఠినమైన చర్యలుచేపట్టారు. పార్లమెంటు భవనం వద్ద సమగ్ర తనిఖీలుచేస్తారు. పోలీసులు, స్టాఫ్, పార్లమెంటు సెక్యూరిటీ సమగ్ర తనిఖీల తర్వాతనే అనుమతిస్తారు.

అలాగే ఎంపిలు పాస్‌లు జారీచేయడంపైనా స్పీకర్ ఓంబిర్లా నిలిపివేత ఉత్త ర్వులు జారీచేసారు. పార్లమెంటు కాంప్లెక్స్‌కు కొన్ని మీటర్ల దూరంలో ఉన్న రవాణాభవన్‌వద్దకూడా సెక్యూరిటీని ముమ్మరంచేసారు. అకనకడినుంచే బారికేడ్లు, చెకింగ్‌పాయింట్లు మొదలయ్యాయి. కృషిభవన్, ఇతర ప్రభుత్వశాఖలవద్ద కూడా ఈ బందోబస్తు ఏర్పాట్లు జరిగాయి. మంత్రిత్వశాఖల అధికారులు, మంత్రుల పిఎలు ఇతర సిబ్బందిని కూడా పార్లమెంటు ఆవరణలోని అనుమతించలేదు. ఎంపిలు మాత్రమే వచ్చే మకర్‌ద్వార్‌నుంచి వీరికి అనుమతులు నిషేధించారు. శార్దూల్‌ద్వార్‌గుండా లోపలికి రావాలని వారిని ఆదేశించారు.

# నిష్పాక్షిక దర్యాప్తు జరపాలి
## - సాగర్ శర్మ తల్లి ఆవేదన



**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** పార్లమెంట్ భద్రతా వైఫల్యం ఘటనపై నిందితుడు సాగర్ శర్మ తల్లి స్పందించారు. ఈ ఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు జరగాలని ప్రధాని నరేంద్రమోడీని కోరారు. తన కుమారుడు అమాయకుడని, తప్పుదోవ పట్టించి, కుట్రలో ఇరికించారని ఆరోపించారు. సాగర్ దేశ భక్తి గల వ్యక్తిఅని చెప్పారు. 'స్నేహితున్ని కలవడానికి ఢిల్లీకి వెళుతున్నట్లు చెప్పాడు. రెండ్రోజుల్లో వస్తానని అన్నాడు. నా కొడుకుని ఎవరో కుట్రలో ఇరికించారు. ఆటో నడిపేవాడు. నాకున్నది ఒక్కగానొక్క కొడుకు. వాడే నా ఆధారం. ప్రతి రోజు దాదాపు రూ.500 వరకు సంపాదించేవాడు. చాలా అమాయకుడు. మంచి వ్యక్తిత్వం గలవాడు. దేశం పట్ల ఎప్పుడు భక్తిభావంతో ఉండేవాడు. ఇలాంటి పనులు ఎప్పుడు చేయదు. ఎవరో అతనికి ఇవన్నీ నూరిపోశారు. కుట్రలో ఇరికించారు' అని సాగర్ తల్లి రాణిశర్మ అన్నారు. కేసులో నిష్పక్షపాత దర్యాప్తు జరగాలని సాగర్ సోదరి మహిశర్మ కోరారు. తన సోదరున్ని ఈ కేసులో ఇరికించిన వారిని కఠినంగా శిక్షించాలి అని ప్రధాని మోడీకి విన్నవించారు. నాసోదరుడు ఇంటర్ వరకు చదువుకున్నాడు. మంచి దేశ భక్తుడు. దేశ అభివృద్ధి గురించి మాట్లాడేవాడు. ఆగస్టు 15కు ఆటోపై మూడు రంగుల జెండా పెట్టుకునేవాడు అని సాగర్ సోదరి మహి శర్మ తెలిపింది. అయితే నిందితులందరూ సోషల్ మీడియా పేజీ 'భగత్ సింగ్ ఫ్యాన్ క్లబ్'తో సంబంధం కలిగి ఉన్నారని పోలీసులు తెలిపారు.

## కీలక 'కుట్రదారుడు'
# లలిత్ ఎక్కడ?

**న్యూఢిల్లీ,డిసెంబరు 14:** పార్లమెంట్‌లో అలజడి దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈఘటనపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. విచారణలో భాగంగా కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.18 నెలలుగా ఈ ఘటనకు ప్లాన్ చేసినట్లుసమాచారం. మొత్తంవ్యవహారంలో కోల్‌కతాకు చెందిన లలిత్ ఝాను కీలక కుట్రదారుగా అనుమానిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఘటనకు 'డిసెంబరు13 'డేట్ ఫిక్స్'చేసింది కూడా ఇతడేనని తెలుస్తోంది. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైన లలిత్ పరారీలోనే ఉన్నాడని, అతని కోసం విస్తృతంగా గాలిస్తున్నట్లు వెల్లడించాయి. రాజస్థాన్ -హారియాణా సరిహద్దులోని నిమ్రానాలో లలిత్ చివరి లోకేషన్ గుర్తించినట్లు తెలిపాయి. నిందితులకు ఉగ్ర సంస్థలతో సంబంధం ఉన్నట్లు ఇప్పటి వరకు తేలలేదని చెప్పాయి.'విప్లవ భావజాలం కలిగిన నిందితులు దేశం దృష్టిని తమవైపు ఆకర్షించేందుకు గానూ ఈ దుస్సాహసానికి పాల్పడ్డారు. తొలుత సోషల్ మీడియాలో పరిచయమైన వీరంతా .. అనంతరం ఫేస్‌బుక్‌లో ఓ ఫ్యాన్ పేజీలో చేరారు. లలిత్ సాగర్ శర్మ, మనోరంజన్‌లు గతేడాది మైసూర్‌లో కలుసుకున్నారు. అక్కడే వారు పార్లమెంటులోకి చొరబడేందుకు ప్రణాళిక రూపొందించారు. అనంతరం నీలం, అమోల్‌లను ఇందులో చేర్చుకున్నారు. లలిత్ ఝా ఈ బృందానికి నాయకత్వం వహించారు. 'జులైలో మనోరంజన్ ఢిల్లీకి వచ్చి, ఓ ఎంపీ పేరిట జారీ చేసిన విజిటల్ పాస్‌పై పార్లమెంట్ లోపలికి వెళ్లాడు అక్కడ బూట్లను తనిఖీ చేయడంలేదని గుర్తించాడు. అనంతరం డిసెంబర్ 10న ఐదుగురిని కలుసుకుని గురుగ్రామ్ లోని విశాల్ శర్మ ఇంట్లో బసచేశారు. లలిత్, మిగతా నలుగురు కలిసి పార్లమెంటుకు వచ్చాడు. వారిలో ఇద్దరికే పాస్ లభించడంతో .. సాగర్, మనోరంజన్‌లు లోపలికి ప్రవేశించారు. నీలం, అమోల్‌లు గేటువద్ద ఉన్నారు. అంతకు ముందే నలుగురి ఫోన్‌లను లలిత్ తీసుకున్నారు. మరోవైపు ఘటనాస్థలంలో స్ప్రే చేసి రంగు డబ్బాలను అమోల్.. మహారాష్ట్రలోని కల్యాణ్ నుంచి తీసుకొచ్చాడ్ను అని చెప్పాయి. ఘటనకు సంబంధించిన వీడియోను లలిత్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

# 'ఆర్టికల్ 370 రద్దు' తీర్పుపై చైనా అక్కసు

**బీజింగ్, డిసెంబరు 14:** జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన 'ఆర్టికల్ 370' రద్దు రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు వెలువరించిన విషయం విదితమే. దీనిపై చైనా తన అక్కసు వెళ్లగక్కింది. అంతేకాకుండా లధఖ్ ఏర్పాటును తాము గుర్తించట్లేదంటూ నోరు పారేసుకుంది. చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ తాజాగా మీడియా వద్ద 'ఆర్టికల్ 370' అంశాన్ని ప్రస్తావించారు. 'లధఖ్‌ను భారత్ ఏకపక్షంగా కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేసింది. దీని మేం గుర్తించట్లేదు. ఆ తీర్పు చైనా-భారత్ సరిహద్దు పశ్చిమ భాగ వాస్తవ స్థితిని మార్చలేదు.

ఆ ప్రాంతం ఎప్పటికీ మా భూభాగమే' అంటూ ఆమె వ్యాఖ్యానించారు. అంతకుముందు కూడా చైనా ఈ విషయంపై స్పందిస్తూ పాక్ వాదనకు వంతపాడిన విషయం విదితమే. 'ఆగస్టు 5, 2019లో భారత్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాలను అంతర్జాతీయ చట్టం గుర్తించలేదు. దీనికి సమర్థిస్తూ భారత సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పునకు అంతర్జాతీయంగా చట్టపరమైన విలువ లేదు' అంటూ పాక్ కారుకూతలు కూసింది. వీటిని సమర్థిస్తూ చైనా వ్యాఖ్యలు చేసింది.

'భారత్-పాక్‌ల మధ్య ఎంతో కాలంగా ఈ వివాదం కొనసాగుతోంది. ఇరు దేశాలు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలు, ద్వైపాక్షిక ఒప్పందాల ప్రకారం శాంతియుత మార్గంలో చర్చల ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవాలి. కశ్మీర్ విషయంలో చైనా వైఖరి స్పష్టంగా ఉంది' అంటూ చైనా తన వక్రబుద్ధిని బయటపెట్టింది.

## లోక్‌సభలో అలజడి ఘటన..
# మాస్టర్‌మైండ్ అతడే!

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ప్రజాస్వామ్య దేవాలయంగా పిలిచే పార్లమెంట్‌లో బుధవారం దుండగులు సృష్టించిన అలజడి యావత్ దేశాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసింది. ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు ముమ్మర దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విచారణలో నిందితుల గురించి కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. లోక్‌సభలో పట్టుబడిన మనోరంజన్ అనే వ్యక్తే ఈ ఘటన మొత్తానికి మాస్టర్ మైండ్ అని పోలీసు వర్గాలు గురువారం వెల్లడించాయి. మనోరంజన్, సాగర్ శర్మ, నీలమ్, అమోల్ శిందె, విశాల్, లలిత్‌అనే ఆరుగురు దుండగులు ఈ ఘటనకు పాల్పడిన విషయం విదితమే. ఇందులో మనోరంజన్, సాగర్‌శర్మ లోక్‌సభలోకి చొరబడగా, నీలమ్, అమోల్ శిందే పార్లమెంట్ భవనం వెలుపల గందరగోళం సృష్టించారు. ఈ నలుగురితో పాటు వీరికి సహకరించిన విశాల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోగా లలిత్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఈ ఘటన మొత్తానికి మాస్టర్ మైండ్ మనోరంజనే అని పోలీసు వర్గాలు తాజాగా వెల్లడించాయి. కర్ణాటకలోని మైసూరుకు చెందిన మనోరంజన్, ఒక ఎంపి నుంచి పార్లమెంట్‌లో ప్రవేశానికి పాస్ తీసుకున్నాడు. సాగర్ శర్మను తన స్నేహితుడిగా పేర్కొంటూ అతడికీ పాస్ ఇప్పించాడు. అతడి పిలుపుతోనే మిగతా వారు కూడా ఈ ఆందోళనలో పాల్గొన్నారని పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. ఈ యేడాది జరిగిన బడ్జెట్ సమావేశాల సమయంలో మనోరంజన్ పార్లమెంట్ వద్ద రెక్కీ నిర్వహించినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. మనోరంజన్ తీరు నక్సల్స్ భావజాలంతో పోలి ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఈ ఘటన సమయంలో లలిత్ కూడా పార్లమెంట్ ప్రాంగణంలోనే ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పార్లమెంట్ సమీపంలో నీలమ్ అమోల్ ఆందోళన చేస్తుండగా ఆ విడియోను లలిత్ ఫోన్లో రికార్డు చేసినట్లు తెలిసింది. భద్రతా సిబ్బంది వారిన పట్టుకోగానే నిందితులందరి ఫోన్లతో లలిత్ అక్కడి నుంచి పరారైనట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ఆవిడియోను పశ్చిమబెంగాల్‌కు చెందిన ఓ ఎన్జీవో సభ్యురాలికి పంపినట్లు సమాచారం. సదరు ఎన్జీవో సభ్యురాలు ఓ మీడియాతో మాట్లాడుతూ, గతంలో లలిత్ మా ఎన్జీవోతో కలిసి పనిచేశాడు. పార్లమెంట్ వద్ద ఆందోళనలకు సంబంధించి నాకు వాట్సాప్‌లో ఓ విడియో షేర్ చేశాడు. దాన్ని వైరల్ చేయమని మెసేజ్ చేశాడు అని వెల్లడించారు.




## రూ. 7033 కోట్ల తుఫాన్
# సాయం అందించండి
### కేంద్రాన్ని కోరిన తమిళ సిఎం స్టాలిన్

**చెన్నై, డిసెంబరు 14:** మిచౌంగ్ తపానుకారణంగా రాష్ట్రానికి అపారనష్టం కలిగిందని, తాత్కాలిక సాయం కింద 7033 కోట్లరూపాయలు అందించాలని, శాశ్వతప్రాతిపదికన కేంద్ర ప్రభుత్వం 12, 659 కోట్లు మంజూరుచేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కేంద్రానికి ప్రతిపాదనలు పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సాయం కింద 5060 కోట్లు అందించాలని ఇప్పటికే కోరింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రాష్ట్రంలో గతవారంలో పర్యటించి తుపానుకు దెబ్బతిన్న ప్రాంతా లను పర్యటించారు. ఆసమయంలోనే ముఖ్యమంత్రి స్టాలిన్ రాష్ట్రప్రభుత్వం మరొక సమగ్ర నివేదికనురూపొందించి పంపిస్తుందని ప్రకటించారు. పూర్తిస్థాయిలో అధ్యయనం జరిగాక సమగ్ర నివేదికలు రూపొందించి కేంద్రానికి పంపించామని, అందువల్లనే శాశ్వతసాయం కింద 12,659 కోట్లు, తాత్కాలిక తక్షణ సాయం కింద 7033 కోట్లరూపాయలు ఇవ్వాలని స్టాలిన్ విజ్ఞప్తిచేసారు. మిచౌంగ్ తుపానుతో తమిళనాడులోని సుమారు తొమ్మిదికోస్తాజిల్లాలో అతలాకుతలం అయిన సంగతి తెలిసిందే. చెన్నై మహానగరం మొత్తం వర్షపునీటమునిగిపోయింది. మోకాలిలోతు నీటిలో వాహనాలు వెళుతున్న విడియోలు సోషల్ మీడియాలో వెల్లువలా వచ్చాయి. వేలాదిమంది నిరాశ్రయులు కాగా, మొత్తం 19 మందికిపైగా చనిపోయారు. అర్హులైన వారందరికీ పరిహారాన్ని రెట్టింపుచేసిన స్టాలిన్ కేంద్రసాయం కూడా ఇతోధికంగా అందచేయాలని రాష్ట్రపర్యటనకు వచ్చిన రక్షణ మంత్రిరాజ్‌నాథ్‌సింగ్ ద్వారా కేంద్రానికి విజ్ఞప్తిచేసారు.

# వెనిజులాలో హైవేపై ఘోర ప్రమాదం
## 17 వాహనాలు ఢీకొన్న ఘటనలో 16 మంది మృతి

**కారకాస్, డిసెంబర్ 14:** వెనిజులాలో హైవేపై చోటుచేసుకున్న ఘోర రోడ్డుప్రమాదం 16 మందిని బలి తీసుకుంది. జాతీయ రహదారిపై వెళుతున్న ఓ ట్రక్కు భీభత్సానికి అక్కడ హృదయవిదారక దృశ్యాలు కనిపించాయి. ఈ ఘటనలో మరికొంత మంది గాయపడగా వారిలో కొందరు తీవ్ర విషమ పరిస్థితిలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఒక ట్రక్కు కారణంగా 17వాహనాలు ఒకదానిని ఒకటి ఢీకొనడంతో భారీ ప్రమాదం జరిగింది. వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీకొట్టుకోవడంతో భారీగా మంటలు చెలరేగాయి. వెనిజులాలోని స్థానిక మీడియా తెలిపిన వివరాల ప్రకారం స్థానికంగా ఉన్న ఓ హైవేపై ఈ ప్రమాదం సంభవించింది. మొదట ఓ ట్రక్కు అతివేగంగా వెళుతూ ముందు ఉన్న బస్సును, కార్లను ఢీకొట్టింది. దీంతో ఆ హైవేపై ఒక్కసారిగా ఏం జరుగుతుందో వాహనాల్లో ఉన్న వారికి అర్థం కాలేదు. ఈ ప్రమాదంలో ఒక బస్సు, పలుకార్లు సహా మొత్తం 17 వాహనాలకు మంటలు అంటుకున్నాయి. చూస్తుండగానే వాహనాలన్నీ కాలి బూడిద అయ్యాయి. దీంతో ఆ వాహనాల్లో ఉన్న ప్రయాణికులు మృత్యువాత పడ్డారు. బయటికి రాలేక లోపల మంటల్లో చిక్కుకుని చనిపోయారు. అయితే ఇప్పటివరకు ఈ ప్రమాదంలో 16 మంది మృతిచెందారని స్థానిక అధికారులు తెలిపారు. పదుల సంఖ్యలో ప్రజలు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. అందులో మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది, వైద్య సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని అంబులెన్స్‌లలో సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం ఇతర ఆసుపత్రులకు పంపించారు. ఇక చనిపోయిన మృతదేహాలను బయటికి తీసి మార్చురీలకు తరలించారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



# స్పీకర్ ఓంబిర్లాను కలిసివివరణ ఇచ్చిన ఎంపి

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** లోక్‌సభలో చొరబడిన ఆగంతకులకు పాస్‌ల మంజూరుకు సిఫారసుచేసిన బిజెపి ఎంపి ప్రతాప్‌సింహా తన వివరణ ఇచ్చేందుకు బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసారు. మైసూరు ఎంపి అయిన ప్రతాప్ నిందితుల్లో ఒకరి తండ్రి తనను పార్లమెంటు చూసేందుకు విజిటర్ పాస్ ఇప్పించాలని సంప్రదించారని వెల్లడించారు. తనకుమారుడు కొత్త పార్లమెంటు భవనం చూడాలని పదేపదే కోరుతున్నాడని, అందువల్ల పాస్ ఇప్పించాలని కోరినట్లు తెలిపాడు. కుమారుడు సాగర్‌శర్మ ఎంపి పిఎతో టచ్‌లోనే ఉంటూ తరచూ పాస్‌లకోసం కోరుతూ వచ్చాడని ఎంపి స్పీకర్‌కు వివరించారు. అప్పుడే లోక్‌సభ ఎంపిగా తాను సందర్శకుల పాస్‌లు మంజూరుచేయాలని సిఫారసులేఖ ఇచ్చానన్నారు. అంతకుమించిన వివరాలు ఏమీ తనకు తెలియదని పూర్తి వాస్తవాలను వెల్లడి స్తున్నట్లు ఎంపి ప్రతాప్‌సింహా తెలిపారు. నింది తుల్లో ఇద్దరు సాగర్‌శర్మ, మనోరంజన్ లోక్‌సభ విజిటర్స్ పాస్‌లసాయంతో గ్యాలరీలో కూర్చుని ఒక్కసారిగా సభలోకి దూకి పసుపురంగు పొగవచ్చే ఏరోసాల్ కేన్‌లను వదిలారు. ఆ తర్వాత పార్లమెంటు సభ్యులు వారిని చుట్టుముట్టి భద్రతా సిబ్బందికి అప్పగించిన సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## బిజెపి ఎమ్మెల్యే ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, హామీల అమలు జరిగే వరకు ప్రజల పక్షాన నిలబడతామని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీ సమావేశాలు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతిభవన్‌ను స్టడీసర్కిల్‌గా మారుస్తామని హామి ఇచ్చి మరిచారన్నారు. రైతు బంధులో కోత విధించడం సరికాదన్నారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ముందు ప్రమాణం చేయమని ముందే చెప్పామని, ఆ మాటకు కట్టుబడి ఉన్నామన్నారు.

# ఆరు గ్యారెంటీలకు నిధులు ఇటలీ నుంచి తెస్తారా?

## ఫ్లోర్ లీడర్ ఎవరనేది పార్టీ నిర్ణయిస్తుంది: సిఎం రేవంత్‌ను ప్రశ్నించిన రాజాసింగ్

**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఎమ్మెల్యేలు ప్రమాణ చేసిన అనంతరం మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలుకు నిధులు ఎక్కడి నుంచి తెస్తారు? అంటూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇటలీ నుంచి తెస్తారా? లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నుంచి తెస్తారా? అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వంతో తమ యుద్ధం మొదలైందన్నారు. కాంగ్రెస్, మజ్లీస్ ఒక్కటేనని విమర్శించారు. అక్బరుద్దీన్ ఓవైసి ముందు తాము ఎట్టి పరిస్థితుల్లో ప్రమాణం చేసేది లేదని, ఆ మాటలకు కట్టబడి పూర్తిస్థాయి వచ్చిన తరువాత ప్రమాణం చేసినట్లు తెలిపారు. 15 నిమిషాలు ఆగితే హిందువులను చంపేస్తానని చెప్పి వ్యక్తి నాయకత్వంలో ప్రమాణం చేయమని చెప్పామన్నారు. బిజెపి నుంచి అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఎవరు అనేది పార్టీ నిర్ణయిస్తుందన్నారు. మంచి వ్యక్తికే బాధ్యత అప్పగిస్తుందన్నారు. ఫ్లోర్ లీడర్ ఎవరైనా ఎనిమిది మంది ఎమ్మెల్యేలం కలిసే పని చేస్తామని స్పష్టం చేశారు. తాను ప్రభుత్వాన్ని కూల గొడతానని అనలేదని, ఆ పార్టీ నేతలే అసంతృప్తితో ఉన్నారని వ్యాఖ్యానించారు. పార్టీ ఆదేశిస్తే ఎంపిగా పోటీ చేసేందుకు తాను సిద్దంగా ఉన్నానంటూ తన మనసులో మాటను బయటపెట్టారు.

# సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

## సీఎం రేవంత్ రెడ్డికి ఎస్‌టియు టిఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎస్‌టియూ టీఎస్ విజ్ఞప్తి చేసింది. ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వత్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సదానంద్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి తోపాటు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి శుభాకాంక్షలు చెప్పి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా 317 జీవో ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతులు కల్పించి, బదలీల ప్రక్రియ చేపట్టాలని కోరారు. నేటికి చాలా జిల్లాల్లో ఉపాధ్యాయుల ఖాతాలలో జీతాలు జమ కాలేదని, ప్రతినెలా ఒకటో తేదిన జీతాలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులను వెంటనే క్లిరన చేయాల్సిందిగా సీఎంకి, డిప్యూటీ సీఎంకి విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. అలాగే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, స్కావెంజర్లను నియమించాలని కోరారు. వినూత్న కార్యక్రమాల పేరుతో పాఠశాలల్లో అమలౌతున్న తొలిమెట్లు, ఉన్నతి వంటి కార్యక్రమాలను రద్దు చేయాలని వారు కోరారు.

# జెఇఇ అడ్వాన్స్‌డ్‌కి 13పట్టణాల్లో పరీక్షా కేంద్రాలు

## ఈ యేడాది 2.50 లక్షల మందికి అవకాశం, మే 26న పరీక్ష

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ) అడ్వాన్స్‌డ్‌కు ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రంలో 13 పట్టణాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించి జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను నిర్వహించే ఐఐటీ మద్రాస్ పరీక్షలను నిర్వహించే పట్టణాల జాబితాను విడుదల చేసింది. అందులో రాష్ట్రంలో 13 పట్టణాలను ఎంపిక చేసింది. జేఈఈ మెయిన్‌లో అర్హత సాధించిన వారిలో 2.50 లక్షల మందికి జేఈఈ అడ్వాన్స్‌డ్‌కి అవకాశం కల్పిస్తారు. అయితే ఈ ఏడాది జేఈఈ మెయిన్‌ను రెండు విడతల్లో నిర్వహించనున్నారు. మొదటి విడతను వచ్చే ఏడాది జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించి 12.30 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వారి ఫలితాలను ఫిబ్రవరి 12న ప్రకటిస్తారు. అనంతరం ఫిబ్రవరి 2 మార్చి 2 వరకు రెండు విడత జేఈఈ మెయిన్ పరీక్షల దరఖాస్తులను స్వీకరిస్తారు. రెండో విడత పరీక్షలు ఏప్రిల్ 1 నుంచి 15 వరకు నిర్వహించనున్నారు. వారి ఫలితాలను ఏప్రిల్ 25న ప్రకటిస్తారు. వీరిలో జేఈఈ అడ్వాన్స్‌డ్‌కి అర్హత సాధించిన వారికి మే 26న పరీక్షను నిర్వహిస్తారు.

ఆ పరీక్షకు సంబంధించి తెలంగాణలో హైదరాబాద్‌తోపాటు ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, కోదాడ, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నల్లగొండ, నిజామాబాద్, సత్తుపల్లి, సిద్ధిపేట, సూర్యాపేట, వరంగల్ పట్టణాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు జేఈఈ అడ్వాన్స్‌డ్‌ను నిర్వహిస్తున్న ఐఐటీ మద్రాస్ ప్రకటించింది. మే 26న ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు.

# ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలను చైతన్యవంతులను చేయాలి

## సమాచార శాఖపై మంత్రి పొంగులేటి సమీక్ష

**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలను చైతన్య వంతులను చేయడంతో పాటు సాంప్రదాయ ప్రచార మాధ్యమాలతో పాటు సోషల్ మీడియా వింగ్‌ను విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలని సమాచారశాఖ మంత్రి పొంగులేటి సుధాకర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురవారం సచివాలయంలో సమాచారశాఖ పనితీరుకు సంబంధించిన పలు అంశాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో సమాచారశాఖ కీలక పాత్ర వహించాలన్నారు. తెలంగాణ మాస పత్రికను మరింత ప్రామాణికమైన పత్రికగా తీర్చిదిద్దడంతో పాటు ఈ పత్రికను రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, ప్రజాప్రతినిధులకు, సామాన్య ప్రజానీకారానికి అందుబాటులోకి తేవాలన్నారు. ఈ సందర్భంగా ప్రింట్ మీడియా, అవుట్ డోర్ విభాగం చేపట్టిన కార్యక్రమాలపై సమీక్షించారు. జర్నలిస్టుల సంక్షేమ, క్షేత్రస్థాయిలో ప్రచార నిర్వహణపై దృష్టిసారించాలన్నారు. సమాచారశాఖ పనితీరును మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. సమాచారశాఖతో పాటు మీడియా అకామడీ చేపట్టిన కార్యక్రమాలపై సమాచారశాఖ కమిషనర్ అశోక్‌రెడ్డి పవన్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో సమాచారపౌరసం బంధాలశాఖ డైరక్టర్ రాజమౌళి, అదనపు డైరక్టర్ నాగయ్య, జాయింట్ డైరక్టర్లు జగన్, శ్రీనివాస్, వెంకటరమణ, డిప్యూటీడైరక్టర్లు మధుసూధన్, హాష్మి, రాజారెడ్డి, సురేష్, చీఫ్ ఇన్‌ఫర్‌మేషన్ ఇంజనీర్ రాధా కిషన్, ప్రాంతీయసమాచార ఇంజనీర్ జయరామ్‌మూర్తి, రాములు, అకౌంట్స్ అధికారి పద్మకుమారిలు పాల్గొన్నారు.

# 13 జిల్లా కోర్టులకు విడియో కాన్ఫరెన్స్ సదుపాయం: హైకోర్టు

**హైదరాబాద్, డిసెంబర్ 14 , ప్రభాతవార్త :** మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా న్యాయస్థానాల్లో కూడా మార్పులు, చేర్పులు జరుగుతున్నాయి. పేపర్‌లెస్ కోర్టులుగా మార్చేందుకు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే చర్యలు మొదలుబెట్టారు. ముందుగా హైకోర్టులో తాను కేసులను విచారించే ఫస్ట్ కోర్టును పేపర్ లెస్ కోర్టుగా మార్చారు. అంతేగాక ఆదాయపు పన్ను కేసులకు సంబంధించిన పిటిషన్లను కూడా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసే ప్రక్రియకు ఇప్పటికే శ్రీకారం చుట్టారు. తాజాగా పలు జిల్లా కోర్టుల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే సదుపాయాన్ని కల్పించారు. జిల్లా కోర్టుల సముదాయాల్లో ఉండే న్యాయసేవల సంస్థ ( లీగల్ సర్వీసెస్ అథారిటి ) కార్యాలయాల్లో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం కల్పించారు. అందుకు అవసరమైన పరికరాలను కూడా సమకూర్చారు. అదిలాబాద్, హైదరాబాద్‌లోని సిటి సివిల్ కోర్టు సముదాయం, సిటి స్మాల్ కాజెస్ కోర్టుల సముదాయం, మెట్రోపాలిటన్ సెషన్స్ సముదాయాలు, ప్రిన్సిపల్ సిబిఐ యూనిట్ , కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి, వరంగల్ కోర్టుల్లో ఈ సదుపాయం కల్పిస్తోంది. ఈ మేరకే హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనాన్ని వేగవంతం చేయండి

## మంత్రి పొన్నంకు టిజెఎంయూ వినతి

హైదరాబాద్, డిసెంబర్ 14, ప్రభాతవార్త : ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ప్రక్రియను వేగవంతం చేసేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు టీజేఎంయూ విజ్ఞప్తి చేసింది. గురువారం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, టీజెఎంయూ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ నేతృత్వంలో ప్రతినిధి బృందం అసెంబ్లీలో మంత్రి పొన్నంను కలిసి టీఎస్‌ఆర్టీసీ ప్రస్తుత పరిస్థితిపై వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్టీసీ విలీనం అంశంపై నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిందనీ, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరినట్లు తెలిపారు. అలాగే, ఆర్టీసీ నుంచి కార్మికులను రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ, ఆర్టీసీలో వెల్ఫేర్ కమిటీలను రద్దు చేసి వెంటనే యూనియన్లను అనుమతించాలని కోరినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ ఈనెల 18న చార్జి తీసుకుని అన్ని సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

# మంత్రి సీతక్క స్వగ్రామానికి బస్సు సౌకర్యం

## సంతోషంలో జగ్గన్నపేట, పత్తిపల్లి, పొట్లాపూర్ గ్రామస్థులు

## ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## వరంగల్ 2 డిపో మేనేజర్ సురేష్, ఏడిఎం జ్యోత్న



**ములుగు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్వగ్రామం జగ్గన్నపేటకు గురువారం బస్సు ప్రారంభమైంది. దీనితో జగ్గన్నపేటతో పాటు పత్తిపల్లి, పొట్లాపూర్‌తో పలు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ములుగు నుండి జగ్గన్నపేట గ్రామానికి ఆర్టీసీ బస్సు నడుస్తుండగా, ప్యాసింజర్లు సరిగా బస్సులో ఎక్కడంలేదని, దీనితో ఆర్టీసీకి నష్టం వస్తుందని, ఆర్టీసీ అధికారులు బస్సును రద్దు చేశారు. ఎన్నో సార్లు ప్రజలు ఈ రూట్‌లో బస్సును పునరుద్ధరించాలని కోరినప్పటికీ ఎవరు పట్టించుకోలేదు. దీనితో నిరాశ చెందిన ప్రజలు విధి లేక ఆటోలు, జీపులు, టాటా ఏసీలలో ప్రయాణం చేస్తుండే వారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస పార్టీ అధికారంలోకి రావడం, ములుగు ఎమ్మెల్యే సీతక్క గెలుపొంది, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. దీనితో స్పందించిన మంత్రి సీతక్క ఈ ప్రాంత ప్రజల సమస్యను దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ ఉన్నతాధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశంతో ఆర్టీసీ అధికారులు రూట్ సర్వే జరిపి గురువారం బస్సును పునరుద్ధరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేపట్టడం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలోని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం, బస్సు తమ గ్రామానికి రావడంతో మహిళలు అధిక సంఖ్యలో బస్సులో ఎక్కి ప్రయాణం చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. కాగా బస్సు హన్మకొండ నుండి ములుగు మీదుగా మదనపల్లి, జగ్గన్నపేట, చిన్న గుంటూరు పల్లి, పత్తిపల్లి, పొట్లాపూర్ గ్రామాలకు రోజుకు మూడు ట్రిప్పులు నడుస్తుందని డిఎం సురేష్, ఏడిఎం జ్యోత్న తెలిపారు, హన్మకొండలో ఉదయం 7 గంటలకు, 11.40 గంటలకు, సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభవుతాయని, రిటర్న్ జర్నీలో పొట్లాపూర్ నుండి ఉదయం 9.20 గంటలకు, మధ్యాహ్నం 2.10 గంటలకు, సాయంత్రం 6.50 గంటలకు ఉంటుందని వారు తెలిపారు. ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితమని, ప్రతి ఒక్కరు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# నల్లగొండ పార్లమెంట్ బరిలో ఉంటా

## నియోజకవర్గ అభివృద్ధి కోసమే కార్యాచరణ

## పంచాయతీ ఎన్నికలకు సిద్దంకమ్మని క్యాడర్‌కు పిలుపు

## భవిష్యత్ నిర్ణయం ఏదైనా కార్యకర్తల అభీష్టం మేరకే

## పిల్లి రామరాజు యాదవ్



గురువారం నల్లగొండలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పిల్లి రామరాజు యాదవ్

**నల్లగొండ అర్బన్, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** త్వరలో నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికలలో నల్లగొండ పార్లమెంట్ స్థానం నుండి బరిలో ఉంటానని ఎన్నికల బరిలో నిలిచిన నాటి నుండి నాకు వెన్నుదన్నుగా నిలిచిన కార్యకర్తలకు, ఓటర్లకు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నియోజకవర్గ ఇంచార్జి పిల్లి రామరాజు యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం నల్లగొండ పట్టణంలోని జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నల్లగొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యచరణపై చర్చించారు. ఈ సందర్భంగా పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ నేను పోటీలో ఉంటానని ప్రచారం మొదలు పెట్టి నాటి నుండి నా ప్రత్యర్థులైన ఇద్దరు నేను లొంగిపోతున్నాననే ఒక దుష్ప్రచారాన్ని మొదలు పెట్టి ప్రజల ఆలోచనను దారి మళ్లించడానికి ఆర్థిక లాబీయింగ్‌ను బలంగా ఎదుర్కొనలేక పోయనమనే నిర్ణయానికి వచ్చినామన్నారు. ఎవరు అధైర్య పడకండి మీ కోసమే ఉంటానని భరోసానిచ్చారు. మనం చేసిన పోరాటం గొప్ప పోరాటమన్నారు. ఓడిపోయినంత మాత్రనా కుంగిపోవాల్సిన అవసరం లేదు. ప్రజలు మనకు ఇచ్చిన బాధ్యత తీసుకొని ప్రజలలోనే నిలబడదాం అన్నారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పని చేయించాల్సిన బాధ్యత మనపై ఉన్నదన్నారు. నల్లగొండ నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నవి వాటిని పరిష్కరించడానికి కార్యచరణను రూపొందించుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొద్దాం అన్నారు. నేను బతికున్నంత కాలం నల్లగొండ నియోజకవర్గ ప్రజలను సేవచేయడం కోసమే పనిచేస్తానని హామీ ఇస్తున్నారు.

ఏ నిర్ణయం తీసుకున్నా మీ అందరి అభిప్రాయమే శిరోధార్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమం సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, నల్లగొండ జిల్లా జెఏసి చైర్మన్ పందుల సైదులు, నిరుద్యోగ జెఏసి జిల్లా చైర్మన్ పాల్వాయి రవి, మాజీ కౌన్సిలర్ అంతటి జ్యోతి సమాధానం, అల్లివేణు యాదవ్, ఎంపిటిసి సత్యవతి సుదాకర్‌రెడ్డి, కూతురు జాన్‌రెడ్డి, బుచ్చాల నాగరాజు గౌడ్, బొజ్జ పాండు, తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డను మళ్లీ పరిశీలిస్తాం: ఎన్‌డిఎస్‌ఎ

**హైదరాబాద్, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** మేడిగడ్డలో కుంగిన ప్రాంతాన్ని నీటిని పూర్తిగా తొలగించిన తరువాత వైఫల్యానికి గల కారణాలను కూలంకషంగా అధ్యయనం చేసేందుకు సమాచారమివ్వాలని కోరినా తెలంగాణ ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథార్టీ ఆగ్రహంతో ఉంది. జాతీయ అథార్టీ సిడబ్ల్యూసి అధికారుల బృందం మళ్ళీ పరిశీలించి వైఫల్యానికి దారి తీసిన కారణాలను మరింత లోతుగా తెలుసుకోవాలనుకొంటోంది. జాతీయ డ్యాం సేఫ్టీ అథార్టీ చట్టం ప్రకారం రాష్ట్రప్రభుత్వం సేఫ్టీ విషయంలో పరిశీలన చేసిన అంశాలను తప్పనిసరిగా కేంద్ర ఏజన్సీలకు నివేదించాల్సి వుంటుంది. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో జాతీయ అథార్టీ అధికారులు పరిశీలించిన తమ అభిప్రాయాలతో గతంలో నివేదిక అందజేశారు, డిజైను నిర్మాణం, నిర్వహణ, నాణ్యతా లోపాలు వైఫల్యానికి కారణమని కేంద్రజలశక్తి కార్యదర్శి మరో లేఖ లేఖ రాశారు. బ్యారేజి కుంగిన ప్రాంతంను నదీ ప్రవాహం రాకుండా వేరుచేసి అక్కడ ఉన్ననీటిని ఖాళీచేసి సమాచారం ఇవ్వాలని నవంబర్ 24 లేఖరాసినా ఇంతవరకు స్పందనలేదని ఎన్‌డిఎస్‌ఏ మరొక మారు లేఖను రాసింది.

# మహాలక్ష్మిపై అవాస్తవ ప్రచారాలు!

## రెవెన్యూ, గ్యాస్ ఏజెన్సీలవద్ద భారీగా పెరిగిన రద్దీ

## ఖరారు కాని నెలకు రూ.2,500, రూ.500కు గ్యాస్

## మార్గదర్శకాల కసరత్తే ప్రారంభం కాలేదంటున్న అధికారులు

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవరుస్తోంది. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేయడం ప్రారంభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీల్లో ఒకటైన మహాలక్ష్మి పథకం అమలుపై గందరగోళం నెలకొంది. రెవెన్యూ కార్యాలయాలు, ఈ సేవా సెంటర్లు, గ్యాస్ ఏజెన్సీల వద్ద భారీగా రద్దీ పెరిగింది. వివిధ సర్టిఫికెట్లు, ఈకెవైసీ కోసం రోజుల తరబడి కాపలకాస్తున్నారు. ఇక కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా మహాలక్ష్మి పథకంలో భాగంగా తమకు నెలకు 2,500 రూపాయలు వస్తాయని మహిళలు ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే ఇదే సమయంలో ఈ పథకానికి 18 నుండి 55 ఏళ్ల లోపు మహిళలు అర్హులని ప్రచారం జరుగుతోంది. అలాగే ఈ పథకం నుండి లబ్ది పొందాలంటే తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలని, బ్యాంకు అకౌంట్ జిరాక్స్, పాస్ పోర్టు సైజు ఫొటో, కరెంట్ బిల్లు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు తప్పనిసరి అని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. దీంతో చాలా మంది మహిళలు మీ సేవా, బ్యాంకులు, మండల రెవెన్యూ కార్యాలయాల వద్దకు పరుగులు తీస్తున్నారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం ప్రభుత్వ కార్యాలకు క్యూ కడుతున్నారు. అయితే అదంతా తప్పుడు ప్రచారమని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించిన విధి విధానాలు ఇంకా ఖరారు కాలేదని చెబుతున్నారు. త్వరలోనే మార్గదర్శకాలు వస్తాయని అంటున్నారు. మరోపక్క 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని కాంగ్రెస్ మరో పథకాన్ని ప్రకటించింది. దీంతో ఈ పథకానికి అర్హులు కావాలంటే ఈ కేవైసీ తప్పనిసరి అని, దీని నమోదుకు చివరి తేదీ ఈ నెలాఖరు అంటూ ప్రచారం జరుగుతోంది. దీంతో గ్యాస్ ఏజెన్సీల ముందు జనం బారులు తీరుతున్నారు. దీంతో రోజుల తరబడి గ్యాస్ కంపెనీల ముందు కాళ్లరిగేలా తిరుగుతున్నారు. అయితే అటువంటిది ఏమీ లేదని ఈ అపోహలను నమ్మొద్దని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ కేవైసీ పేరుతో అపోహలు సృష్టించి, వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. కేవైసీ నమోదు ప్రతీ రెండేళ్లకు ఒకసారి జరిగే సాధరణ ప్రక్రియ అని, ఈ విషయాన్ని గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులకు తెలపాలన్నారు. రూ.500 లకు గ్యాస్ సిలిండెరు సరఫరాపై ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని, ఈ పథకానికి, కేవైసీ నమోదుకు ఎలాంటి సంబంధం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# 16న బిజెపి పార్లమెంట్ నియోజకవర్గ నేతల విస్తృత సమావేశం

## దిశా నిర్దేశం చేయనున్న బండి సంజయ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈనెల 16న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులతో శనివారం ఉదయం 11 గంటలకు కరీంనగర్‌లోని ఈఎన్ గార్డెన్స్‌లో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 5 జిల్లాల అధ్యక్షులు, ఆఫీస్ బేరర్స్‌తో పాటు 40 మండలాల పరిధిలోని మండలాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మొదలు జిల్లా, రాష్ట్ర స్థాయి ఆఫీస్ బేరర్లను ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళిపై చర్చించడంతో పాటు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం ప్రణాళిక రూపొందించనున్నారు. బీజేపీకి ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో కార్యకర్తల్లో స్తబ్దత నెలకొన్న నేపథ్యంలో వారిని యాక్టివేట్ చేయడమే లక్ష్యంగా బండి సంజయ్ ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. అదేవిధంగా పార్లమెంట్ సమావేశాల అనంతరం కరీంనగర్ పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాల వారీగా విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. తద్వారా గ్రామ, మండల స్థాయిలోని కార్యకర్తలందరిని ఎన్నికలకు సమాయత్తం చేసేలా బండి సంజయ్ ఈ సమావేశంలో దిశా నిర్దేశం చేయనున్నారు. అందులో భాగంగానే ఈ నెలఖరులో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని దాదాపు 20 వేల మంది బీజేపీ కార్యకర్తలతో కరీంనగర్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించేందుకు బండి సంజయ్ సిద్ధమవుతున్నారు. పోలింగ్ బూత్ అధ్యక్షుల నుండి పార్లమెంట్ పరిధిలోని ముఖ్య నేతలంతా ఈ సమావేశానికి ఆహ్వానించనున్నారు. అట్లాగే పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తించి వారిని కూడా ఈ సమావేశానికి ఆహ్వానించనున్నారు. అందులో భాగంగా ఒక్కో మండలం నుండి కనీసం వంద మంది కార్యకర్తలను జాబితాను సిద్ధం చేసి వారిని ఆత్మీయ సమావేశానికి ఆహ్వానించనున్నారు. వేలాది మంది కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నందున అందుకు తగిన వేదికను జిల్లా నేతలు పరిశీలిస్తున్నారు. కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల మైదానం ఈ సమావేశానికి తగిన వేదిక అవుతుందని పార్టీ నేతలు భావిస్తున్నారు. రెండు రోజుల్లో ఈ సమావేశ తేదిని, వేదికను ఖరారు చేయనున్నారు.

# కొమురం భీమ్ ఆసిఫాబాద్ జడ్‌పీ చైర్ పర్సన్‌గా కోనేరు కృష్ణారావు

## ఎస్‌టీ మహిళను ఎన్నుకోవాలని ఎన్నికల సంఘానికి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి

## లేకుంటే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరిక

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌గా కోనేరు కృష్ణారావు బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు జడ్‌పీ చైర్ పర్సన్‌గా కొనసాగిన కోవా లక్ష్మీ మొన్న జరిగిన ఎన్నికల్లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన నేపథ్యంలో జడ్‌పీ చైర్మన్ పదవికీ రాజీనామా చేశారు. దీంతో వైస్ చైర్మన్‌గా ఉన్న కోనేరు కృష్ణారావును చైర్ పర్సన్‌గా నియమించడంతో బాధ్యతలు స్వీకరించారు. అయితే ఆసిఫాబాద్ జడ్‌పీ చైర్మన్ పర్సన్‌గా ఎస్‌టీ మహిళలను ఎన్నుకోవాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఏజెన్సీ ఏరియాలో ఎస్టీ(మహిళ)కు రిజర్వు చేయబడ్డ స్థానంలో జనరల్ కేటగిరీకి చెందిన ప్రస్తుత జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ కోనేరు కృష్ణారావును తాత్కాలిక చైర్మన్‌గా ఎంపిక చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్(ట్విట్టర్) వేదికగా స్పందించారు. ఆదివాసీలకు దక్కిన రాజ్యాంగ హక్కులను ఆధిపత్య వర్గాలు తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం ప్రతిచోటా చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎటువంటి కాలయాపన చేయకుండా తక్షణమే ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవికి ఎన్నికలు నిర్వహించి మరో ఎస్టీ మహిళను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాజ్యాంగబద్ధంగా, చట్టప్రకారం ప్రభుత్వంపై న్యాయపోరాటానికి సిద్ధమవుతామని ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.



తనిఖీల్లో పాల్గొన్న అధికారులు

# జగిత్యాల వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో ఐటీ అధికారుల తనిఖీలు

## సుమారు 300 కోట్ల ట్యాక్స్ గోల్‌మాల్

## కార్యాలయంలో కొనసాగుతున్న తనిఖీలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. అవకతవకలు జరుగుతున్నాయని సమాచారం మేరకు హైదరాబాద్ కరీంనగర్ వాణిజ్య పన్నుల శాఖ విజిలెన్స్ అధికారులు జగిత్యాల వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం చేరుకొని తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తనిఖీలలో వ్యాపారులకు కొత్తగా ఇన్వాయిస్‌లు ఇచ్చే విషయంలో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఆడిటర్ తన అసిస్టెంట్లు నకిలీ ఇన్వాయిసులు వ్యాపారులకు ఇస్తూ, మెయిల్, ఫోన్ నెంబర్లు మార్పు చేసి ఫేక్ బిల్లులు, రద్దయిన సొసైటీల పేరుతో ఫేక్ బిల్లుల ద్వారా విక్రయాలు అవకతవకలు జరిగినట్లు, డబ్బులు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు. ఈ లావాదేవిలు సుమారు 280 నుండి 300 కోట్ల వరకు అవినీతి జరిగినట్లు అధికారులు గుర్తించారు. అంతే కాకుండా జిల్లాలోని వ్యాపారుల వద్ద నుండి జిఎస్టీ లావాదేవిల విషయంలో డబ్బులు వసూలు చేయడం నకిలీ పత్రాలు సృష్టించడం వాణిజ్య పనుల శాఖలో డబ్బులు చెల్లించకపోవడం ఇది కొంతకాలం నుంచి నడుస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ తనిఖీల్లో వాణిజ్య పన్నుల శాఖ విజిలెన్స్ జాయింట్ కమీషనర్ రవికుమార్, వేణు సిబ్బంది తదితరులు ఉన్నారు. ఈ సోదాలలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన డిప్యూటీ కమిషనర్లు వేణుగోపాల్, బాలాజీ, అసిస్టెంట్ కమిషనర్లు దేవేంధర్, తిరుపతితో పాటు కరీంనగర్ డివిజన్ జాయింట్ కమిషనర్, జగిత్యాల అసిస్టెంట్ కమిషనర్ పాల్గొన్నారు.

# ఐ లవ్ యూ నాన్న :ఉలిక్కి పడ్డ సభ

**హైదరాబాద్, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** తెలంగాణశాసనసభలో కొత్తగా ఎంపికై శాసనసభ్యులచేత గురువారం కూడా ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈనెల 9న ప్రమాణస్వీకారానికి గైర్హాజరైన వారిని ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ మళ్లీ పిలిచారు. శనివారం 100 మంది ఎమ్మెల్యేలు ప్రమాణం చేయగా 18మంది వివిధ కారణాల వల్ల గైర్హాజరైనారు. మంత్రులు కొమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు కూడా తొలరోజు ప్రమాణం చేయలేదు. ఈ రోజు మంత్రులతో పాటు శాసనమండలికి రాజీనామాచేసిన వారు కూడా ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ప్రమాణం స్వీకారం చేస్తుండగా ఆయన కూతురు ఐలవ్యూనాన్నా అంటూ గావుకేకవేయడంతో సభ ఒక్కసారి ఉలిక్కి పడింది.

# తొలిదళిత స్పీకర్‌గా చరిత్రలో నిలిచిపోనున్న ప్రసాద్ కుమార్



గురువారం శాసనసభ స్పీకర్‌గా ఎన్నికైన ప్రసాద్‌కుమార్‌ను తోడ్కొని వెళుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం శాసనసభ సమావేశాలు ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ అక్బరోద్దీన్ ఓవైసి గడ్డం ప్రసాద్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు 23 మంది శాసనసభ్యులు ప్రతిపాదించగా అంతే మంది మద్దతు తెలిపారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం, సిపిఐలు స్పీకర్ ఎన్నికకు మద్దతు ఇచ్చాయి. ప్రతిపక్ష పాత్ర పోషించే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల రామారావు కూడా స్వయంగా ప్రసాద్‌కు మద్దతుగా నామినేషన్ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. తెలంగాణ తొలి దళిత శాసన సభాపతిగా ఆయన పేరు చరిత్రలో నిలిచిపోనుంది. గురువారంనాడు ప్రొటెం స్పీకర్ అక్బరుద్దిన్ తెలంగాణ మూడవ అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసెంబ్లీలో ప్రకటన చేశారు. మొత్తంగా 111 మంది ఎమ్మెల్యేలు సభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ దాని మిత్ర పక్షం సిపిఐ కి చెందిన 64మంది ఎమ్మెల్యేలు, 39 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఏడుగురు ఎంఐఎం ఎమ్మెల్యేలు స్పీకర్‌కు మద్దతు ప్రకటించారు. బిజెపి ఎమ్మెలేలు ఎనిమిది మంది తటస్థంగా ఉండిపోయి ఏకగ్రీవ ఎన్నికకు పరోక్షంగా మద్దతు ఇచ్చారు. గడ్డం ప్రసాద్‌కుమార్ పేరు ప్రకటిస్తుంటేనే శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రసాద్‌కుమార్ సీటువద్దకు వెళ్ళి ఆయనను సాదరంగా స్పీకర్ స్థానంలో కూర్చోవాలని కోరారు. అంతకు ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా అక్కడి చేరుకొని ప్రసాద్‌కుమార్‌ను స్పీకర్ కుర్చివైపు తీసుకెళ్ళారు. ప్రతిపక్షనేతలు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కె.తారకరామారవు, కడియం శ్రీహరి, తలసాని శ్రీనివాస్, పల్లారాజేశ్వర్‌రెడ్డి,ప్రశాంతరెడ్డిలు ప్రసాద్‌ను స్పీకర్ కుర్చిపై కూర్చొబెట్టడానికి కదలి వచ్చారు. గడ్డం ప్రసాద్ కుమార్ స్పీకర్ స్థానంలో కూర్చోగానే ముఖ్యమంత్రి రేంత్‌రెడ్డి ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఉపముఖ్యమంత్రి భట్టీ కూడా శుభాకాంక్షలు తెలిపారు.

# దేవాలయం లాంటి శాసనసభ పవిత్రత పెంచాలి

## సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, డిసెంబర్14,ప్రభాతవార్త:** దేవాలయం లాంటి శాసనసభ పవిత్రత పెంచాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సభ్యులపై ఉంటుందని ఆ సభ్యులకు మార్గదర్శకం స్పీకర్ చేయాలని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రజలు కేంద్రంగా చట్టాలు చేయాలని ప్రజా సమస్యలపై శాసనసభ పనిచేయాలని ఆయన సూచించారు. గత స్పీకర్లు శాసనసభ పాటించిన విలువలు కాపాడుతూ మీరు మరితం వన్నె తేవాలి అని ఆయన కోరారు. కమ్యూనిస్టు కార్యకర్తలు లక్షలలో వుంటారు. మాకు ఒకే ఒక్క ఎమ్మెల్యే వుండటం విచారం అయినా మాకు కూడా సమయం కేటాయించాలని కోరారు. మీ కనుసైగతో ఆవేశాలు తగ్గుతాయని, సమస్యల పరిష్కారం జరుగుతుందని అన్నారు,

**ప్రజలకోసం గొంతు ఎత్తుతాం : ఎంఐఎం ఎమ్మెల్యే అహ్మద్ బిన్‌అబ్దుల్లా బలాల:** ప్రజలకోసం చట్టసభల్లో గొంతు ఎత్తుతాం అని ఎంఐఎం ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. మాకు ప్రజల వాణి వినిపించే అవకాశం కల్పించాలని ఆయనకోరారు. స్పీకర్ ప్రజాసమస్యలు ప్రస్తావించే వారికి సమయం అధికంగా ఇవ్వాలని అది ప్రజాస్వామిక స్ఫూర్తిని పెంచుతుందని అన్నారు.

**సభను ఉన్నత విలువలతో నడుపుతారు : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి:** స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన గడ్డం ప్రసాద్ తెలంగాణ శాసనసభను ఉన్నత విలువలతో నడుపుతారనే నమ్మకం వుందని హౌజింగ్‌మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. సీనియర్ ఎమ్మెల్యేగా అన్ని సమస్యలు గడ్డం ప్రసాద్‌కు తెలుసు అని అన్నారు. స్పీకర్ అందరిని బ్యాలెన్స్ చేయాలని అన్నారు. తెలంగాణ ప్రజలకు మంచి చేసేలా సభను నిర్వహించాలని ఆయన కోరారు.

**గతపెడదోరణి ఈ సభలో పునరావృతం కావొద్దు: మంత్రి తుమ్మలనాగేశ్వరావు:** తెలంగాణ శాసనసభలో గత పదిసంవత్సరాలో సంభవించిన పెడధోరణిలు ఈ సభలో పునరావృతం కాకుండా సభ్యుల హక్కులు పరిరక్షణ చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దూషణలు అన్‌పార్లమెంట్‌భాషను వినియోగించకుండా సభ్యులు కూడా సభా నియమావళికి కట్టుబడేలా సభాపతి మార్గనిర్దేశం చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**అట్టడుగు వర్గాల గొంతుక కావాలి: మంత్రి పొన్నం ప్రభాకర్:** తెలంగాణ శాసనసభ అణగారిన అట్టడుగు వర్గాల గొంతుక కావాలని దీని కోసం ప్రసాద్ కుమార్ కృషిచేస్తారని అన్నారు. ఎన్ఎస్‌యుఐ నుంచి ప్రజాప్రతినిధిగా అంచలంచెలుగా ఎదిగారని నేనూ ఎన్ఎస్‌యుఐ నుంచి ఎదగంతో ఆయన ఎదుగుదల ఒకప్పటి స్టుడెంట్ లీడర్‌గా గర్వపడేలా చేస్తున్నదని అన్నారు. బిసిలకు న్యాయం చేసేలా మార్గదర్శకం చేయాలని ఆయన కోరారు.

**తెలంగాణ తెచ్చుకున్న లక్ష్యం నెరవేరాలి : మంత్రి జూపల్లి కృష్ణారావు:** తెలంగాణ తెచ్చుకున్న లక్ష్యం నెరవేరాలని దానికోసం చట్టసభలు నడిచేలా స్పీకర్ వ్యవహరిస్తారని మంత్రిజూపల్లి కృష్ణారావు అన్నారు. వ్యక్తిగత దూషణలు చేయకుండా స్వయం క్రమశిక్షణతో వ్యవహరించాలి. ప్రజల కేంద్రంగానే చర్చలు వుండాలి. గత రెండు శాసనసభల కంటే భిన్నంగా మూడో శాసనసభ ప్రజాస్వామ్య వ్యవస్థ ఔన్నత్యాన్ని పెంచేలా వుండాలి. తెలంగాణలో అణగారిన వర్గాలకు పెద్ద పీట వేయడానికి ప్రసాద్ సభాపతిగా రాణిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రమాణ స్వీకారం చేసిన కోమటిరెడ్డి, ఉత్తమ్,కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్14:** తెలంగాణ రెండోరోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ అక్బరుద్దిన్ సమక్షంలో మంత్రులు కొమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు శాసన సభ్యులుగా ప్రమాణంచేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కెటిఆర్, కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి, కొత్తప్రభాకర్‌రెడ్డి పద్మారావు, పల్లారాజేశ్వర్‌రెడ్డి చేత అక్బరోద్దిన్ ప్రమాణం చేయించారు.

**ఒదుగుతూ ఎదిగిన వ్యక్తి : మంత్రి దనసూరి అనసూయ సీతక్క:** స్పీకర్ ప్రసాద్ ఒదుగుతూ ఎదిగిన వ్యక్తి అని మంత్రి దనసూరి అనసూయ సీతక్క అన్నారు. వ్యక్తిగా, రాజకీయ నాయకుడిగా ఆయన అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని రాణించారని ఆయన రాజకీయ ప్రస్థానం మాలాంటి వారికి ఎందరికో స్ఫూర్తిదాయకంఅని అన్నారు. ఆయన సతీమణి కూడా నాకు పరిచయం అని ఆమె ఇటీవలే మృతి చెందినపుడు కూడా ప్రసాద్ తన ఇంటి బాధ్యతలు మరింత ఎక్కువ శ్రద్దతో నిర్వహిస్తూ ప్రజాక్షేత్రంలో అంతే బాధ్యతగా వుంటున్నారని ఆమె కీర్తించారు. ఆయన ఎదుగుదల భారదేశంలో అణగారిన వర్గాలకు స్ఫూర్తినిస్తుంది. స్పీకర్ వెనుక ఉన్న గాంధీ కూడా ప్రతిపక్షం వైపు చూస్తున్నారు , స్పీకర్ కూడా ప్రతిపక్షం వైపు చూడాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ అన్నారు. అందరి శాసనసభ్యుల హక్కులు కాపాడాలని ఆయన కోరారు . ప్రజల సమస్యలకు పరిష్కారంలభించాలి అని ఆయన అన్నారు.

**కాంగ్రెస్ దళిత పక్షపాతి అని రుజువైంది: మంత్రి కొండా సురేఖ:** కాంగ్రెస్ దళిత పక్షపాతి అని మరోసారి ప్రసాద్‌ను స్పీకర్‌గా నియమించి రుజువు చేసుకొంది అని మంత్రి కొండ సురేఖ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో మైసూరారెడ్డి చట్టసభల పవిత్రత కాపాడాలని ఆయన ఆచరిస్తూ ఇతరులకు సలహా ఇచ్చేవారని అలాగే ప్రతి ఒక్కరు బాధ్యతగా వుండాలని ఆమె అన్నారు. మైసూరారెడ్డి చైన్‌స్మోకర్ కానీ చట్టసభలో దాని జోలికి వెళ్లేవారు కాదని గుర్తుచేసుకున్నారు. మేం నేదురుమల్లి రాజ్యలక్ష్మీ తీసుకొచ్చే చిరుతిండ్లు సభలో తింటూ వుంటే అలా తినకూడదని దీని పవిత్రత తెలిపారని ఆమె గుర్తుచేసుకున్నారు. ప్రసాద్ కూడా వాటిని పున:స్థాపితం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలు అనుగుణంగా అవకాశం ఇవ్వాలి అని ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కోరారు. రామగుండం ఎమ్మెల్యే ఠాగూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ గడ్డం ప్రసాద్‌కు రామగుండం నియోజకవర్గంతో విడదీయరాని అనుబంధం వుందని కాక వెంకటస్వామితో అనుబంధం వున్న ప్రతివ్యక్తికి ఆయన దగ్గరి పరిచయస్తుడని అన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐ నుంచి మేం ఇద్దరం కలిసి పనిచేశామని అలాంటి వ్యక్తి స్పీకర్ కావడం మా అదృష్టం అని అన్నారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక అవమానాలు ఎన్నో భరించి ఈ స్థాయికి చేరుకోవడం నిజంగా గొప్పతనం అని అన్నారు. ప్రతిభాభారతి, బాలయోగి ఎలాగైతే స్పీకర్‌పదవికి వన్నె తెచ్చారో మీరు ఎలాగే వన్నెతేవాలని ఆయన కోరారు.

# మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలకు గన్‌మన్ల తొలగింపు

## రేవంత్ సర్కార్ మరో సంచలన నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్14:** తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఐఏఎస్,ఐపిఎస్ బదిలీలపై నజర్ పెట్టింది. ఇందులో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో భారీ ఎత్తున అధికారులను బదిలీ చేసింది. వరుస నిర్ణయాలతో దూకుడు మీద ఉన్న కాంగ్రెస్ సర్కార్ తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలకుభద్రతను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు పోలీస్ శాఖకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలకు ఉన్న గన్‌మెన్స్‌ను పోలీసు శాఖ విత్ డ్రా చేసుకుంది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు గన్‌మెన్లను పోలీస్ శాఖ కేటాయించింది. ఎవరెవరికి గన్‌మెన్స్ అవసరమనే దానిపై ఇంటలిజెన్స్ అధికారులు సమీక్ష నిర్వహించనున్నారు. ఆ నివేదిక తర్వాత వారి భద్రత కోసం గన్‌మెన్స్‌ను ఏర్పాటు చేయనున్నారు.





# కూర్మావతారంలో భక్తులకు అభయమిచ్చిన రామయ్య

## మంత్రముగ్ధులను చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

## నేడు వరాహావతారంలో దర్శనమివ్వనున్న భద్రాద్రి రామయ్య

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో బుధవారం ప్రారంభమైన అధ్యయనోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రమూర్తి దశవతారాలలోని రెండవ అవతారమైన కూర్మావతారంలో భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదించారు. రామయ్యను మొదటగా అర్చకస్వాములు కూర్మావతారంలో అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుండి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారి పల్లకీ ముందు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయపై హారతి కర్పూరం పెట్టి హారతి ఇచ్చి కొబ్బరి కాయ కొట్టి ఊరేగింపును ప్రారంభించారు. అదేవిధంగా భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరి కాయలు కొట్టి నీరాజనం పలికారు. స్వామి వారి ముందు భద్రాచలంకు చెందిన కృష్ణప్రేమ కోలాట భజన మండలి కోలాటం ఆకట్టుకుంది. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు శ్రీస్వామి వారి కూర్మావతార విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా రామభద్రాచార్యులు ప్రసంగిస్తూ .. దేవతలు, రాక్షసులు మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకి అనే పామును తాడుగా చేసుకుని, అమృతానికై క్షీరసాగరాన్ని చిలుకుతున్న సమయంలో, ఏ ఆధారం లేక మందరగిరి మునిగిపోగా, దేవతలు, రాక్షసుల ప్రార్థనపై శ్రీహరి కూర్మావతారాన్ని ధరించి మందర పర్వతాన్ని తన వీపున నిలుపుకొని పైకెత్తి సహాయపడ్డాడు. ఈ అవతారాన్ని దర్శించుట వలన శనిగ్రహ సంబంధమైన దోషాలు తొలుగుతాయని భక్తులకు వివరించారు. కూర్మావతారంలో ఉన్న స్వామి వారిని అనేక మంది భక్తులు శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు భవాని రామకృష్ణ, సాయిబాబా, వెంకటేశ్వర్లు, నిరంజన్‌లు తదితరులు పాల్గొన్నారు. కాగా శ్రీస్వామి వారు శుక్రవారం వరాహావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# శబరిమలలో తగ్గని భక్తుల రద్దీ

## రైళ్లు, సొంత వాహనాల్లో రోజుకు లక్షకు పైగానే

## కేరళ ప్రభుత్వ వైఫల్యంపై విపక్షాల ఆగ్రహం

## ఇబ్బందులకు గురవుతున్న తెలుగు రాష్ట్రాల భక్తులు

**హైదరాబాద్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి భక్తుల రద్దీ అంతకంతకూ పెరుగుతోంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రావెన్కోర్ దేవస్థానం దర్శన సమయాన్ని గంట పాటు పెంచినప్పటికి ఫలితం కనిపించడం లేదు. శబరిమలలో కిలోమీటర్ల మేర క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. ఈ రద్దీని కంట్రోల్ చేయడం అధికారులకు తలనొప్పిగా మారింది. మరోవైపు, భక్తులు రైళ్ల, సొంత వాహనాల్లో వేలాదిగా తరలివస్తున్నారు. రోజుకు 80 వేల నుంచి లక్షకు పైగా భక్తులు తరలివస్తుండటంతో దర్శనానికి 18 నుంచి 24 గంటల సమయం పడుతోంది. క్యూలైన్లలో నిరీక్షించలేక పలువురు యాత్రీకులు దర్శనం చేసుకోకుండానే వెనుదిర గాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ట్రావెన్కోర్ దేవస్థానం స్వామి దర్శన సమయాన్ని గంటపాటు పెంచినప్పటికీ ఫలితం కన్పించడం లేదు. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో క్యూలైన్ల



నిర్వహణలో కేరళ ప్రభుత్వం విఫలమైందని ప్రతిపక్షాలు విమర్శించాయి. శబరిమల దేవాయ లంలో భక్తులకు సౌకర్యాల కల్పన విషయంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా తిరువనంతపురంలో బీజేపీ చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టిన పినరయి ప్రభుత్వం ట్రావెన్కోర్ ఆలయ అధికారుల వైఫల్యంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ట్రావెన్కోర్ ఆలయ అధికారులు, పోలీసుల మధ్య సమన్వయ లోపం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని పేర్కొంది. రద్దీని క్రమబద్ధీకరించడం సహా భక్తుల కోసం యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేశామనీ, రాజకీయాలను పక్కనబెట్టి ప్రతిక్షాలు సహకరించాలని విజ్ఞప్తి చేసింది. ఇదిలా ఉండగా, శబరిమలలో మౌలిక వసతుల లేమిపై భక్తులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రద్దీ నిర్వహణకు పోలీసులను మోహరించడం, రవాణా సేవల విస్తరణ, వైద్యం, అహారం, మంచినీరు అందించడంలో ప్రభుత్వ ఘోరంగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. శబరిమలలో దర్శనం కోసం వెళ్లిన తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు సైతం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వేలాది కి.మీ.ల నుంచి వస్తే ట్రావెన్కోర్ దేవాలయం అధికారులు సరైన దర్శన ఏర్పాట్లు మౌలిక సదుపాయాలు కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, మండల పూజల కోసం శబరిమల ఆలయంలో నవంబర్ 17న దర్శనాలు ప్రారంభమయ్యాయి. రెండు నెలల పాటు కొనసాగే మణికంఠుడి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలి వస్తుండటంతో డైనమిక్ క్యూ కంట్రోల్ సిస్టమ్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

# కరాచీ బేకరీలో పేలిన సిలిండర్: 15 మంది కార్మికులకు గాయాలు





సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న శంషాబాద్ ఆర్‌జి పోలీసులు,సిలిండర్ ప్రమాదంలో గాయాల పాలైన కార్మికులు

**మైలార్‌దేవ్‌పల్లి,డిసెంబరు 14 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ గగన్ పహాడ్‌లోని కరాచీ బేకరి వంట శాలలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ సంఘటనలో బేకరీలో పని చేస్తున్న పదిహేను మంది కార్మికులు తీవ్ర గాయాల పాలయ్యారు. గాయాల పాలైన కార్మికులను శంషాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న వారిని డిఆర్‌డిఓ అపోలో ఆసుప త్రిలో చేర్పించారు. గాయాల పాలైన వారిలో ఉత్తర్ ప్రదేశ్,బీహార్ రాష్ట్రాలకు చెందిన కార్మికులు ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం నగరానికి చెందిన ఇద్దరు వ్యాపారులు రాజేంద్రనగర్‌లోని పారిశ్రామికవాడలో కరాచీ పేరుతో బేకరీని నిర్వహిస్తున్నారు. కాగా గురువారం ఉదయం పది గంటల సమయంలో కరాచీ బేకరీలోని వంటశాలలో ప్రమాదవశాత్తు సిలిండర్‌నుంచి గ్యాస్‌లీక్ అవ్వటంతో ఒక్క సారిగా పెద్ద ఎత్తున మంటలు లేచాయి. బేకరీలో పని చేస్తున్న పదిహేను మంది కార్మికులు గాయాల పాలయ్యారు. యాజ మాన్యం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదంజరిగిందని విమర్శలు వినిపిస్తున్నాయి. సమాచారం అందుకున్న శంషాబాద్ ఆర్‌జి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగినతీరును పరిశీలించారు. ఈ కేసును శంషాబాద్ ఆర్‌జి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గాజాలో వేలల్లో మరణాలు..

**జెరుసలెం, డిసెంబరు 14:** ఇజ్రాయెల్– హమాస్ మధ్య పోరుతో గాజా వాసులు విలవిల్లాడిపోతున్నారు. దక్షిణ గాజాలో కూడా ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తుండడంతో ఇప్పుడు అక్కడి ప్రజలకు కూడా సురక్షిత స్థానమంటూ లేకుండా పోయింది. ఫలితంగా వేల సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయి. కచ్చితత్వం లేనీ డంబ్ బాంబు'లను అధికంగా వాడటం కఊడా ఇందుకు కారణం కావొచ్చని అమెరికా నిఘా సంస్థ నివేదిక అంచనా వేసింది. దీనిని నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ కార్యాలయం రూపొందించిందని ఒక నివేదికలో పేర్కొంది. ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో భాగంగా గాజాపై వినియోగిస్తున్న ఆయుధాల్లో కచ్చితత్వం లేని డంబ్ బాంబుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటోంది. అందుకే అవి జనావాసాలపై పడేందుకు అవకాశం ఎక్కువగా ఉంటోంది. దాంతో భారీగా ప్రాణనష్టం సంభవించడానికి కారణమవుతోందని కూడా ఆ నివేదిక పేర్కొంది. గాజాలాంటి అధిక జనసాంద్రత కలిగిన ప్రాంతాల్లో ఈ ప్రాణనష్టం సాధారణం కంటే మరింత ఎక్కువగా ఉండొచ్చని అంచనా వేసింది. ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ఉపయోగించిన 29వేల బాంబుల్లో 40–45శాతం డంబ్ బాంబులే ఉన్నాయని పేర్కొంది. యుఎస్ అంచనాపై ఇజ్రాయెల్ సైన్యం ప్రతినిధి స్పందిస్తూ ' మేం ఏ తరహా ఆయుధాలు వాడుతున్నామో చెప్పం' అని తెలిపారు. ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం మొదలైన తర్వాత తొలిసారి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్వరం మారిన విషయం విదితమే. ఆయన కూడా ఇజ్రాయెల్ చేస్తున్న విచక్షణారహితంగా బాంబింగ్‌ను తప్పుపట్టారు. ఈ వైఖరి వల్లే ఇజ్రాయెల్ అంతర్జాతీయ మద్దతు కోల్పోతోందని హెచ్చరించారు. దీర్ఘకాలిక పరిష్కారానికి సంకీర్ణ ప్రభుత్వం అడ్డుపడుతోందన్నారు. ఒకవైపు తీవ్ర అంతర్జాతీయ ఒత్తిడి ఉన్నా, తమ సైన్యం గాజాలో పోరు కొనసాగిస్తుందని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అన్నారు. ' చివరి వరకు మేం పోరాడుతాం. బాధతో ఈ విషయాన్ని చెబుతున్నాను. మమ్మల్ని ఏదీ ఆపదు. విజయం సాధించే వరకు మేం యుద్ధం కొనసాగిస్తాం' అని వ్యాఖ్యానించారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో తక్షణ కాల్పుల విరమణ, బేషరతుగా బందీల విడుదలను డిమాండ్ చేస్తూ ప్రవేశపెట్టిన తీర్మానానికి ఆమోదం లభించిన నేపథ్యంలో ఆయన ఈ విధంగా స్పందించారు. ఒకవైపు హమాస్ ప్రతిఘటన కూడా తీవ్రస్థాయిలోనే ఉంది. ఈ క్రమంలోనే ఉత్తర గాజాలో జరిగిన ఆకస్మిక దాఇడిలో ఇజ్రాయెల్ ఒకేసారి తొమ్మిది మంది సైనికులను కోల్పోయింది. దీంతో ఇప్పటి వరకూ 115 మంది ఇజ్రాయెల్ సైనికులు ఈ యుద్ధంలో మరణించారు. ఇజ్రాయెల్ దాడుల్లో గాజాకు చెందిన సుమారు 18వేల మంది ప్రాణాలు కోల్పోయారని పాలస్తీనా ఆరోగ్య శాఖ వెల్లడించింది.

# సొంతదేశంలో మాకు అంతా నియంత్రణే: భారత్‌లో మాకు సంపూర్ణ స్వేచ్ఛ

## టిబెట్ మతగురువు దలైలామా

**సిలిగురి,డిసెంబరు 14:** టిబెట్ ఆధ్యాత్మిక మతగురువు 14వ దలైలామా తమకు సొంతదేశంలో స్వేచ్ఛలేదని, టిబెట్‌కు మేం శరణార్థులుగా మారామని, మా సొంతదేశంలో మాపై చాలా కట్టడి ఉందని, అయితే భారత దేశంలో మాత్రం మాకు ఎంతో స్వేచ్ఛ ఉందని పేర్కొన్నారు. నలందా సాంప్రదాయాలకు టిబెట్ సంస్కృతికి ఎంతో సన్నిహిత సంబంధం ఉందని, వేల ఏళ్ల సాంప్రదాయాలను, మనసత్తత్వ విధానాలను పరిరక్షించుకుంటామని అన్నారు. మనం కోపంగా లేదా అసూయతో ఉన్నపుడు ప్రశాంతంగా మనసును ఉంచుకోడానికి అనేక పద్దతులున్నాయని, ఉదేనదవ్యపూర్వకంగా తగ్గించేందుకే ప్రయత్నిస్తామని, ఇది టిబెటన్ బౌద్ధ సంస్కృతిలో భాగమని దలైలామా అన్నారు. గురువారం తన భక్తులకు బౌద్ధమత బోధనలు అందించడానికి సిలిగురిలోని సెడ్‌గ్యుడ్ మోనాస్టరీకి వచ్చారు. 13 ఏళ్ల విరామం తర్వాత బౌద్ధమత గురువు పరనయటనకు ముందు ఎంతో కసరత్తులుజరిగాయి.



సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్‌టక్‌లో మూడురోజులపరనయటనను ముగించుకుని ఆయన సిలిగురి మఠం సందర్శించారు. ఆశ్రమంలో దలైలామా బుద్దుని ప్రధానకారణం అయిన బోధిచిట్టపైనా, మనస్సుకు శాంతిని చేకూర్చే ఆలోచనలగురించి రెండుగంటలపాటు భక్తులకు బోధించారు. సుమారు 20 వేలమందికిపైగా డార్జిలింగ్, డోర్స్, నేపాల్; భూటాన్‌సహా, అస్సాం, బీహార్, సిక్కిం వంటి పొరుగు రాష్ట్రాలనుంచి దలైలామా బోధనలు వినేందుకు వచ్చారు. అంతకుముందు సిక్కింలో దలైలామా గ్యాల్సే థోక్మే సాంగ్పో అనే మతగురువు యొక్క 37 బోధిసత్వ అభానయసారాలను బోధిచిట్టాలపైనా బోధనలు చేసారు. బోధిసత్వకు సంబంధించిన 37 అభ్యాసాలపై సోదాహరణంగా దలైలామా భక్తులకు వివరించారు. 14వ శతాబ్దంలో టోక్మే సాంగ్‌పో అనే బౌద్ధమతస్తుడు రాసిన అభానయసాలు ఇప్పటికీ వాడుకలో ఉన్నాయి. టిబెట్‌లోని వాయవ్య సాక్య ప్రాంతంలో ఈ బౌద్ధమతస్తుడు తన జీవితకాలంలో రాసిన అభ్యాసాలు నేటికీ అచరణీయమేనని అన్నారు. దిబోధిచిత్తను దినచర్యలో భాగంచేసుకుంటే మనకు ఎన్నో ప్రశాంతతకు సంబంధించిన ప్రయోజనాలు చేకూరతాయన్నారు. సిక్కింలో ఇటీవల వదలకు మృతిచెందినవారికోసం దలైలామా అవలోకితేశ్వరను స్మరిస్తూ ప్రార్థనలుచేసారు.

# సభలో లేకపోయినా డిఎంకె ఎంపి సస్పెన్షన్: తప్పును సరిదిద్దుకున్న కేంద్ర మంత్రిప్రహ్లాద్‌జోషి

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** లోక్‌సభకు హాజరుకాకపోయినా సస్పెండ్‌చేసిన ఎంపిల జాబితాలో డిఎంకె ఎంపి ఎస్ఆర్‌పార్తీబన్ పేరు ఉండటంపై డిఎంకె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. గురువారం సభా కార్యక్రమాలకు నిరంతరం ఆటంకాలు కలిగిస్తున్నారని, సభాసాంప్రదయాలు ఉల్లంఘించారన్న అభియోగాలపై 14 మంది ఎంపిలను సస్పెండ్‌చేయాలంటూ పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి తీర్మానాన్ని ప్రతిపాదించారు. స్పీకర్ ఓం బిర్లా ఈ తీర్మానాన్ని ఆమోదించి మొత్తం 14 మందిని సస్పెండ్‌చేస్తున్నట్లు పేర్లు చదివారు. అయితే ఈ జాబితాలో పార్థీపన్‌పేరుకూడా ఉంది. వాస్తవానికి ఆ ఎంపి గురువారం సభకు హాజరుకాలేదు. ఇదే అంశాన్ని డిఎంకె సభ్యులు లేవనెత్తడంతో ప్రహ్లాద్‌జోషి పొరపాటున పార్థీపన్‌పేరును చేర్చారని, పొపాటు జరిగిందని స్పీకర్ ఒంబిర్లాకు విజ్ఞప్తిచేస్తూ ఆయన పేరును తొలగించాలని కోరారు. స్పీకర్‌సైతం ఆయన విజ్ఞప్తిని అంగీకరించి పార్తీబన్‌పేరును తొలగించారు.

# 10 నెలల్లో 2366 మంది రైతులు ఆత్మహత్య!

నాగ్‌పూర్, డిసెంబరు 14: మహారాష్ట్రలో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. గడచిన పది నెల్లోనే 2వేలకుపైగా రైతుల బలవన్మరణాలు చోటు చేసుకున్నట్లు వెల్లడైంది. ఈ యేడాది జనవరి నుంచి అక్టోబర్ వరకు రాష్ట్రవ్యాప్తంగా 2366 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. వీటిలో అమరావతి డివిజన్‌లోనే అత్యధికంగా రైతులు బలవన్మరణాలకు పాల్పడినట్లు తేలింది.' ఈ యేడాది జనవరి నుంచి అక్టోబర్ వరకూ రాష్ట్రవ్యాప్తంగా 2366 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రభుత్వానికి నివేదిక అందింది. ఇందులో అత్యధికంగా అమరావతి డివిజన్‌లోనే 951 మంది రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఛత్రపతి శంభాజీనగర్ డివిజన్‌లో 877, నాగ్‌పూర్ డివిజన్‌లో 257, నాసిక్ డివిజన్‌లో 254, పుణె డివిజన్‌లో 27 మరణాలు నమోదయ్యాయి' అని రాష్ట్ర సహాయ, పునరావాస శాఖ మంత్రి అనిల్ బైదాస్ వెల్లడించారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు సంబంధించి కాంగ్రెస్ సభ్యుడు కునాల్ పాటిల్ అడిగిన ప్రశ్నకు అసెంబ్లీలో లిఃతపూర్వక సమాధానం ఇచ్చారు. బాధిత కుటుంబీకులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు.

# సలార్ సీజ్ ఫైర్ నుంచి సూరీడే.. రిలీజ్

పాన్ఇండియా స్టార్ హీరో ప్రభాస్ టైటిల్ పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ యాక్షన్‌థ్రిల్లర్‌సలార్ పార్ట్1 సీజ్‌ఫైర్.. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..రీసెంట్‌గా విడుదలైన సలార్ పార్ట్1 సీజ్‌ఫైర్ ట్రైలర్ సోషల్‌మీడియాను షేక్ చేస్తూ సరికొత్త రికార్డులను క్రియేట్ చేసింది. దీంతో సినిమాపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి.. ఇపుడు దీన్ని మరో మెట్టు పెంచేలా ఈచిత్రం నుంచి సూరీడే.. అనే లిరికల్ సాంగ్‌ను తాజాగా విడుదల చేశారు. లిరిక్స్ హృదయాన్ని హత్తుకు నేలా చేశాయి.. ఒకే ఆత్మ అనేలా ఉండే ఇద్దరు స్నేహి తులు గురించి ఈ పాట చెప్పింది., రవి బస్రూర్ సంగీ తం అందించారు.. మంచి ఎమోషనల్‌కంటెంట్‌గా ఉంటుం దని తెలుస్తోంది.. సెన్సార్ పూర్తిచేసుకని ఎ సర్టిఫికెట్ అందుకుంది . డిసెంబర్ 22న హోంబలే సంస్థ ఇపుడు ఆడియెన్స్‌కు అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని ఇచ్చేందుకు రెడీగా ఉంది. పృధ్వీరాజ్ సుకుమా రన్, శ్రుతిహాసన్, జగపతిబాబు కన్పించనున్నారు.



# ‘టెనెంట్’ ట్రైలర్ రిలీజ్

పొలిమేర 2 వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత సత్యం రాజేష్ హీరోగా చేస్తున్న చిత్రం టెనెంట్... మేఘా చౌదరి హీరోయిన్. వై.యుగంధర్ దర్శకత్వంలో రూపొందుతోంది.. ఈచిత్రంలో ఎస్టేర్ ఓ ముఖ్యపాత్రలో కన్పించనుంది.. మహాతేజ క్రియేషన్స్ పతాకంపై మోగుల్ల చంద్రశేఖర్‌రెడ్డి నిర్మిస్తున్నారు.. ఈచిత్రం ట్రైలర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు.. ప్రముఖ నిరానమత సాహు గారపాటి, దర్శకుడు శివనిర్వాణ, హీరో సుడిగాలి సుధీర్ ట్రైలర్‌ను



విడుదల చేశారు.. శివ నిర్వాణ మాట్లాడుతూ, ఇండస్ట్రీలో నిజాయితీని నమ్ముకుని కష్టపడి పనిచేస్తే సక్సెస్ తప్పకుండా వస్తుందన్నారు.. అందుకు నిదర్శనం సత్యం రాజేష్, సుడిగాలి సుధీరే అని అన్నారు. ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. హీరో సత్యం రాజేష్ మాట్లాడుతూ, కథ, దర్శకుడు కథను చెప్పిన విధానం ఎంతోనచ్చిందన్నారు.అన్ని ఎమోషన్స్ ఉన్నాయన్నారు. ఆ ఎమోషన్ అందరికీ కనెక్ట్ అవుతుందన్నారు. నిర్మాత సినిమాను ఎక్కడా కాంప్రమైజ్‌కాకుండా నిర్మించారని తెలిపారు. అందరూ చూసి ఎంజాయ్ చేసేలా ఉంటుందన్నారు. దర్శకుడు ఎంతోప్రతిభతో తెరకెక్కించారని అన్నారు.అందరూ సొంత సినిమాగా భావించి సపోర్ట్‌చేశారన్నారు.



లేటెస్ట్ ఫొటో షూట్: నిధి అగర్వాల్

# ‘డంకీ’ ఫస్ట్‌షో.. చూసేందుకు పూనేకు అభిమానులు...

షారూక్ ఖాన్ తాజా చిత్రం డంకీ... కోసం అభిమానులు ఎంతో వెయిట్ చేస్తున్నారు. సినిమా అనౌన్స్‌మెంట్ రోజు నుంచి సినిమాపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి.. డంకీ డ్రాప్ అంటూ సినిమా పాటలు , ట్రైలర్, వీడియోతో రోజురోజుకీ ఈ అంచనాలు ఒక్కోమెట్టు పెరుగుతూ వచ్చా



యి. వివిధ దేశాల్లో షారూక్ అభిమానులు తన అభిమానాన్ని చాటుకుంటూ వస్తున్నారు. ఈక్రమం లో కొందరు అభిమానులు విదేశాల నుంచి ఇండియాకు డంకీ సినిమా ఫస్ట్‌డే ఫస్ట్‌షోను ఎస్ఆర్‌కె పూనే టీమ్‌తో కలిసిచూడటానికి రావటం విశేషం..డంకీ సినిమా కోసం అభిమానులు ఎంత ఆత్రుతగా వెయిట్ చేస్తున్నారో అర్ధమవుతోంది.. ఇలాంటి అభిమానులు అందర ఒకచోటకు చేరి కథను ఆస్వాదించానికి డండీ రూపంలో చక్కటి అవకాశం ఏర్పడింది. ఎస్ఆర్‌కె పూనే టీమ్‌తో కలిసి 100 మంది ఫారిన్‌ఫ్యాన్స్ ఇండియా వచ్చి డంకీ ఫస్ట్‌డే ఫస్ట్‌షోను చూడబోతున్నారని మేకర్స్ తెలిపారు.

# గ్యాంగ్‌స్టర్ ఫిల్మ్‌గా ‘రాక్షస రాజా’

పవర్‌హౌస్ యాక్టర్‌రానా, క్రియేటివ్ డైరెక్టర్ తేజ కాంబినేషన్‌లోవచ్చిన నేనే రాజునేనే మంత్రి ..బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత రాక్షస రాజా తో మరోసారి ప్రేక్షకులను అలరించటానికి సిద్ధంగాఉన్నారు.. గ్లిప్పింగ్ కథనం, పవర్‌ఫుల్ పెర్ఫామెనన్సలతో గొప్ప ప్రశంసలు పొందిన ఈ పవర్‌ఫుల్ కాంబో రీయూనియన్ కోసం అభిమానులు వెయిట్ చేస్తున్నారు. క్రిటిక్స్ ఆసక్తిగా ఎదురుచూశారు. వారి అంచనాలకు తగ్గట్టుగా ఈచిత్రం క్రైమ్ వరల్డ్‌ని ఎక్స్‌ప్లోర్ చేస్తూ ఇంటెన్స్



ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామా అద్భుతమైన సమ్మేళనం ఉండబోతోందని యూనిట్ ప్రామిస్ చేసింది.. రానా పుట్టినరోజు సందర్భంగా ఈ టైటిల్‌ను పవర్‌ఫుల్ పోస్టర్ ద్వారా అనౌన్స్‌చేశారు. ఇందులో రానా తన భుజంపై భారీ తుపాకీని పట్టుకుని మరోభుజంపై బుల్లెట్లతో కన్పించారు.. విభూది తిలకం ధరించి నోటిలో సిగార్‌తో వైల్డ్‌గాకన్పించారాయన. ఈచిత్రం తెలుగు సినిమా పరిశ్రమలో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేయటానికి సిద్ధంగాఉందని తెలిపారు. త్వరలోమరిన్ని వివరాలను వెల్లడించనున్నారు.

# అడివి శేష్ యాక్షన్ డ్రామా ఫస్ట్ క్యారెక్టర్ పోస్టర్

అడివి శేష్, శ్రుతిహాసన్ మెగాపాన్ ఇండియా యాక్షన్ డ్రామా నుంచిమేకర్స్ గురువారం సెన్సేషనల్ ఫస్ట్‌ఇమేజ్‌ను విడుదల చేశారు.. ఈసినిమా టైటిల్ అడివి శేష్ గ్లిప్పింగ్ క్యారెక్టర్ రివీల్ పోస్టర్‌తో డిసెంబర్18న విడుదల కానుంది... ఫస్ట్‌ఇమేజ్‌లో తీక్షణమైన చూపులతో, ముఖాన్ని బ్లాక్ స్కార్ఫ్‌తో కప్పుకుని చాలా ఇంటెన్స్‌లుక్‌లో అడివి శేష్ కన్పించారు. ఆయన కుడి చెవిలో బంగారుపోగులు, అతని నుదిటిని కప్పిఉన్న లాంగ్ లాక్స్ లుక్‌కు స్టైల్, స్వాగ్‌ని జోడించాయి. ఈచిత్రంలో హీరోయిన్ శ్రుతిహాసన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో అడివి శేష్‌ఫస్ట్‌లుక్ చిత్రాన్ని పోస్ట్ చేశారు.. అడివి శేష్ 2022 లో చేసిన మేజర్ ఉన్నికృష్ణన్ బయోపిక్ మేజర్ బ్లాక్‌బస్టర్ విజయంతో దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారు.. ఇపుడు చేస్తున్న మెగా ప్రాజెక్టు అడివి శేష్‌కు రెండో స్ట్రయిట్ హిందీ మూవీ కానుంది.. హిందీ, తెలుగు భాషల్లో చిత్రీకరిస్తున్నారు. ప్రతి భాష సంస్కృతిని బట్టి దీన్ని విభిన్నంగా ట్రీట్ చేస్తున్నామని తెలిపారు. మరిన్ని వివరాలు త్వరలో జేస్తామన్నారు.



# సాయితేజ్‌కు గోల్డెన్ ఇయర్...

మెగా సుప్రీమ్‌హీరో సాయితేజ్,సంయుక్త మీనన్ హీరోహీరోయిన్లుగా వచ్చిన సినిమా విరూపాక్ష...కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహించారు. ఈసినిమా సాయితేజ్ కెరీర్ మొదటి 100 కోట్లు కలెక్ట్‌చేసిన సినిమాగా బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది.. ముఖ్యపాత్రలు పోషించిన రాజీవ్ కనకాల, సోనియాసింగ్, రవికృష్ణతోపాటు అజనీష్ లోకనాథ్ అందించిన మ్యూజిక్ ప్రత్యేక ఆకర్షణగా నిలచింది. 2023లోరిలీజ్‌అయి బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిం ది.. థియేటర్‌లో రిలీజ్ అయి బ్లాక్‌బస్టర్‌గా నిలిచి నెట్ ఫ్లిక్స్‌లో దుమ్మురేపింది.



# తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి దృష్టికి ‘మా-ఎపి’ ప్రతిపాదనలు

తెలంగాణ ప్రభుత్వ నూతన సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ తరపున కొన్ని ప్రతిపాదనలు పంపినట్టు ‘మా-ఎపి’ వ్యవస్థాపకుడు,దర్శకుడు దిలీజ్ రాజా తెలిపారు.. నూతనంగా తెలంగాణ ప్రభుత్వంలో సినిమాటో గ్రఫీ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారికి అభినందనలు అని పేర్కొన్నారు. తెలంగాణలో సినిమాలు నిర్మిస్తున్న నిర్మాణ సంస్థలు కోటి రూపాయల సబ్సిడీని ప్రకటించాలని ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. తెలుగుసినిమాలు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో విడుదల అవుతున్న నేపథ్యలో జిఎస్టీ మినహాయింపు కూడ నిర్మాతలకు వర్తించేలా తెలంగాణ కొత్త ప్రభు త్వం జివోను జారీ చేయాలని విజ్ఞప్తిచేశారు..



తెలంగాణలో అధికారికంగా ఉన్న 485 సినిమా హాల్స్‌లో ఆంధ్రాలోని 1097 థియేటర్లలో చిన్న సినిమాలను కూడ ప్రతినెలలో ఒక వారం రోజులు విధిగా ప్రదర్శించాలనే నిబంధనను పరిశీలించాల్సిందిగా కోరినట్టు తెలిపారు.. సినిమా నిర్మాణ వ్యయం భారీగా పెరిగిన నేపథ్యంలో నిర్మాతల వెసులుబాటు కోసం ఆంధ్ర, తెలంగాణ నిర్మాణ సంస్థలు కోటిరూపాయల సబ్సిడీని ప్రకటించేలా సినిమాటోగ్రఫీశాఖ మంత్రితో కలిసి తెలంగాణ నూతన సిఎం రేవంత్‌రెడ్డితో చర్చలుజరుపుతామని దిలీజ్‌రాజా పేర్కొన్నారు. వినోదం అందిరికీ అవసరం కావటంతో తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు సినిమాల నిర్మాణాలకు తగిన రాయితీలు అందజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తంచేశారు.




# హారర్ మూవీ అంటే భయపడ్డా..

**ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది: ఖుషీ రవి**

**శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం పిండం... ఈసినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి నిర్మించారు.. అవసరాల శ్రీనివాస్, ఈశ్వరీరావు నటించారు.. ఈనెల 15న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో హీరోయిన్ ఖుషీరవి మీడియాతో మాట్లాడారు.**



**పిండం ..ప్రయాణం ఎలా మొదలైంది?**

మొదట నేను కథ విన్నపుడు మేరీ అనే ఆ తల్లిపాత్ర చేయటం కరెక్టేనా అన్పించింది.. ఇది నా మొదటి తెలుగు సినిమా.. అయితే ప్రయో గాలు చేటం ఇష్టం... ఛాలెంజిగ్‌గా తీసుకుని ఈసినిమా చేశాను. మేరీగా నన్ను ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంఉంది.. అలాగే తెలుగులో రుద్ర అనే మరో సినిమాచేస్తు న్నాను.. అందులో నేను ట్రాన్స్‌జెండర్ పాత్ర పోషిస్తున్నాను.. ఇలా చాలెంజింగ్ పాత్రలు చేయటాన్ని నేను ఎక్కువ ఇష్టపడతాను. పాత్రకి ప్రాధాన్యత ఉంటే కమర్షియల్ సినిమాలు కూడ చేస్తాను.

**హారర్ జానర్ చిత్రాలపై మీ అభిప్రాయం?**

దియా దర్శకుడు అశోక్ గారిని నేను గురువుగా భావిస్తాను.. ఆయన నాకు విభిన్న జానర్లలో చిత్రాలుచేయాలని చెప్పారు.. నేను దాన్ని నమ్మి విభిన్న జానర్ సినిమాలుచేస్తున్నాను... ఒకే తరహా చిత్రాలు చేసినా ప్రేక్షకులకు బోర్ కొడుతుంది.. హారర్ సినిమా అంటే మొదట కాస్త భయపడ్డాను.. కానీ చిత్రీకరణ సమయంలో ఎలాంటి భయం లేకుండా నటించాను..

**మీ పాత్ర కోసం ఏమైనా హోంవర్క్ చేశారా?**

నేను మనుషులను ఎక్కువగా గమనిస్తూఉంటా.. ఒక పాత్రలో నటించటం కంటే, సహజంగా ఆపాత్రలా ప్రవర్తించటానికి ప్రయత్నిస్తా.

**శ్రీరామ్, ఇతర నటీనటులతో కలిసి పనిచేయటం ఎలా ఉంది?**

శ్రీరామ్‌గారితో కలిసి నటించటం ఎంతో సంతోషంగా ఉంది.. ఆయన నటించిన చిత్రాలు చూశాను.ఆయన పెద్ద నటుడు కదా ఎలా ఉంటారో అనుకున్నాను.కానీ ఆయన సెట్‌లో అందరితో ఎంతో సరదాగాఉంటారు. నేను శ్రీరామ్ గారి నుంచిఎంతో నేర్చుకున్నాను..

# ‘తికమకతాండ’ ముచ్చట్లు

ఊరందరికీ మతిమరుపు అనే కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులముందుకు వస్తున్న చిత్రం ‘తికమకతాండ’.. ఆఊరికి ఒక అమ్మవారు ఉండటం, అమ్మవారి విగ్రహం మాయం అవటం తిరిగి ఊరువారు ఆ విగ్రహాన్ని పట్టుకున్నారా? లేదా? అనేది కథాంశం.. ఈమూవీనుంచి ఇప్పటి వరకు వచ్చిన ఫస్ట్‌లుక్, టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింద.. నిర్మాత తిరుపతి శ్రీనివాస్ మాట్లాడుతూ, ట్విన్స్ రామ్ హరి హీరోలుగా కొత్త ప్రయోగంతో ఈసినిమాను తెరకెక్కించటం జరిగిందన్నారు.మతిమరుపుతోఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయో అందిరికీ తెలిసిందే అని, ఒక కొత్త కాన్సెప్ట్‌ను తీసుకున్నామన్నారు. కామెడీగా ఉంటూనే ఎమోషనల్ కంటెంట్ ఉన్న సినిమా అన్నారు.యాని, రేఖ నిరోషా ఈసినిమాలో హీరోయిన్లుగా పరిచయం అవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు వెంకట్ తనను నమ్మి అవకాశం ఇచ్చిన నిర్మాత తిరుపతి శ్రీనివాస్‌గారికి ధన్యవాదాలు అన్నారు. మా సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు.



# పిల్లల్ని విహారయాత్రకు పంపుతున్నారా?



డిసెంబరు నెల వచ్చిందంటే చాలు.. పాఠశాల చిన్నారులకు విహార, విజ్ఞాన యాత్రలు మొదలవుతాయి. వీటికి వెళ్తామని పిల్లలు మారాం చేస్తారు. తల్లిదండ్రులేమో అక్కడెలా ఉంటారో, అనుకోని ప్రమాదాలేమైనా చుట్టుముడతాయేమో అన్న సందేహాలతో కాదనదేస్తారు. దీంతో నొచ్చుకోవడమే కాదు.. భవిష్యత్తులో సొంత నిర్ణయాలు తీసుకోవడానికీ వెనకాడతారు. అలా కాకూడదంటే ఈ జాగ్రత్తలు చెప్పి పంపించండి. భద్రంగా తిరిగి వస్తారు. పిల్లల్ని ఏ ప్రాంతాలకు తీసుకెళ్తున్నారో? అక్కడ సౌకర్యాలు ఎలా ఉంటాయో అన్నీ ముందే తెలుసుకోండి. వారు వెళ్లే చోట ఉండేఅత్యవసర నంబర్లూ, దగ్గర్లో ఉండే మీ సన్నిహితుల వివరాలూ వంటివి అందుబాటులో ఉంచుకోండి. ఇవన్నీ మిమ్మల్ని కుదుట పరుస్తాయి.

- ఇక, చిన్నారుల విషయానికి వస్తే.. వారికి కొత్త ప్రదేశంలో ఎలా ఉండాలి? నలుగురితో ఎలా వ్యవహరించాలి? ఆపత్కాలంలో ఎలా స్పందించాలి. వంటివన్నీ ముందే తెలియజేయండి. ఇలా చేస్తే అక్కడికెళ్లాక ఇబ్బందిపడకుండా ఉంటారు.
- సాధారణంగా పిల్లలు చిన్న చిన్న బహుమతులకూ తినుబండారాలకూ ఆకర్షితులవుతారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వాటిని తీసుకోవద్దనీ, ఇతరులు చెప్పే మాటల్ని నమ్మొద్దనీ.. ఏమున్నా ఉపాధ్యాయులతో పంచుకోవాలనీ చెప్పండి. ఇలాంటి పరిస్థితులు తలెత్తితే అప్రమత్తంగా ఉంటారు.
- కొత్త ప్రదేశాలకు వెళ్లినప్పుడు..ఎక్కడో ఒకచోట సరదాగా సమయం గడుపుతుంటారు. అలా అక్కడే ఉండిపోవద్దనీ, ఒంటరిగా ఎక్కడికీ వెళ్లొద్దనీ చెప్పండి. వారు ఏం చేసినా సమూహంలోనే చేయాలనే విషయాన్నీ, లేదంటే ముంచుకొచ్చే ప్రమాదాలనూ వివరించండి. అర్థం చేసుకుంటారు.
- బయటకు వెళ్లినప్పుడు అక్కడి వాతావరణం, పరిసరాలు శుభ్రంగా ఉండకపోవచ్చు. ప్రాథమిక ఆరోగ్య సూత్రాలను చెప్పి వాటిని పాటించమనండి. ఈ రోజుల్లో పిల్లలు ఫోనుల్లో నంబర్లు సేవ్ చేసుకుంటారు. తప్పు అడిగితే చెప్పలేరు. వీలైతే వారికి అత్యవసరంగా చేయాల్సిన నాలుగు నంబర్లను చిన్న పుస్తకంలో రాసివ్వండి. రెండింటిని గుర్తుండిపోయేలా బట్టీపట్టించండి. అత్యవసర సమయంలో ఉపయోగపడతాయి. ❑

# 'ఆదివానం' నుంచి అధికార మార్గం..

**గత ముప్పై ఐదేళ్ల క్రితం ఆదివాసుల సమస్యలను ఎదిరించడానికి అడవిబాట పట్టిన 'ఆమె' నేడు అధికార పక్షంలో ఒక ముఖ్యమైన పాలనాదీశురాలు. తెలంగాణ రాజకీయ చరిత్రలో ఆమె మకుటం లేని మహారాణిగా నిలిచింది. నేటి ప్రజా ప్రభుత్వంలో ఆమె తెలంగాణ కేబినెట్ మంత్రి. ఆమె పేరే ధనసరి ఆనసూయ అలియాస్ సీతక్క. డిసెంబర్ 7న మూడో శాసన సభలో కొలువుదీరిన ఆమె. ఎల్‌బి స్టేడియంలో హర్షద్వానాల మధ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ శాసనసభలోనే ఇప్పటివరకు సీతక్క తొలిఆదివాసీ మంత్రి కావడం విశేషం.**



ములుగు ప్రజలకేకాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సీతక్కగా సుపరిచితమైన డాక్టర్ ధనసరి అనసూయ రాజకీయ రంగంలో అంచెలు అంచెలుగా ఎదుగుతూ ఇప్పుడు అధికార కాంగ్రెస్ ప్రభుత్వంలో పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రిగా కొలువుదీరారు. డాక్టర్ అనసూయ నిరుపేద గిరిజన కుటుంబంలో పుట్టింది. ఆదివాసీ కోయతెగకు చెందిన ఆమె ఉమ్మడి వరంగల్ జిల్లా ములుగు దగ్గరలోని జగ్గన్నగూడెంలో ధనసరి సమ్మక్క, సమ్మయ్య దంపతులకు 1971, జులై 9న జన్మించింది. బాల్యం నుంచి బాగా చదుకోవాలని పట్టుదలతో బడికి వెళుతున్న సందర్భంలో ఆమెకు కొన్ని ఆటంకాలు వెంబడించాయి. తన 14 ఏళ్ళ వయసులోనే అన్నయ్య సాంబయ్యను పోలీసులు అకారణంగా ఎన్ కౌంటర్ చేశారు. ఈ సంఘటనతో కలత చెందిన ఆమె ప్రజా వ్యతిరేక శక్తులను ఎదిరించడానికి 1988లో అన్నల బాట (అడవిదారి) పట్టింది. అప్పుడే ఆమె అడవిలో 'సీతక్క'గా మారిది. కొన్నాళ్ళ తర్వాత పోలీసుల చేతికి చిక్కి కొద్ది రోజులు జైలు జీవితం గడిపింది.

జైలు నుండి విడుదలయ్యాక ఇంటర్, డిగ్రీ దూరవిద్య ద్వారా పూర్తి చేసుకొని అప్పటి పరిస్థితులను బట్టి మళ్ళీ బుల్లెట్ పట్టింది. వార్ ఉద్యమంలో కమాండర్ స్థాయికి ఎదిగింది. తన సహచరుడు అయిన కొత్తగూడ మండలం మోకాళ్లపల్లికి చెందిన కుంజా రాముని పెళ్లి చేసుకుంది. కుమారుడు సూర్య జన్మించాక అమ్మమ్మ ఇంట్లోనే పెట్టి ఉద్యమాన్ని, కుటుంబాన్ని వేరుగా చూసింది. 2001లో బుల్లెట్‌ను వీడి ప్రజా జీవితంలోకి ప్రవేశించింది. తన కుటుంబాన్ని చూసుకుంటూనే ప్రజా సమస్యల పరిష్కారానికి బ్యాలట్ వైపు మొగ్గు చూపింది. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ములుగు (ఎస్టీ) టికెట్‌ను సీతక్కకు కేటాయించారు. రాజకీయ అనుభవంలేని కారణంగా తిలిసారిగా (2004) ఓడిపోయింది. 2009లో మహా కూటమి నుండి తన నియోజకవర్గంలోని ప్రజలందరికి చేరువై ఎమ్మెల్యేగా గెలిచి ప్రతిపక్షంలోనూ ప్రజా పోరాటాన్ని కొనసాగించింది. తెలంగాణ అసెంబ్లీలో ఆదివాసీల తరపున అటవీ హక్కులు, గూడేం అభివృద్ధి గురించి ప్రశ్నించే గొంతుకగా మారింది. మరోవైపు ఎల్‌ఎల్‌బి చదువు పూర్తి చేసుకుంది. 2017 కాంగ్రెస్ పార్టీలో చేరిన సీతక్కకు ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ ఏఐసిసి కమిటీలో కార్యదర్శిగా నియమించారు. తను రాజకీయ జీవితాన్ని అనుభవిస్తూ న్యాయశాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (ఎల్ఎల్ఎం) చదువుకున్నారు. 2018లో కాంగ్రెస్ నుంచి గెలిచినా ప్రతిపక్ష పాత్ర పోషించాల్సి వచ్చింది. మొక్కవోని దీక్షలాగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ మరోపక్క ఉస్మానియా యూనివర్సిటీ నుండి పొలిటికల్ సైన్స్‌లో 'తెలంగాణకు గొత్తి కోయలు వలస రావడానికి గల సామాజిక అంతరాలు' అనే అంశం మీద పి.హెచ్.డి పట్టా పొందినారు. ఎమ్మెల్యేగా ఉంటూ డాక్టరేట్ పొందిన తొలి ఆదివాసీ మహిళ మరియు డాక్టర్ సీతక్కగా రికార్డ్ సొంతం చేసుకున్నారు. 2019-20 మధ్య కరోనా మహమ్మారికి అకాలవికలమైన ఆదివాసరులు మంగపేట, వెంకటాపురం పరిధిలోని అడవిలో నిరాశ్రయులుగా మిగిలారు. బంధాలు బంధుత్వాలు తెగిపోయిన పరిస్థితుల్లోనూ 'నేనున్నా' నంటూ కాలినడక నడుస్తూ గొత్తికోయలను ఆదుకున్నది ఈ సీతమ్మ. ఈ ఏడాది ఆగస్టులో భారీ వర్షాలకు ములుగు నియోజవర్గంలోని ఏటూరునాగారం మండలం మల్యాల, కొండాయి, దొడ్ల తదితర ఆదివాసీ గ్రామాలు నీట మునిగినవి. అలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రతిపక్ష నాయకురాలి హోదాలోనూ పునరావాస సేవలు స్వశక్తితో అందించారు. ప్రభుత్వం నుండి ఆదివాసులకు ఎలాంటి సహాయం అందలేదు. తన నియోజక పరిధిలోని కొన్ని ఏజెన్సీ గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్,స్టడీ మెటీరియల్, ఎగ్జామ్స్ మెటీరియల్ పంచి పెట్టారు. అక్కడి జనాలని కదిలిస్తే మా తరంలో కాకతీయుల ఆరాచకాలపై తిరగబడ్డ వీరవనితలు సమ్మక్క సారక్కలను చూడలేదు కాని ప్రజా సమస్యలపై వీరోచితంగా పోరాడుతూ నేడు తెలంగాణ సేవకురాలిగా నిలిచిన సీతక్కను చూడటం తమ అదృష్టంగా భావిస్తున్నామ'ని ఆదివాసులు, గిరిజనేతరులు సైతం పేర్కొనటం విశేషం. 'తెలంగాణ మంత్రిమండలిలో ఇటీవల సీతక్క పంచాయతీ రాజ్, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి విధులు స్వీకరించారు. భవిష్యత్తులోనూ మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో యావత్తు తెలంగాణ ప్రజలకు సేవ చేస్తారని ప్రత్యేకించి గిరిజనలు హక్కులకు భరోసా కల్పిస్తారని ఆశిద్దాం.




**- గుమ్మడి లక్ష్మీనారాయణ**

# బీరపొట్టు కారప్పొడి



**కావల్సినవి:** బీరపొట్టు - రెండు కప్పులు సెనగపప్పు-మినపప్పు, నువ్వులు - పావుకప్పు చొప్పున ఇంగువ- చిటికెడు, ఎండుమిర్చి - ఐదారు (కావాలనుకుంటే ఇంకొన్ని వేసుకోవచ్చు.) చింతపండు- కొద్దిగా, వెల్లుల్లి రెబ్బలు - ఐదారు, కరివేపాకు - పది ఆకులు, నూనె - పావుకప్పు, ఉప్పు, తగినంత.

**తయారీ విధానం:** బాణలిలో రెండు చెంచాల నూనె వేడిచేసి బీరపొట్టును పచ్చివాసన, నీరు పోయేంత వరకూ వేయించుకోవాలి. ఇప్పుడు నువ్వుల్ని నూనె లేకుండా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. అదే బాణలిలో మిగిలిన నూనె వేడిచేసి సెనగపప్పు, మినపప్పు, ఇంగువా, ఎండుమిర్చి వెల్లుల్లి రెబ్బలు, చింత పండు, కరివేపాకు వేయించుకుని పొయ్యి కట్టేయాలి. ముందుగా బీర పొట్టును మిక్సీలో మెత్తని పొడిలా చేసుకోవాలి. తరవుకు సెనపప్పు, మినపప్పు, ఎండుమిర్చీ, వెల్లుల్లీ, కరివేపాకు, ఇంతపండు, తగినంత ఉప్పు మిక్సీలో వేసు కుని పొడిలా చేసుకోవాలి. ఈ కారాన్ని చేసిపెట్టుకున్న బీర పొట్టు పొడిలో వేసి కలిపితే సరి పోతుం ది. ఈ పొడిని వేడి వేడి అన్నం, నెయ్యితో కలిపి తింటే రుచిగా ఉంటుంది. ఇది వారం వరకూ నిల్వ ఉంటుంది. ❑

# అతిగా పంచుకుంటున్నామా !



**ఈ డిజిటల్ యుగంలో గోప్యత పాటించడం కష్టమవుతోంది. కొంతమంది వారి వ్యక్తిగత విషయాలు, భాగస్వామితో వాళ్ల అనుబంధాన్ని సోషల్‌మీడియాలో అతిగా పంచుకుంటున్నారు. ఇలాంటి అలవాట్లు భవిష్యత్తులో ప్రమాదకర పరిస్థితులకు కారణమవుతాయంటున్నారు నిపుణులు..**

- కొందరు తరచూ వారికి సంబంధించిన విషయాలను సోషల్ మీడియాలో పోస్టు చేసి, లైక్స్, కామెంట్లు ఎన్ని వచ్చాయో, ఎవరేమంటున్నారోనని మాటిమాటికీ చెక్ చేసుకుంటుంటారు. ఇలాంటి వారు ఎదుటి వారి అభిప్రాయాలను బట్టి వాళ్ల బంధాన్ని అంచనా వేసుకుంటుంటారు. ఈ ఆలోచనా తీరు చక్కని బంధం బీటలు వారడానికి కారణం అవుతోంది.
- ఇలాంటి సంస్కృతి ఇతరులతో ఒక రకమైన పోలిక, పోటీతత్వ వాతావరణాన్ని ఏర్పరుస్తుంది. తమ బంధాన్ని అందరికీ ఒక పర్‌ఫెక్ట్, సంతోషకరమైన జంటగా చూపించాలనే తాపత్రయం ఉంటుంది. కొందరు తమకంటూ ప్రత్యేకమైన గుర్తింపు ఉండాలనీ ఇటువంటివి చేస్తున్నారు. మరికొందరైతే తమ బంధంలోని ఎత్తుపల్లాలను ముక్కూమొహం తెలియనివారికి చెప్పి.. వాళ్ల నుంచి సలహాలు, సానుభూతి ఆశిస్తున్నారు. ఇది ఏమాత్రం మంచి మార్పుకాదు. వ్యక్తిగత విషయాలు పోస్ట్ చేయటానికి ఎటువంటి హద్దులూ పెట్టుకోకుండా ఇలా చేయడం వల్ల సంతోషంగా ఉన్న బంధాన్ని చేజేతులా విచ్ఛిన్నంచేసుకున్నవారు అవుతారు.
- కొందరు తమ పాత స్నేహితులకు.. ప్రస్తుత వీరి జీవితం ఎలా ఉందో తెలియజేయాలనే ఉద్దేశంతో కూడా ఇలా అతిగా పంచుకుంటుంటారు. ఇవన్నీ తమ వ్యక్తిగత విషయాలని తెలియనివారికి తెలియచెప్పి కోరి కష్టాలు తెచ్చుకున్నట్టు అవుతుంది. అందుకే సోషల్ మీడయాలో వ్యక్తిగత జీవితం గురించి పంచుకునేటప్పుడు కచ్చితమైన హద్దులు నిర్మించుకోండి. ❑

# ఉల్లిపొట్టుతో ఆరోగ్యం..



**ఇంట్లో వంటచేసేటప్పుడు కచ్చితంగా ఉల్లిపాయ వేయాల్సిందే. తర్వాత వాటి పొట్టుని పారేస్తాం. కానీ దాంతో ఇతరత్రా ఆరోగ్య ప్రయోనాలూ ఉన్నాయి. అవేంటో చూసేద్దాం.**

- కొన్ని సార్లు అలర్జీల కారణంగా పాదాలు దురద పెడుతుంటాయి. అలాంటప్పుడు ఉల్లి, వెల్లుల్లి పొట్టును గోరువెచ్చని నీటిలో వేసి పాదాలను ఆ నీటిలో ఉంచితే చాలు. దీనిలోని యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఇన్‌ఫెక్షన్లను దూరం చేస్తాయి.
- చాలామందిలో నిద్రలేమి సమస్య ఉంటుంది. దాన్ని తగ్గంచడానికి ఉల్లిపొట్టు ఉపయోగపడుతుంది. దీనిలోనూ పోషకాలూ, ఖనిజాలూ నిండుగా ఉంటాయి. ఒక కప్పు నీటిని వేడి చేసి అందులో ఉల్లిపొట్టు వేసి మూడు నిమిషాలు మరగనివ్వాలి. అందులో కాస్త నిమ్మకాయరసం, తేనె జోడించి ఆరోగ్యకరమైన టీని ఆస్వాదించవచ్చు.ఇది ఇంద్రియాలను శాంతపరిచి, కమ్మని నిద్రని అందిస్తుంది. ఆ. పొట్టు మరిగించిన నీళ్లు క్రిమిసంహారకంగా పనిచేస్తాయి. గొంతులో నొప్పి, మంటను తొలగిస్తాయి. శ్వాసకోశ సమస్యలు రాకుండా ఉంటాయి. గొంతు ఇన్‌ఫెక్షన్లు రావు. ❑

## చెలి చిట్కా

ఇడ్లీలకి మినపప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి.❑

# ముగ్గులకు ఆహ్వానం



ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడు తున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది... **సూచనలు**

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:**

**ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.
మెయిల్ : cheli@vaartha.com**

# సనాతన ధర్మం ఉత్తమ మార్గం !

**అన్ని ధర్మములు కంటే సనాతన ధర్మం** గొప్పది మానవ జీవితం విలువలు గురించి ప్రభోదించే ప్రధాన సందేశం ఈ సనాతన ధర్మం ఈ నడవడికను అనుసరించడంతో ఉత్తమ సుగుణాలు అలవర్చుకోవాలి. అందుకే మానవుడు అందరూ మసలుకోవాలి. అప్పుడే ఈ జీవితానికి సార్థకత అని గ్రహించాలి. విలువైన మానవ జీవితం యొక్క విలువలు తెలుసుకోవాలి. ఈ లోకంలో ఏదీ శాశ్వతం కాదు. అని అందరూ గ్రహించాలి. శాశ్వతం కాని ఈ దేహంపై మోహం ఎందులకు ఇతరుల



నాతన ధర్మం పాటించాలి దైనందిక జీవనంలో మానవుడు సత్య, ధర్మ, శాంతి, ప్రేమలతో ప్రతి నిత్యం మసలుకోవాలి. సానతన ధర్మంతో ప్రతి నిత్యం ఉండడం మానవుడు అలవాటు చేసుకోవాలి. ఇతరుల క్షేమం కోరుకోవాలి. దయా గుణం, ధర్మ గుణం, దానగుణం కలిగి ఉండాలి. ఇతరులు క్షేమం కోరుకోవాలి. దయా గుణం, ధర్మ గుణం, దాన గుణం కలిగి ఉండాలి. అట్టివారు విశ్వ వ్యాప్తంగా కీర్తింపబడతారు. మహనీయులు చరిత్ర సనాతన ధర్మంతో ముడిపడి వున్నది. మనిషిని ఉన్నత స్థానంలో నిలబెడుతుంది. మానవత్వంతో సేవ కోసం మనం కొంత సమయం కేటాయించాలి. తన స్వార్థం, తన వారు, తన అనేది వదులుకోవాలి అన్న నగ్న సత్యం సనాతన ధర్మం మనకు ప్రభోదిస్తుంది. మహనీయులు స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంస బోధనలలో మనకు ఇవే కనిపిస్తాయి. వినిపిస్తాయి. సర్వ ధర్మములలో సనాతన ధర్మం ఒకటి. ధర్మరాజు సనాతన ధర్మం పాటించి లోకానికి ధర్మరాజు అయ్యాడు. సత్యం పాటించిన వారందరూ సానతన ధర్మం విశిష్టత తెలుసుకోగాలిగారు. అట్టి సనాతన ధర్మం మనం కాపాడాలి. హిదూ సంస్కృతికి నిదర్శనం సనాతన ధర్మం.

**- ఎల్ ప్రఫుల్ల చంద్ర**

ఆధ్యాత్మికం

# ముఖాన్ని మెరిపించే సబ్జా గింజలు



సబ్జాగింజలు ఆరోగ్యాన్నే కాదు.. అందాన్నీ పరిరక్షిస్తాయి. ఒమెగా ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉండే ఈ గింజలు ముఖాన్ని మెరుపులీనేలా చేస్తాయి. రెండు చెంచాల పాలల్లో కాసిని సబ్జా గింజలను వేసి అరగంట నాననివ్వాలి. తర్వాత వాటికి చెంచా తేనె కలిపి మెత్తగా అయ్యేలా మిక్సీ పట్టుకోవాలి. ముఖాన్ని శుభ్రపరిచి ఈ మిశ్రాన్ని రాయాలి. పది నిమిషాలు ఆరనిచ్చి గోరువెచ్చని నీటితో కడగాలి. వీటిలో ఉండే విటమిన్ ఇ, పాలీఫినాల్స్, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు ముఖంపై మచ్చలు, కంటి కింద నల్లని వల యాలను తగ్గస్తాయి. చర్మాన్ని పొడిబారకుండా కాపాడతాయి. వారానికొకసారి వేసే ఆ మాస్క్ ముఖాన్ని మెరిసేలా చేస్తుంది.

**కలబందతో...** రెండు చెంచాల సబ్జా గింజలను పావుకప్పు గోరువెచ్చని పాలల్లో అరగంట నాననివ్వాలి. ఇందులో చెంచా చొప్పున తేనె, కలబంద గుజ్జు, నిమ్మరసం కలిపి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. ఇప్పుడు ముఖాన్ని శుభ్రం చేసి.. బ్రష్‌తో ఈ మిశ్రాన్ని రాయాలి. ఆపై 20 నిమిషాలాగి మర్దనా చేస్తూ, గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఈ మాస్క్‌తో మృతకణాలు తొలగుతాయి. యాంటీ బ్యాక్టీరియల్ గుణాలున్న తేనె చర్మాన్ని ఆరోగ్యంగా మృదువుగా మారిస్తే, కలబంద మచ్చలను దూరం చేసి ముఖానిక అద్దంలాంటి మెరుపునిస్తుంది. నిమ్మరసంలోని సి విటమిన్ చర్మానికి మెరుపుతో పాటు స్కిన్‌టోన్‌నూ మెరుగుపరుస్తుంది.యాంటీబయాటిక్‌గా పనిచేసి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ❑



### కెరీర్ చివరి టెస్ట్‌మ్యాచ్‌లో

# వార్నర్ టాప్ రికార్డ్

**పెర్త్:** మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లోభాగంగా పెర్త్ వేదికగా పాకిస్థాన్ జట్టుతో జరిగిన తొలి టెస్ట్‌లో ఆతిథ్య ఆసీస్ జట్టు పైచేయి సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆసీస్ డేవిడ్ వార్నర్ 26వ టెస్ట్ శతకంతో విజృంభించింది. 211 బంతుల్లో 164 పరుగులుచేసి వార్నర్ రికార్డు సృష్టించాడు. వీటిలో 16 ఫోర్లు, నాలుగు సిక్స్‌లు కూడా ఉన్నాయి. తొలిరోజు ఆటముగిసే సమయానికి 85 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 346 పరుగులుచేసింది. వార్నర్‌శతకానికి ఉస్మాన్ ఖ్వాజా 41, స్టీవ్‌స్మిత్ 31, ట్రావిస్ హెడ్ 40పరుగులతో ఓమోస్తరు ఇన్నింగ్స్ తోడయ్యాయి. ఆసీస్ తొలిరోజే భారీ స్కోరుచేసింది. ఆటముగిసే సమయానికి మిచెల్ మార్ష్ 15, అలెక్స్ కానయరీ 14 క్రీజ్‌లో ఉన్నారు. పాక్ బౌలర్లలో అమీర్‌జమాల్ రెండువికెట్లు, షాహీన్ అఫ్రిది, ఖుర్రమ్ షెహజాద్, ఫహీఫ్ అష్రాఫ్‌లు తలో వికెట్‌తీసారు. తన కెరీర్ చివరిదశలో డేవిడ్ వార్నర్ శతకంతో రికార్డు సృష్టించాడు. డబుల్ సెంచరీదిశగా వెళ్లిన వార్నర్ ఇమామ్ ఉల్‌హక్‌కు క్యాచ్ ఇచ్చి 164 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలుచేసిన క్రికెటర్‌గా మొదటిస్థానంలో నిలిచాడు. డేవిడ్ వార్నర్ 49, సచిన్ టెండూల్కర్ 45, క్రిస్‌గేల్ 42, సనత్‌జయసూర్య41, మాథ్యూ హేడెన్ 40, రోహిత్‌శర్మ 40 సెంచరీలుచేసారు. ఇక ఆసీస్ తరపున టెస్టుల్లో అత్యధిక పరుగులుచేసిన ఆటగాళ్ల జాబితాలో రికీపాంటింగ్ 13,378, అలెన్‌బోర్డర్ 11174, స్టీవ్‌వా 10,927, స్టీవ్‌స్మిత్ 9351, డేవిడ్ వార్నర్ 8651, మైఖెల్ క్లార్క్ 8643 పరుగులుచేసిన రికార్డు ఉంది.

# ఇంగ్లండ్ మహిళల జట్టుపై భారత్ ఆధిపత్యం

## తొలిరోజు ఏడు వికెట్ల నష్టానికి 410 పరుగులు




**ముంబయి:** మహిళల టెస్టుక్రికెట్‌లో భారత అమ్మాయిలు అదరగొడుతున్నారు. మహిళల టెస్టు క్రికెట్ చరిత్రలో రెండో జట్టుగా భారత అమ్మాయిల జట్టు నిలిచింది. ఇంగ్లండ్‌పై తొలిరోజే 410/7 పరుగులుచేసింది. తొలిరోజు జరిగిన మ్యాచ్‌లో నలుగురు బానయటర్లు అర్ధసెంచరీలు సాధించి శెహభాష్ అనిపించారు. దీనితో భారత్ 400 పరుగుల మార్క్‌ను దాటేసింది. ఓపెనింగ్‌లో కొంత ఇబ్బందులు పడినా ఇతర బ్యాటర్లు పుంజుకుని మరీ దూకుడుగా ఆడారు. మహిళల టెస్ట్ క్రికెట్‌లో ఒకేరోజు 400కిపైగా పరుగులుసాధించడం ఇది రెండోసారి మాత్రమే. అంతకుముందు 1935లో కివీస్‌పై ఇంగ్లండ్ 431/4 స్కోరుచేసింది. ఇంగ్లండ్ వందో టెస్ట్‌మానయచ్‌లో తొలిరోజు భారత్ ఆధిపత్యం చూపించింది. తొలిరోజు ఆటముగిసేసమయానికి టీమిండియా ఏడు వికెట్లనష్టానికి 410 పరుగులుచేసింది. క్రీజ్‌లో దీప్తిశర్మ 60, పూజావస్త్రాకర్ నలుగు పరుగులతో ఉన్నారు. ఓపెనర్లలో స్మృతి మంధాన 17పరుగులుచేసి దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించింది. షెఫాలి వర్మ 19 పరుగులుచేసి క్రీజులో సర్దుకుంది. అయితే ఇంగ్లండ్ బౌలర్లు స్వల్ప వ్యవధిలోనే ఓపెనర్లను పెవిలియన్‌కు చేర్చారు. ఆ తర్వాత వచ్చిన అరంగేట్ర బానయటర్ శుభా సతీష్ 69 పరుగులుచేసింది. జెమీమా రోడ్రిగ్స్ 68 పరుగులతో కలిసి మూడో వికెట్‌కు 115 పరుగులుజోడించింది. శుభతోపాటు జెమీమా కూడా కొద్ది వ్యవధిలోనే ఔట్ అయ్యారు. టాప్‌ఆర్డర్‌లో ఇదనదరు బానయటర్లు రాణించడంతో 38 ఓవర్లకు భారత్ 190/4 స్కోరును సాధించింది. జెమీమా శుభ ఇద్దరూ ఔట్ కావడంతో ఇన్నింగ్స్‌ను పునర్మించే బాధ్యతను కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ చేపట్టింది. 49 పరుగులుచేసింది. యస్తికాభాటియా 66పరుగులతో ఐదో వికెట్‌కు 116 పరుగులుజోడించారు. ఈ నరకమంలో హర్మన్ అనవసరమైన పరుగులకోసంయత్నించి రనౌట్ అయింది. ఇకలోయర్ ఆర్డర్‌లో దీప్తిశర్మ 60 పరుగులుచేసి అర్ధసెంచరీ పూరినతచేసింది. ఆమెకు స్నేహ్‌రాణా 30 పరుగులు చేసి అండగా నిలిచింది. ఇంగ్లండ్ బౌలర్లలో లారెన్ బెల్ రెండు, కేట్‌నరకాస్, చార్లెట్‌డీన్, సోఫీ ఎక్లెస్టోన్‌లు తలో వికెట్‌తీసారు.



# రాహుల్‌కంటే వందరెట్లు బాధపడ్డా.. మామ సునీల్‌శెట్టి

**ముంబయి:** ఫామ్‌కోల్పోయి ఇబ్బందులపడుతూ విమర్శలెదురయినపుడు రాహుల్‌కంటే తానే ఎక్కువ బాధపడ్డానని, రాహుల్‌కంటే వందరెట్లు ఎక్కువ బాధపడినట్లు కెఎల్‌రాహుల్ మామ బాలీవుడ్ నటుడు సునీల్‌శెట్టి పేరొనకన్నారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన అల్లుడితో ఉన్న అనుబంధం గురించి సునీల్‌శెట్టి పంచుకున్నారు. మా మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. ఆతడిపై ట్రోలింగ్ నన్ను చాలా బాధించింది. ఆసమయంలో రాహుల్, అతియాకంటే 100 రెట్లు ఎక్కువ బాధపడ్డానని తల్లితండ్రులుగా పిల్లలు అనుభవించే బాధకంటే మనం ఎక్కువ అనుభవిస్తాం కదా. అయితేఆ నెగిటివిటీకి స్పందించవద్దని అల్లుడు చెప్పాడు. వాటికి తన బ్యాటే సమాధానం చెపుతుందని అన్నాడు. అన్నట్లుగానే బ్యాట్‌తోనే విమర్శలకు చెక్‌పెట్టాడని సునీల్‌శెట్టి అల్లుడు రాహుల్‌పై ప్రశంసలు కురిపించాడు. రాహుల్ ఆట అంటే తనకు ఎంతో ఇష్టమని ఆతడి ఆటను తాను అమితంగా ఆరాధిస్తానని, సునీల్ అన్నాడు. రాహుల్‌కు అతిపెదనద చీర్ లీడర్‌ని నేనేనని, ఆతడి ఆటను చూడటానికిఎంతగానోప్రేమిసానతనని ఆతడు నాకు అల్లుడే కావొచ్చు. కానీ నేను మాత్రం ఆతడికి అభిమానినే అని సునీల్‌శెట్టి అన్నాడు.

## శ్రీలంక క్రికెట్ కన్సల్టెంట్‌గా సనత్ జయసూర్య

**కొలంబో:** శ్రీలంక క్రికెట్‌బోర్డు ఆదేశ దిగ్గజ ఆటగాడు సనత్‌జయసూర్యకు కీలక బాధ్యతలు అప్పగించింది. ఎస్‌ఎల్‌సీ జయసూర్యను ఒక సంవత్సరం పాటు పూర్తిస్థాయి క్రికెట్ కన్సల్టెంట్‌గా నియమించింది. జయసూర్య ఎంపిక తక్షణమే అమలుకువస్తుందని లంక బోర్డు ప్రకటించింది. 54 ఏళ్ల జయసూర్య 1991-2011 మధ్యలో లంక క్రికెట్ జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు. 1996 ప్రపంచకప్ తర్వాత జయసూర్య కెరీర్ ఒకరేంజ్‌లో సాగింది. జయసూర్య సహచరుడు కలువితరణతో కలిసి ప్రపంచ క్రికెట్‌కు విధ్వంసకర బ్యాటింగ్‌నుపరిచయం చేసాడు. కాగా వన్డే వరల్డ్‌కప్ 2023లో పేలవ ప్రదర్శన అనంతరం లంక క్రికెట్ వివిధ కారణాలచేత వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. ఈజట్టుపై ఐసిసి తాత్కాలిక నిషేధం కూడా విధించింది. తాజాగా ఆదేశ క్రీడా వ్యవహారాలమంత్రి హారీన్ ఫెర్నాండో ఐదుగురు సభునయలతో కూడిన కొత్త సెలక్షన్ కమిటీని నియమించారు. ఈ కమిటీకి మాజీ కెప్టెన్ ఉపుల్ తరంగచైర్మన్‌గా ఎంపికకాగా అజంతా మెండిస్ ఇండికా డిసారమ్, తరంగ పరణవితన, దిలువాన్ పెరీరాలు సభ్యులుగా ఉన్నారు.

## అండర్-19 యువక్రికెటర్లకు కెటిఆర్ బెస్ట్ విషెస్



**హైదరాబాద్:** దక్షిణాఫ్రికా వేదికగా వచ్చే జనవరి 19నుంచి ప్రారంభం అవుతున్న అండర్-19 క్రికెట్‌జట్టుకు ఇద్దరు తెలంగాణ యువకులు ఎంపిక కావడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన అరవెల్లి అవనీశ్ ట్రైసిరీస్‌కు ఎంపికయ్యాడు. అలాగే హైదరాబాద్‌కు చెందిన అభిషేక్‌సైతం ఈ ప్రపంచకప్ జట్టులో సభ్యుడిగా ఎంపికయ్యాడు. వీరిద్దరినీ అభినందిస్తూ మాజీ మంత్రి కెటిఆర్ ట్వీట్‌చేసారు. పోత్గల్‌గ్రామస్తుడు అరవెల్లి అవినాశ్ అండర్19 జట్టుకు ఎంపికయ్యాడు. నానియోజకవర్గ పరిదిలోని యువకుడు మరింత రాణించాలని కోరుతున్నా అని సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేసారు. హైదరాబాద్ యువకుడు మురుగన్ అశ్విన్‌కు కూడా కెటిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇద్దరు తెలుగు యువకులు అండర్19 ప్రపంచకప్ జట్టుకుఎంపికవడం ఎంతో గర్వకారణమని వారిని అభినందించారు.




## హాల్‌ఆఫ్ ఫేమ్‌లో ఇద్దరు టెన్నిస్ లెజెండ్‌లు

**న్యూఢిల్లీ:** టెన్నిస్‌కు సంబంధించి ప్రతిష్టాత్మకమైన హాల్‌ఆఫ్ ఫేమ్ జాబితాలోకి ఇదనదరు భారత దిగ్గజాలుప్రవేశించారు. భారత టెన్నిస్‌కు విశ్వవ్యాప్తంగా గుర్తింపుతెచ్చిన లియాండర్‌పేస్, విజయ్ అమృత్‌రాజ్ టెన్నిస్‌క్రీడకు సంబంధించి అత్యున్నత గౌరవాన్ని దక్కించుకున్నారు. ఆసియానుంచి హాల్‌ఆఫ్ ఫేమ్‌కు ఎంపికైన తొలి పురుష టెన్నిస్‌క్రీడాకారులుగా పేస్, అమృత్‌రాజ్‌లు నిలిచారు. వీరితోపాటే ప్రముఖ పాత్రికేయుడు రచయిత రిచర్డ్ ఎవాన్స్ కూడా టెన్నిస్‌లో అత్యున్నత గౌరవం పొందాడు. ఈజాబితాలో ప్రాతినిధ్యం పొందిన 28వ దేశంగా భారత్ రికార్డులకెకినకంది. 50 ఏళ్ల లియాండర్‌పేస్ పురుషుల డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో మాజీ నంబర్‌వన్‌గా చెలామణి అయ్యాడు. 90వ దశకంలో పేస్ కెరీర్ పీక్స్‌లో ఉంది. పేస్‌తన కెరీర్‌లో డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో 18 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు సాధించాడు. పేస్ 1996 ఒలింపిక్స్‌లో పురుషుల సింగిల్స్ విభాగంలో కాంస్యపతకం కూడా సాధించాడు. ఓవరాల్‌గా పేస్ 1990-2020 మధ్యలో 54 డబుల్స్ టైటిళ్లు సాధించాడు. విజయ్ అమృత్‌రాజ్‌పరంగాచూస్తే 709 ఏళ్ల భారత టెన్నిస్ లెజెండ్ 70,80 దశకాల్లో భారత్‌కు విశ్వవ్యాప్త గుర్తింపు తెచ్చాడు. కెరీర్‌లో ఓవరాల్‌గా 15 టైటిళ్లు సాధించిన అమృత్‌రాజ్ తర్వాత టెన్నిస్‌ప్రమోటర్, వ్యాఖానయతగా కూడా మంచి గుర్తింపు సాధించాడు.

# వాణిజ్యం

## ఫోర్బ్స్ బిలియనీర్స్ జాబితాలో లలిత్ ఖైతాన్

**ముంబై, డిసెంబర్ 14:** ఫోర్బ్స్ తాజా జాబితాలో కొత్తగా బిలియనీర్ 80 యేళ్ల వ్యాపారవేత్త లలిత్ ఖైతాన్ ప్రస్తుతం వార్తల్లో నిలిచారు. మద్యం విక్రయాల విషయంలో ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో భారత్ ఒకటిగా నిలిచింది. దీంతో రాడికో ఖైతాన్ కంపెనీ చైర్మన్ 80 యేళ్ల వయస్సులో దేశంలోని సరికొత్త బిలియనీర్‌గా మారారు. కంపెనీ ఆదాయం రూ.3,168 కోట్లుగా నిలిచింది. రాడికో ఖైతాన్ 8పిఎం విస్కీ, ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ, మ్యాజిక్ మూమెంట్స్ వోడ్కా, హిమాలయ పర్వత ప్రాంతాల్లో డిస్టిల్ చేయ బడిన రాంపూర్ సింగిల్ మాల్ట్ ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందాయి. వాస్తవానికి పెరుగుతున్న అమ్మకాలు, హ్యాపీనెస్ ఇన్ ఎ బాటిల్ జిన్‌తో సహా కొత్త ఉత్పత్తుల పరిచయం ఫలితంగా ఈ యేడాది కంపెనీ షేర్లు దాదాపు 50శాతం కంటే ఎక్కువ లాభపడ్డాయి. కంపెనీలో దాదాపు 40శాతం వాటా కలిగి ఉన్న లలిత్ ఖైతాన్ నికర విలువ ఒక బిలియన్ డాలర్లకు చేరుకుంది. దీంతో ఆయన సరికొత్త బిలియనీర్‌గా జాబితాలో అడుగుపెట్టారు. కోల్‌కత్తాకు చెందిన లలిత్ ఖైతాన్ అజ్మీర్‌లోని మాయో కాలేజ్, కోల్‌కతాలోని సెయింట్ జేవియర్స్ కాలేజీలో విద్యను అభ్యసించారు. అతను 1972-73లో రాడికో ఖైతాన్‌ను స్వాధీనం చేసుకున్నాడు. ఇది



చాలా బాధ్యతలతో కూడిన సంస్థ దానిని కొత్త శిఖరాలకు నడిపించింది. అతను తన నిర్వహణ శైలితో నైతిక, పారదర్శ కమైన కంపెనీ సంస్కృతిని పెంపొందించుకుంటూ కార్పొరేట్ గవర్నెన్స్ అత్యున్నత ప్రమాణాలను అవలంభించారు. రాడికో ఖైతార్ బాట్లింగ్ ప్లాంట్‌గా ప్రారంభమైంది. అయితే 1997లో లలిత్ కుమారుడు అభిషేక్ కంపెనీలో చేరిన తర్వాత బ్రాండెడ్ పానీయాల ఉత్పత్తిని ప్రారంభించాలని నిర్ణయించుకునే ముందు పెద్ద మొత్తంలో మద్యం ఉత్పత్తి చేసింది.

## ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ


### రూ.4లక్షల కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద

**ముంబై, డిసెంబరు 14:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు ఆల్‌టైమ్ గరిష్టానికి చేరాయి. నిఫ్టీ తొలిసారి 21,100 మార్కును అందుకుంది. వడ్డీరేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయం వెలువడటం సూచీల పరుగుకు కారణమైంది. ద్రవ్యోల్బణం కట్టడికి ఇన్నాళ్లు కీలక రేట్లు పెంచుతూ వచ్చిన ఫెడ్, తాజాగా రేట్లలో ఎలాంటి మార్పులూ చేయలేదు. పైగా 2024లో రేట్ల తగ్గింపు ఉంటుందని ప్రకటించింది.



గురువారం ఉదయం ఓపెన్ అయిన ఆసియా-పసిఫిక్ మార్కెట్లతో పాటు దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ట్రేడింగ్‌ను ఆరంభించాయి. చివరికి సెన్సెక్స్ 929.60 పాయింట్లు పెరిగి 70,514.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 256.35 పాయింట్ల లాభంతో 21,182.70 పాయింట్ల వద్ద నిలిచింది. ఇన్వెస్టర్ల సంపద రూ.4లక్షల కోట్లు పెరిగి రూ.355 లక్షల కోట్లకు చేరింది. డాలరుతో మారకంలో రూపాయివిలువ రూ.83.33గా ఉంది. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు ప్రధానంగా రాణించాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, నెస్లేఇండియా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, మారుతి సుజుకి, టైటాన్ వంటి షేర్లు స్వల్పంగా నష్టపోయాయి. ద్రవ్యోల్బణం కట్టడికి రేట్లు పెంచుతూ వచ్చిన అమెరికా ఫెడరల్ రిజర్వ్ తాజాగా తన కీలక రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. రెండు రోజుల పాటు జరిగిన ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ (ఎఫ్‌ఓఎంసి) సమావేశ నిర్ణయాన్ని భారత కాలమానం ప్రకారం, బుధవారం అర్ధరాత్రి దాటాక వెలురించింది. ద్రవ్యోల్బణం ఇంకా 2శాతం లక్ష్యం కంటే ఎగువనే ఉన్నందున కఠిన వైఖరిని కొనసాగిస్తూ, విధాన రేట్లను ప్రస్తుత 5.25-5.50 శాతం శ్రేణిలోనే ఉంచుతున్నట్లు పేర్కొంది.

## టెస్లాకు షాకిచ్చిన భారత్



**వాషింగ్టన్, డిసెంబురు 14:** అమెరికా విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లాకు భారత ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఎలాన్ మస్క్‌కు చెందిన ఈ కంపెనీ కార్ల దిగుమతిపై సుంకం రాయితీలు, స్థానిక విలువ జోడింపు మినహాయింపుల ప్రతిపాదనలేవీ పరిగణించడం లేదని స్పష్టం చేసింది. భారత ప్రభుత్వం నుంచి టెస్లా పలు రాయితీలు, మినహాయింపులు ఆశిస్తున్న విషయం విదితమే. భారీ బ్యాటరీలు, సెమీకండక్టర్లు, అయస్కాంత భాగాలపై స్థానిక విలువ జోడింపు నుంచి టెస్లా, ఇతర బహుళజాతి కారు కంపెనీలను మినహాయించే ప్రతిపాదన ఏదైనా ఉందా అంటూ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సోమ్ ప్రకాష్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. అటువంటి ప్రతిపాదన ఏదీ లేదని స్పష్టం చేశారు. అలాగే ఎలక్ట్రిక్ వాహనాల దిగుమతిపై విధించే సుంకంపై రాయితీ కూడా ఏమీ ఉండదని తెలిపారు. భారత ప్రభుత్వం రూ.25,938 కోట్ల బడ్జెట్ వ్యయంతో ఆటోమొబైల్, ఆటో కాంపోనెంట్ పరిశ్రమలకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకపథకాన్ని ప్రకటించిందని పేర్కొన్న ఆయన ఎలక్ట్రిక్‌వాహనాలు, వాటి విడి భాగాలతో సహా రేపటితరం ఆటోమోటివ్‌టెక్నాలజీస్ ఉత్పత్తుల్లో దేశీయ తయారీని పెంచడమే లక్ష్యంగా ఆర్థిక ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు వివరించారు.


## 'వొడాఫోన్ టేకోవర్ చేసే ఆలోచన లేదు'

**ముంబై, డిసెంబరు 14:** నగదు కొరతతో సతమతమవుతున్న వోడాఫోన్ ఐడియాను టేకోవర్ చేసే ఎలాంటి ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదని కేంద్రం స్పష్టం చేసింది. వొడాఫోనన ఐడియాను టేకోవర్ చేసే ప్రణాళిక ప్రభుత్వానికి ఉందా అన్న ప్రశ్నకు లోక్‌సభలో కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి దేవుసిన్హ్ చౌహాన్ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ తమ శాఖ వద్ద అలాంటి ఏ ప్రతిపాదన లేదని తెలిపారు. అయితే కంపెనీని ఆర్థికంగా ఆదుకునేందుకు మాత్రమే ఆ వాటాను తీసుకున్నామనీ స్పష్టం చేశారు. ప్రస్తుతం వొడాఫోన్ ఐడియాలో కేంద్ర ప్రభుత్వానికి 33.1 శాతం వాటా ఉంది. ఆ కంపెనీ టెలికం శాఖకు చెల్లించాల్సిన ఎజిఆర్ బకాయిలను ఈయేడాది ఫిబ్రవరిలో ఈక్విటీ షేర్లుగా మార్చుకుంది. దీంతో ప్రభుత్వానికి ఆ వాటా సమకూరింది. ఇప్పుడు కంపెనీలో అతిపెద్ద వాటాదారు కేంద్ర ప్రభుత్వమే. భాగస్వామ్య సంస్థ బ్రిటన్‌కు చెందిన వొడాఫోన్‌కు 32.3 శాతం, ఆదిత్యా బిర్లా గ్రూప్‌నకు 18.1 శాతం రెండింటికీ కలిపి 50.4శాతం వాటా ఉంది. మిగిలిన వాటా రిటైల్ ఇన్వెస్టర్ల వద్ద ఉంది. వొడాఫోన్ చెల్లించాల్సిన మరో రూ.40దవేల కోట్లకు నాలుగేళ్లపాటు మారటోరియం ఉంది. అయితే ఈ మొత్తాన్ని 2026 నుంచి కంపెనీ చెల్లించాల్సి ఉంటుంది. ఆ బకాయిల్ని ప్రభుత్వం ఈక్విటీగా మార్చుకుని వాటాను 70 శాతానికి పెంచుకుంటుందన్న అంచనాలున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలోని భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్‌ఎన్‌ఎల్)పై అడిగిన ప్రశ్నకు చౌహాన్ స్పందిస్తూ, ప్రభుత్వ ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా 4జి సేవలను ప్రారంభించడానికి దేశీయంగా అభివృద్ధి చేసిన 1,00,000 సైట్‌ల కోసం కొనుగోలు ప్రణాళికలు చేసిందని తెలిపారు.

## అనిల్ అంబానీ రియల్ ఎస్టేట్ ఆస్తులు అమ్మకం

**ముంబై, డిసెంబరు 14:** భారత టెలికం రంగంలో అనిల్ అంబానీకి చెందిన ఆర్‌కామ్ దశాబ్దాల కిందట పెద్ద మార్పును తీసుకొచ్చిన విషయం విదితమే. కాల్ ధరలు ఆకాశానికి తాకిన వేళ ప్రజలకు తొలుత సెల్యులార్ సేవలు తక్కువరేటుకు ఇది తీసుకు రావడంతో కీలక పాత్ర పోషించింది. అయితే నష్టాలతో దివాలా తీసిన కంపెనీకి చెందిన కొన్ని రియల్ ఎస్టేట్ ఆస్తులను విక్రయించేందుకు ముంబై ఎన్‌సిఎల్‌టి ట్రిబ్యునల్ తాజాగా అనుమతినిఇచ్చింది. ట్రిబ్యునల్ సిఐఆర్‌పి రెగ్యులేషన్ 29 ప్రకారం కార్పొరేట్ రుణగ్రహీత ఆస్తుల విక్రయాన్ని నిర్వహించడానికి దరఖాస్తుదారుకు తన ఆమోదాన్ని వెల్లడించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం కంపెనీకి చెందిన కొన్ని జమ కాని ఆస్తులను విక్రయించడానికి ఎన్‌సిఎల్‌టి నుంచి టెలికం సంస్థ అనుమతి కోరిన తరుణంలో తీర్పు వెలువడింది. అమ్మకం కోసం గుర్తించబడిన ఆస్తుల్లో భూమి, భవనంతో కూడిన ఆర్‌కామ్ చెన్నై హెడ్ ఆఫీస్ ఉంది. చెన్నైలోని అంబత్తూరులో సుమారు 3.44 ఎకరాల విస్తీర్ణంలో ల్యాండ్ పార్శిల్, పుణెలో 871.1 చదరపు మీటర్ల ల్యాండ్ పార్శిల్, భువనేశ్వర్ ఆఫీస్ స్పేస్, క్యాంపియన్ ప్రాపర్టీస్ షేర్లతో పాటు రిలయన్స్ రియల్టీ షేర్లలో పెట్టుబడులు సైతం విక్రయించబడుతున్నాయి. కొంతకాలంగా రిలయన్స్ కమ్యూనికేషన్స్ షేర్ల ట్రేడింగ్ రూ.2.49 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో ట్రేడింగ్ రిస్ట్రిక్టెడ్ అనే సందేశం కనిపిస్తోంది. అంటే ప్రస్తుతం షేర్ల ట్రేడింగ్ నిలిచిపోయిందని చెప్పుకోవాలి. 2007లో ఆర్‌కామ్ షేర్లు రూ.785 వద్ద ట్రేడవుతుండేవి. ఆ తర్వాత కంపెనీ పతనంలో ఆర్‌కామ్ స్టాక్ ధర 99శాతానికిపైగా పతనమైన విషయం విదితమే. వాస్తవానికి 2016లో ముఖేష్ అంబానీ రిలయన్స్ జియో ప్రారంభించిన తర్వాత అనిల్ అంబానీ సంస్థ పరిస్థితి దిగజారింది.


## ఎయిరిండియాలో కొత్త డ్రెస్ కోడ్!



**ముంబై, డిసెంబరు 14:** ప్రభుత్వం నుంచి టాటాలచేతికి వచ్చిన అనంతరం ఎయిరిండియాలో వివిధ మార్పులు జరిగాయి. లోగో, డిజైన్ దగ్గరి నుంచి విమానాల రంగు వరకు అన్నింటిలో టాటా కంపెనీ వైవిధ్యం చూపిస్తోంది. తాజాగా స్టాఫ్ డ్రెస్ కోడ్‌లోనూ పలు మార్పులకు శ్రీకారం చుట్టింది. తన పైలట్లు మరియు సిబ్బంది కోసం కొత్త యూనిఫాంలను ఎయిరిండియా తాజాగా విడుదల చేసింది. 1932లో సంస్థలను స్థాపించినప్పటి నుంచి 6 దశాబ్దాల కాలంలో సిబ్బంది డ్రెస్ కోడ్ మార్చడం ఇదే మొదటి సారి కావడం విశేషం. ఈ యేడాది చివరి నాటికి కొత్త యూనిఫాంలో స్టాఫ్ సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. 'ఎయిరిండియా గొప్ప చరిత్ర, ఉజ్వల భవిష్యత్తుకు ఇది వాగ్దానం' అని ఎయిర్‌లైన్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. 10వేల మందికిపైగా విమాన స్టాఫ్, గ్రౌండ్ మరియు భద్రతా సిబ్బందికి ఎరుపు, వంకాయ, బంగారు రంగులలో కొత్త యూనిఫామ్‌లను సిద్ధం చేయాలని ఎయిరిండియా నిర్ణయించింది. దీనిని రూపొందించడానికి ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రాను ఎంపిక చేసింది. 'విశ్వసనీయ, శక్తివంతమైన కొత్త భారతదేశానికి ఇది ప్రాతినిధ్యం వహిస్తుంది' అని తెలిపింది. ఎయిరిండియా అధికారిక ఖాతా ద్వారా ఎక్స్‌లో పోస్ట్ చేసిన వీడియోలో సిబ్బంది తాజా యూనిఫాంలు ధరించి కనిపించారు. 'మా కొత్త పైలట్ అండ్ క్యాబిన్ క్రూ యూనిఫామ్‌లను పరిచయం చేస్తున్నాం. ఈ యూనిఫాంలు భారతదేశపు ప్రముఖ డిజైనర్ మనీషన మల్హోత్రా ద్వారా మూడు అత్యుత్తమ రంగుల్లో రూపొందిస్తున్నాం' అని అందులో పేర్కొంది.

## 8 నెలల గరిష్టానికి ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశంలో తాజాగా టోకు ధరల ద్రవ్యోల్బణం వివరాలు విడుదలయ్యాయి. ఈక్రమంలో నవంబర్‌లో ధరలు పెరగడం కొంత ఆందోళనలు కలిగిస్తోంది. వాస్తవానికి నవంబరులో హోల్‌సేల్ ద్రవ్యోల్బణం పెరిగి 0.26 శాతంగా నమోదైంది. ఈ క్రమంలో ఏడు నెలల తర్వాత తొలిసారిగా పాజిటివ్‌గా మారింది. ద్రవ్యోల్బణం ఎనిమిది నెలల్లో అత్యంత వేగంగా నవంబర్‌లో 0.26 శాతానికి చేరుకోవడానికి ఆహార వస్తువులు, ఖనిజాలు, యంత్రాలు, పరికరాలు, కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ ఆప్టికల్ ఉత్పత్తులు, మోటారు వాహనాలతో పాటు ఇతర పరికరాల, కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ ఆప్టికల్ ఉత్ప త్తులు, మోటా రు వాహనాల తో పాటు ఇతర పరిక రాల ధరల పెరుగుదల కారణంగా వెల్లడైంది.




అక్టోబర్‌లో టోకు ద్రవ్యోల్బ ణం మైనస్ 0.52శాతంగా, సెప్టెంబరులో మైనస్ 0.26 శాతంగా ఉంది. అక్టోబర్ 2023 తో పోలిస్తే నవంబరు 2023లో డబ్ల్యుపిఐ ఇండెక్స్‌లో నెలవారీ మార్పు 0.53శాతంగా ఉందని వాణిజ్య అండ్ పరిశ్రమల మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఆహార సూచి ఆధారిత డబ్ల్యుపిఐ అక్టోబర్‌లో 1.07 శాతం నుంచి నవంబర్‌లో 4.6శాతానికి పెరిగింది. ప్రైమరీ ఆర్టికల్స్ గ్రూప్ నుంచి ఫుడ్ ఆర్టికల్స్, మ్యానుఫాక్చర్డ్ ప్రొడక్ట్స్ గ్రూప్ నుంచి 'ఫుడ్ ప్రొడక్ట్'తో కూడిన ఫుడ్ ఇండెక్స్ అక్టోబర్‌లో 179.6 నుంచి నవంబర్‌లో 183.1కి పెరిగింది. ఇందులో తృణధాన్యాలు, వరి, గోధుమలు, పప్పులు, కూరగాయలు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు, పండ్లు, పాలు, గుడ్లు, మాంసం, చేపలు వంటి ఉత్పత్తులు ఉంటాయి. ఆహార ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో 2.53 శాతం నుంచి నవంబర్‌లో 8.18 శాతానికి పెరిగింది. ఇంధనం అండ్ పవర్ ఇండెక్స్ అక్టోబర్‌లో 154.1 నుంచి నవంబర్‌లో 0.78 శాతం పెరిగి 155.3కి చేరుకుంది. అయితే విద్యుత్ ధరలు 9.93శాతం పెరగ్గా, మినరల్ ఆయిల్స్ 1.99శాతం తగ్గాయి. తయారీ ఉత్పత్తుల సూచి అక్టోబర్‌లో 140.3 నుంచి నవంబర్‌లో 0.07శాతం పెరిగి 140.40కి చేరుకుంది. ఇదే క్రమంలో ప్రాథమిక లోహాలు, ఎలక్ట్రికల్ పరికరాలు, వస్త్రాలు, ఇతర నాన్-మెటాలిక్ ఖనిజ ఉత్పత్తుల ధరలు తగ్గుముఖం పట్టాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.